# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*





Name: Suresh Mohan.
age: 13.
address: 70, Ellmyer Ro
Edison,
New Jersey. 08820

[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

JUNE
1989

ADDRESS CORRECTION REQUESTED

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న మాసపత్రిక

సంపుటి : 6 జూన్ 1989 సంచిక: 6

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
1650 Ohio Avenue, North Brunswick, NJ 08902
తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1988 & 1989**

**President**
Mr. Rama K. Chalikonda
(201) 937-6991

**Vice President & Chairperson, Community Affairs**
Mr. Mahesh Saladi
(718) 458-6290

**Secretary**
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick, NJ 08816
(201) 821-4268

**Treasurer**
Mr. Krishna Vemuri
(201) 249-8468

**Committee Chairpersons**

Annual Events
Ms. Madhavi Vemuri
(201) 251-4983

Membership Services
Ms. Prema Reddy
(201) 876-9138

Special Programs
Dr. M.D.N. Rao
(201) 627-8245

Philanthrophic Projects
Ms. Vijayalakshmi Chimmiri
(718) 445-6098

Youth Activities
Ms. Bharathi Kintala
(201) 580-0991



Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876



We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.


## మామాట:

ప్రతి రెండు సంవత్సరముల కొకమారు ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనం. ఎన్నికలు వస్తాయి. ఎన్నికయినవారు, మన ఉత్తర అమెరికా తెలుగు సంఘం తరువాత రెండు సంవత్సరములు ఏమి చేస్తున్నదో అందరికీ తెలియ చెంతేదు. అందువల్లనే ఉత్తర అమెరికాలోని తెలుగుప్రజలంతా అందులో చేరలేకపోతున్నారు. ఆచరణా యోగ్యమైన ప్రణాళికలు, అందరికీ ప్రయోజనంగా ఉండేటట్టు రూపొందించి, ప్రవేశపెట్టగలుగుతేనే ఈ సంఘాలవల్ల అందరికీ ఉపయోగం. అదేవిధంగా అందరూ ఆ సంఘంలో చేరి తగినంత విరాళాలు అందచేయగలుగుతేనే కార్యకర్తలు అందరినీ పలుకరించుటకు, వార్తలనందించుటకు ఉత్సాహం కలుగుతుంది.

ఈ సంచికలో ఎన్నో సంవత్సరాలు ఇండియాలో పనిచేసి, కొన్ని సంవత్సరములు ఇక్కడ నివసించి తిరిగి వెళుతున్న నందివాడ కృష్ణమూర్తి దంపతుల గురించి ఆలోచించవలసినది ఎంతో వున్నది. మన ఆలవాట్లను, పద్ధతులను మార్చుకుని, మన సంస్కృతిని గూర్చి ఇక్కడి వాళ్ళకు తెలియ చెప్పవలసినది ఎంతో వుంది. ఇక్కడే నివాసం ఏర్పరచుకున్న మనం, ఆ విషయాలలో ఎంతో శ్రద్ధ వహించాలి. ఏమంటారు?

— కే. ర. —

## విషయ సూచిక:


1. మామాట .......... 2
2. నవ్య చౌర్యం.. కథ... కె. రామప్రసాద్ .......... 3
3. తెలుగు-వెలుగు.. కవిత... కల్వకుంట రఘునాథాచార్యులు .......... 5
4. జీవితమంతా అపార్థమైతే... కథ.. మద్దాళి నిర్మల .......... 7,8,9
5. శివరాత్రి శుభ.. గేయం... కవికొండల వెంకటరావు .......... 9
6. ఇది జీవితం.. కథ... ఎం.వి. .......... 9
7. 20 QUESTIONS .... Ugesh, Mahesh, Kailash .......... 11
8. Question of the Month .......... 11
9. పాపం.. స్కెచ్... భావరాజు పరబ్రహ్మమూర్తి .......... 13
10. ఘనరాగ పంచరత్నములు .......... 13
11. తుదిమాట... ఉత్తరం.. పుతలి కృష్ణమూర్తి .......... 15
12. గళ్ళనుడి కట్టు.. బంగారు సరోజినీ దేవి .......... 17
13. మరి కేపో... కథ... యలమర్తి భాను భవాని .......... 17
14. సంఖ్యలద్వారా ద్వైతతత్త్వ నిరూపణ.. కుందుర్తి వెంకట నరసయ్య .......... 20,21
15. స్మృతి.. గేయం.. రాజునాయుడు .......... 21
16. శేషమ్మ... కథ... చలం .......... 18,19
17. ఎక్కడుంది న్యాయం.. కథ... డా॥ బాలాంత్రపు శ్యామలరావు .......... 19
18. ముంచుకొచ్చింది.. కథ... కే. సరోజ .......... 23
19. I DO NOT UNDERSTAND - POEM... LAKSHMI VADLAMUDI .......... 23
20. ఇంద్రకేతుడు.. కథ.. లల్లాదేవి .......... 25
21. ఫిబ్రవరి 30.. స్కెచ్.. శరచ్చంద్ర .......... 27
22. ఎదురీత... కథ... లల .......... 27
23. స్నేహితురాలికి లేఖ... ఉమాదేవి గాత్రి .......... 28
24. Mahila Vikasa Samstha .. MURTY .......... 28
25. కరుణ్యకథ... కథ.. యర్రమిల్లి విజయలక్ష్మి .......... 29
26. MATRIMONIAL .......... 31
27. ధర్మ నిర్ణయం.. ప్రయాగ రామకృష్ణ .......... 32
28. పౌండ్రకుని గర్వభంగం.. ప్రయాగ రామకృష్ణ .......... 32
29. ఎవరా పాపము? ... సత్యాం శంకరమంచి .......... 33
30. ANSWERS TO 20 QUESTIONS .......... 35



EDITORIAL COMMITTEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V.R. Chary, Mr. Venakaiah Dama, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. M.D.N. Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.



*Ad Donations: Cover Pages: $400, Full Page: $300, ½ Page: $175, ¼ Page: $100 per year. Year Starts in January. We will prorate the rates to December usually.*

*PLEASE PATRONIZE OUR ADVERTISERS......*


కుము కుమార్ రగ 6
Suresh Mohan
EDISON, NJ


The Articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.

"దొంగ దొంగ" అన్న భార్య కేకలకి టక్కున మెళుకువ వచ్చి స్ప్రింగ్‌లా లేచాడతను.

పెరటి తలుపు నుంచి అన్ని తలుపులూ బార్లా తెరచి వున్నయ్!

దేదీప్యమానంగా లైట్లు వెలిగిపోతున్నాయ్!

తెల్లవారు ఝామున మూడు గంటలు దాటింది. నగరం ఇంకా మేలుకోలేదు.

అతని గుండె ఝల్లుమంది!

అంతకు ముందు రాత్రే ఆఫీసు డబ్బు అయిదువేలుంచాడు ఐరన్ అల్మరాలో. అది గానీ ఒక వేళ పోయుంటే?

ఒక్క ఉదుటున లోపలకి పరుగెత్తి ఐరన్ అల్మరా చూస్తే - తాళం వేసింది వేసినట్టే వుంది! అయినా వుండ బట్ట లేక తాళం తీసి చూస్తే - ఆఫీసు డబ్బు యథా స్థానంలోనేవుంది!

పక్కనే ట్రంకు పెట్టెలో వెండి సామాను - అలానే వుంది.

## నవ్య చౌర్యం

చెక్క బీరువాలో పట్టు చీరలు - చెక్కు చెదర్లేదు!

ఇంకో పెట్టెలో స్టీలుసామాను - అంతా అలానే వుంది.

ఇస్త్రీ బట్టలు"- అన్నీ అలానే వున్నాయి.

రేడియో, ట్రాన్సిస్టరూ, అలారం పీస్ - అన్నీ వాటి స్థానాలలోనే వున్నాయ్!

ఆఖరికి పెరట్లో ఆరేసిన బట్టలు కూడా అలానే వున్నాయ్!

మరింకేం పోయినట్టు?

దొంగలుపడ్డారన్నది మాత్రం ఖచ్చితం! లోపల్నించి గడియ వేసిన తలుపులు తెరచి వుంచడం, ఆర్పేసిన లైట్లువెలుగు తుండడం - అవును! ఖచ్చితంగా దొంగలు పడ్డారు. కానీ... ఏం తీసుకుపోయినట్టు?

అతను మళ్ళీ అన్నీ మరోసారి పరిశీలనగా చూశాడు.

ఊహూ! ఏమీ పోలేదు. అన్నీ అలాగే వున్నాయ్.

ఆఖరికి - పది రోజుల కొకసారొచ్చే పంపు నీళ్ళు పట్టి పెట్టిన ఆరుబిందెలు కూడా నిశ్చలంగా వున్నాయ్! కాకపోతే ఆ బిందెల్లో వుండాల్సిన మంచినీళ్ళు మాత్రం లేవు!

- కె.రాం ప్రసాద్




## FINAL REMINDER

**Please note that members who have not renewed their membership will not get TELUGU JYOTHI magazine from July 1989. We urge you to renew your membership as soon as possible. Thanks to those who have already renewed.**

# MADRAS SARI CENTER INC.

35-62 73rd Street, Jackson Hts., NY 11372
TELEPHONE: (718) 565-1202
By

**PADMINI KRISHNAMURTHY**

- *Stockist in:*
  - Kanchipuram & Dharmavaram Sarees
  - Beautiful Japanese Polyester Sarees
  - Corals, Jade, Pearls, Crystals etc.
  - 24K Gold Coins, Bars, Bangles & Chains
  - 22K Gold Jewellery—All Kinds

(Next to Udupi Restaurant)

# *The Fastest Way For Your Savings To Grow...*

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

ఏడవ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనము
జూలై 1-2, 1989. హ్యూస్టన్, టెక్సస్.

జూలై 1, 2 వ తేదీలలో సెంట్రల్ యూనివర్శిటీ, హ్యూస్టన్, టెక్సస్ లో ఏడవ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనము జరుగుతున్న దని మీ అందరకూ విదితమే. ఆ సందర్భములో పెక్కు సాంస్కృతిక కార్యక్రమములు. (సినీనటుడు చంద్రమోహన్ డ్రామా గ్రూపు, ప్రఖ్యాత నటి శ్రీమతి జమున గ్రూపు చే శ్రీకృష్ణ తులాభారము, శ్రీ మేడసాని మోహన్ చే శతావధానము, శ్రీ ధారా రామనాథ శాస్త్రి గారిచే నాట్యావధానము, గోపాల్ రాజ్ భట్ గారి జానపద నృత్య గ్రూపు, శ్రీమతి శోభారాజు, వేదవతీ ప్రభాకర్ గార్లచే అన్నమయ్య పాటలు, బొంబాయి నుండి డా|| కొడవటిగంటి రోహిణీప్రసాద్ గారిచే గాత్ర కచ్చేరి మొదలయినవి) యువజన కార్యక్రమములు, అలమ్నై మీటింగులు, వైద్యుల సమ్మేళనములు, పానెల్ డిస్కషన్స్ ఎన్నో జరుగనున్నవి. మీరందరూ పాల్గొనగలరని ఆశిస్తున్నాం.

## REGISTRATION & DONATION FORM

NAME: ______________________
Last First

SPOUSE: ______________________
First Name

CHILDREN: Number __________ Ages __________

ADDRESS: ______________________
No. Street

______________________
City

PHONE: ______________________
Code Number

ALUMNI: ______________________
Self Spouse

### REGISTRATION CATEGORY

| | |
|---|---|
| *Grand Benefactor | $1,000 |
| *Benefactor | $500 |
| *Grand Patron | $300 |
| *Patron | $200 |

*Includes Registration for Family

Registration:
Early: Before April 15th 1989
$125 / Family $65 / Single
Late: After April 15th 1989
$150 / Family $75 / Single
Student: $25

Amount enclosed: $ ______________________

Please make check payable to:
**'The Seventh North America Telugu Conference'**
and mail to:
16219 Lark Field Dr.
Houston, Texas 77059

మన సమితి జీవిత సభ్యులు డా. మున్నా నాగభూషణం, డా|| సీతా మున్నా దంపతుల జ్యేష్ఠపుత్రిక చి. ల. సౌ. జ్యోతి వివాహం చి. శ్యామ్ జయరామన్ తో బట్లర్, పెన్సిల్వేనియాలో మే 13, 1989 న మహా వైభవంగా జరిగింది. నూతన వధూవరులకు సకలైశ్వర్యారోగ్య సంపదలు చేకూరాలని తెలుగు కళాసమితి కోరుతున్నది.

జూలై 22 లేక 23వ తేదీ హైదరాబాదులో ప్రఖ్యాత నృత్యదర్శకురాలు శ్రీమతి ఉమా రామారావు బృందం యొక్క నృత్యప్రదర్శన తెలుగు కళాసమితి ద్వారా ఏర్పాటు చేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. స్థలకాల నిర్ణయము అయిన వెంటనే మీకు తెలియపరచగలము. లైవ్ ఆర్కెస్ట్రాతో ఆలేఖ్య మొదలుగువారు యిందులో పాల్గొంటున్నారు.

TANA CONFERENCE - HOUSTON PHONE NUMBERS

V. Janardhana Reddy (CONVENOR) (713) 488-6367
JANAKI RAMAIAH POLANI - (CULTURAL, INT) (713) 347-6665
RATHNA KUMAR - CULTURAL, NATIONAL; (713) 721-6274
BELLARY SOMASUNDARAM (YOUTH) (713) 496-7383
ALUMNI: ANDHRA MEDICAL: G.D. REDDY (516) 364-3088. VETERNARY GRADUATES: KOTHAPA NARASAIAH CHETTY, (713) 855-7403, ANANTAPUR ENGG. COLLEGE: Y. RAMAMOHAN REDDY, (713) 578-7597 or VENUGOPALRA KALAPATAPU. (713) 492-8677, IIT, IISc, JAGADEESWARAN PUDUR. (512) 696-1872. FOR INFO: SITA MUTYALA (713) 530-7840; PANEL DISCUSSIONS: SITA MUTYALA (713) 538-7840. FOR VISITS. MALLICK PUTCHA (713) 481-4190. HOTELS: 1. HOBBY AIRPORT HILTON: (800) HILTONS, UNIV. HILTON (713) 741-2447, HOBBY AIRPORT HOLIDAY INN: (800) HOLIDAY, DAYS INN-HOBBY AIRPORT (713) 947-3000 ET.

## తెలుగు - వెలుగు

తెలుగు వాడిని నేను
తెలుగు వేడిని నేను
తెలుగు కీర్తిని దిశల
ప్రసరింప జేయుదును
తీయనిది నా భాష
మాయనిది నా ధ్యాస
హాయి నొసగ గూర్చుటే
నా యొక్క జిజ్ఞాస
విజయ నగరమ్ములో
ధ్వజమెత్తితిని నేను
విజయ గర్వమ్ములో
భుజమెత్తితిని నేను.
ఒక యుగంధర మంత్రి
ఒక తిమ్మరుసు మంత్రి
లోకలోకాలలో - నె
చ్చోటు గనరారు.
రాగాల మహారాజు మా
త్యాగరాజన్న
భక్తి సామ్రాజ్యాభి
షిక్తుండు గోపన్న

రాయగజ కేసరీ
మా రాణి రుద్రమ్మ
నాయకాగ్రణి మణి
ఘని మాంచు నాగమ్మ
తెలుగు వారలు వీరు
తెలుగు వీరులు వీరు
నా తెలుగు తల్లి - వి
ఖ్యాత రేఖలు వీరు
రామకథ - భారతం
నవనవ రసాత్మకం
భాషామ తల్లికే
భూషణా సమర్పితం
తెలుగు వాడిని నేను
తెలుగు వేడిని నేను
తెలుగు కీర్తిని దిశల
ప్రసరింప జేయుదును.

— కల్వకుంట్ల రఘునాథాచార్యులు
— తెలుగు పండితులు, తడగొండ
— బోయినపల్లి తాలూకా
— కరీంనగర్ జిల్లా - ఆం.ప్ర



# DAMA VENKAIAH ASSOCIATES

TAXES, INSURANCE AND PENSION

SERVICES

140-14 Laburnum Ave.
Flushing, NY 11355

(718) 762-7173
(718) 961-3654
(201) 463-0876

SEMINARS ON TAXES, INSURANCE AND PENSION TOPICS

CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we will refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

ఉదయం ఏడు గంటలు కావస్తోంది. సంధ్యావందనం, జపం ముగించి పరమేశ్వర శాస్త్రిగారు పెరట్లోకి వచ్చారు. భర్త పూజ ముగియటం చూసిన శ్యామలాంబగారు కాఫీ గ్లాసుతో ఆయన వెనకాలే వచ్చారు. మడి పంచె విప్పి మామూలు పంచె కట్టుకుని భార్య చేతిలో కాఫీ గ్లాసు అందుకున్నారు.

# జీవితమంతా ఆషాఢమేనా...

— మద్దాళి నిర్మల

ఆయనకి గ్లాసు అందించి ఇంకా అక్కడే నిలబడ్డది ఆవిడ. శాస్త్రిగారికి అర్థమైపోయింది, ఆవిడ ఏదో చెప్పా లనుకుంటోందని.

"ఏమిటి సంగతి" కళ్ళతోనే ప్రశ్నించారు.

"ఏంలేదు. అబ్బాయి అదేదో అప్లికేషన్ పంపటానికి రేపే ఆఖరి రోజుట. రేపు పంపితేగానీ సకాలంలో చేరదట. దానికి ఏవో పోస్టలు ఆర్డర్లు, ఫోటోలు కావాలట. ఓ యాభై" మెల్లగా వాక్యం ఆపింది ఆవిడ.

"హు!" దీర్ఘంగా నిట్టూర్చారు శాస్త్రిగారు. "అలాగే చూద్దాం. ఇప్పుడు బయటికి వెడుతున్నాను కదా! ప్రయత్నిస్తాను"

"అన్నట్లు పంచదార అయిపోయిం దండోయ్. వచ్చేటప్పుడు తీసుకురండి. ఆ చేత్తోనే కాఫీపొడి."

తాగే కాఫీ చేదుగా అనిపించింది ఆయనకి.

"ఏమిటోనే! మరీ ఆషాఢ మాసమై పోయింది. ఎక్కడా ముహూర్తాలు, శుభకార్యాలు లేవా? ఏం తెమ్మంటావు చెప్పు" బాధగా అన్నారు.

"ఏం చెయ్యనండీ! అమ్మాయికి చెప్పదామంటే అది మాత్రం ఎక్కడ నుండి తెస్తుంది?" కూతుర్ని తలుచు కుని బాధపడింది ఆవిడ.

"సర్లే.. సర్లే.. ఇంతకీ గాయత్రి లేచిందా?"

"ఇదిగో లేచింది. జామచెట్టుదగ్గర అంట్లు కడుగుతోంది." చెప్పిందావిడ.

జామచెట్టుకేసి చూసిన శాస్త్రిగారికి చెయ్యి వెనక్కి మడిచి జుట్టుపైకి తోసుకుంటూ అంట్లు తోముతున్న గాయత్రి కనిపించింది.

'పాపం! పిచ్చిపిల్ల. ఇంటాబయట కష్టపడుతోంది. దాని వయసుకి వుండ వలసిన ఆలోచనలు దానికి లేవు. ఎంత సేపూ అలా ఇంటి గురించి, తల్లి తండ్రి పడుతున్న ఇబ్బందుల గురించి తప్ప!' జాలిపడ్డారు శాస్త్రిగారు. 'ఏమిటో! పెద్దాడికి ఉద్యోగం ఎప్పుడు వస్తుందో ఈ బాధలు ఎప్పుడు తీర తాయో! అందాకా దీని కష్టం తినక తప్పదు. అవును. కనీసం ఆడపిల్ల యినా ఆ మాత్రం వేడినీళ్ళకు చన్నీ ళ్ళుగా సంపాదిస్తోంది కాబట్టే తన పరువు ఈ మాత్రం నిలబడింది. లేకపోతే ఈ పాటికి తన పరిస్థితి ఎలా వుండేదో. పొరపాటు. ఇప్పుడు తన సంపాదనే చన్నీళ్ళయింది. అవును. అన్నట్లు వాడి అప్లికేషన్ కోసం డబ్బులు వెదకొద్దూ. ఎవరినన్నా అడ గాలి. ఎవరైనా తెలిసినవాళ్ళు కనబడ తారేమో!

సైకిలు తీసుకుని బయటపడ్డారు శాస్త్రిగారు. అది వేలకతుక్కుపోయింది కదలనంటూ. 'ఖర్మ' దీనికి మళ్ళీ పంచరు పడ్డది కాబోలు? అలాగే తోసుకుంటూ మెయినురోడ్డు ఎక్కారు. ఆయన ముందుకి నడుస్తూ వుంటే ఆయన ఆలోచనలు గతంలోకి వెళ్ళాయి.

తన చిన్నప్పుడు ఏనిమిదో క్లాసులో వుండగా తాతగారు పట్టుపట్టి స్కూలు మాన్పించి వేదం నేర్పారు. ఆ రోజుల్లో యజ్ఞన్న సోమయాజిగారంటే వూళ్ళో ఎంత పేరు. ఎంత ప్రతిష్ట. ఆయన లేనిదే ఏ కార్యం జరిగేది కాదు. పెద్ద పీట ఆయనకే. ఆ దర్జా, ఆ హోదా, ఆ గౌరవం. ప్చ్.. అన్నీ పోయాయి. ఆ రోజులు తనకిప్పటికీ బాగా గుర్తే. తండ్రి తనని స్కూలుకి పంపుతుంటే ఆయన విలవిలలాడిపోయారు.

"ఒరే అవధానీ! వేదాన్ని మించిన చదువుందటరా! పౌరోహిత్యం పాడి ఆవులాటిదిరా. కులవృత్తి వదిలి ఆ ఎంగిలి ముక్కలు నేర్పిస్తావంటావేమిటిరా? వాడికి! ఇక వాడికి వడుగు చేసి వేదం నేర్పించు. ఇంగ్లీషు చదువులంటే ఆయనకి అంత కోపం. అందులోనూ పల్లెటూళ్ళో పండితులకిచ్చే గౌరవ మన్ననలు వేరు. పెద్దాడికి ఆయన పేరు, తండ్రి పేరు కలిపి కృష్ణ సోమ యాజి అని పెట్టుకున్నాడు. ఆయన తరం అలా వెళ్ళిపోయింది. తన తండ్రి కూడా అంత కాకపోయినా ఓ మాది రిగా గౌరవమర్యాదలు పొందినవాడే. ఎప్పటి మాట. నలభైయ్యేళ్ళ కిందటి పరిస్థితులు వేరు. తన దగ్గరికి వచ్చే సరికి అందరూ పల్లెలు వదిలి పట్నా లకి పరుగులెత్తడంతో తనకి ఆ వూళ్ళో జరిగింది కాదు. అందుకే వాళ్ళతోపాటు పరుగెత్తవలసి వచ్చింది. అయినా వచ్చిన కొత్తల్లో తనకి అంత కష్టంగా అనిపించలేదు.

"శాస్త్రిగారూ! ఓ శాస్త్రిగారూ! మిమ్మల్నేనండీ" ఎవరో పిలుస్తున్నారు. శాస్త్రిగారి ఆలోచనలకి అంతరాయం కలిగింది. ఎవరు చెప్మా!

"ఏమిటి పిలుస్తుంటే అలా వెళ్ళి పోతున్నారు?"

"ఓ మీరా? భాస్కరరావుగారూ! ఏమిటో ఆలోచనల్లో పడిపోయాను. ఎప్పుడు వచ్చారు వూరి నుండి?"

"నాలుగు రోజులైంది. మా అమ్మాయిని చూసిపోదామని. రేపు వెళ్ళిపోతున్నాను. అంతా కులాసా యేనా?" ప్రశ్నించారు భాస్కరరావు గారు.

"ఆ! తమ దయవల్ల అంతా కులాసే" కృతజ్ఞత వుట్టిపడే స్వరంతో అన్నారు.

"వస్తానండీ. మళ్ళీ కలుస్తాను. అందర్నీ అడిగానని చెప్పండి. శ్యామ లమ్మను మరీ మరీ అడిగానని చెప్పండి" ఆయన సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు.

'పుణ్యాత్ముడు' ఆయనకి మనసు లోనే నమస్కారం చేశారు శాస్త్రిగారు.

భాస్కరరావు దయలేకపోతే ఈ విజయవాడలో తనకు నిలబడటానికి నీడేదీ? ఆ రోజుల్లో తాను నానా అవస్థలూ పడుతూవుంటే భాస్కరరావే తన స్థలంలో ఓ పాక వేసిచ్చి ఉచి తంగా వుండమన్నాడు. తనతో కలసి చదువుకున్నాడు. తన వూరే. అయినా అంత మంచి స్వభావం ఎంతమంది కుంటుంది! సత్యకాలం మనిషి. ఇంగ్లీషు చదువులు చదివి పెద్ద ఉద్యోగ స్థుడైనా తన స్నేహం మరిచిపోకుండా తనకి సాయం చేశాడు. కొన్నాళ్ళకి మిగతా స్థలం అంతా అమ్మేసి హైదరా బాదు వెళ్ళి స్థిరపడ్డా, తన ఇల్లున్న స్థలం తనకే రాసి ఇచ్చాడు ఉచితంగా. ఆ మంచితనమే ఆయుస్సి కాపాడు తోంది.

ఆలోచనల్లో పడి కేదారేశ్వర పేట వంతెన మీదికి చేరుకున్నారు శాస్త్రిగారు.

ఆయన ప్రక్కనుండి ఓ లూనా ముందుకు దూసుకుని వెళ్ళి ఆగింది.

"నమస్కారం గురువుగారూ?" రామశర్మ పలకరించాడు.

"ఏమిటోయ్? హడావిడిగా వెడు తున్నావు?"

"ఓ ఆడిటరుగారి ఆఫీసు ఇవాళ ప్రారంభోత్సవం. ఆ పూజ చేయించ టానికి వెడుతున్నా" హడావిడిగా జవాబు చెప్పాడు రామశర్మ.

"ఆషాఢమాసం కొత్త ఆఫీసు ప్రారంభోత్సవం ఏమిటోయ్" పైకే ప్రశ్నించారు.

"వస్తానండీ" జవాబు చెప్పకుం డానే లూనా ఎక్కేశాడు రామశర్మ.

'ఆఫీసులకి ఆషాఢాలు అడ్డు రావేమో!' నవ్వుకున్నారు శాస్త్రిగారు. ఎంతైనా రామశర్మ లౌక్యుడు. కాబట్టే లూనామీద వెడుతున్నాడు. తాను పాత కాలంవాడు కాబట్టే ఈ డొక్కు సైకిలుతో నేర్పాదుతున్నాడు. అన్నట్లు ఈ సైకిలును వంతెన దిగువనే వున్న కుర్రాడికి అప్పగిస్తే కాస్త పంచరన్నా వేస్తాడు. వంతెన దిగి సైకిలు రిపేరు షాపు దగ్గర ఆపారు. షాపంటే షాపు కాదు. రోడ్డే మరి. ఓ పక్కన గోతం పరిచి ఓ టార్పాలిను పైనకట్టి దాన్నే షాపుగా వాడుకుంటున్నాడు కుర్రాడు.

"ఏవోయ్! ఇది మళ్ళీ పంచరైం దోయి. కాస్త చూస్తావేమిటి"

"అయ్యా పంతులుగారూ! కొత్త టైరు వేయించమంటే వినరు. ఇదేమో ఇలాగే చిల్లులు పడిపోతూంది. నా మాట విని టైరు మార్చండి."

''అలాగేలేవోయ్! ఈ రోజుకి ఎలాగో పరిచెయ్యి. ఫస్టు తారీఖున మైరు పంగతి చూద్దాంలే'' సైకిలు అక్కడే వదిలి మళ్ళీ రోడ్డెక్కారు.

శివాలయం దగ్గరకి వచ్చేశారు. ఎవరదీ. కామేశ్వరరావు కదూ? అబ్బాయికి డబ్బులు కావాలి కదా. ఇతగాడిని అడిగితే ఇస్తాడేమో. తెలిసిన ముఖం కని పించేసరికి ఆశ.

''ఇదిగో కామేశం.. కులాసావా! ఏమిటిలా వచ్చావు?'' అర్థం లేని ప్రశ్న. ఏదో పలకరించాలి గదా!

''ఆ. కులాసాయేనండి. ఏమిటి అలా




వున్నారు. ఒంట్లో బాగాలేదా?'' విచారించాడు కామేశం.

''ఏవుందోయ్. ఏదో పెద్దవాళ్ళ మవుతున్నాం కదా. అన్నట్లు ఓ పెద్ద చిక్కు వచ్చిపడిందోయ్. మా వాడు అదేదో అప్లికేషన్ పెట్టాలట. ఓ యాభై వుంటే సర్దుదూ!'' అడగనా వద్దా, అనుకుంటూనే అడగలేక, అడగ లేక అడిగారు.

''అయ్యో శాస్త్రిగారూ! నా దగ్గర పాతికే వుంది. అది సరిపోతే తీసు కోండి.''

''వద్దులే. మళ్ళీ ఇంకొక పాతిక ఇంకెవరిని అడుగుతాను. అని నీకైనా వుపయోగపడతాయి. ఇంకెవరినైనా అడుగుతాలే.'' మొహమాటపడ్డారు శాస్త్రిగారు. కామేశ్వరరావు వెళ్ళి పోయాడు.

ఎక్కడా అప్పు పుట్టలేదు. మధ్యాహ్నం పన్నెండు గంటలవేళ ఉస్సురంటూ ఇల్లు చేరారు. శ్యామ లాంబగారు ఆయన కోసం ఎదురు చూస్తూ హాల్లోనే నేలమీద కొంగు పరుచుకుని పడుకుంది.

''ఇంతవేళదాక ఎందుకండీ ఎండలో తిరుగుతుండిపోయారు? పెందరాడే ఇంటికి రాకూడదూ!'' బాధపడ్డది ఆవిడ.

''ఏం చెయ్యమంటావు చెప్పు. ఎక్కడైనా అప్పు దొరుకుతుందేమో నని చూశాను ఇంతసేపూ. కాని, ఎక్కడా దొరకలేదు.'' పెరట్లోకి దారి తీస్తూ అన్నారు.

''పోతేపోయింది లెండి. నేను ఇందా కటి నుండీ దిగులుపడి చస్తున్నాను మీరు ఇంకా రాలేదేమా అని! అసలే మీ ఆరోగ్యం అంతంత మాత్రంగా వుంది కదా!''

భర్తకి భోజనం వడ్డించటానికి వంటింట్లోకి వెళ్ళింది ఆవిడ.

** **

తెల్లవారింది. మళ్ళీ కార్యక్రమాలు మొదలు.

''అవునూ.. అబ్బాయి అప్లికేషను కి ఈ రోజు ఆఖరి రోజన్నావు. ఏం చేద్దాం?

''ఫర్వాలేదులెండి. పని గడిచింది. ఎదురింటి చంద్రశేఖరం ఇచ్చాడు.''

''చంద్రశేఖరమా''

''అదేనండీ. మన ఎదురింట్లో అద్దె కుండే కుర్రాడు. ఎల్లయిసీలో పని చేస్తు న్నాడు. అతనే.''

''ఆహా..'' శాస్త్రిగారికి జ్ఞాపకం వచ్చింది.

ఓ రోజు అద్దెకు గది కావాలంటూ వెతుక్కుంటూ వచ్చాడు. అప్పుడు తనే ఎదురింట్లో గది వుందని చెప్పాడు. ఎండవేళ అయిపోవడంతో ఆ పూట తమ యింట్లోనే భోజనం పెట్టారు. ఎప్పుడైనా కనబడితే పలకరిస్తూ వుంటాడు. తమ పిల్లలందరితో మాట్లాడుతూ వుంటాడు. మంచి కుర్రాడు. అప్రయత్నంగా ఎదురింటి వంక చూశారు శాస్త్రిగారు. గోడవతలి నుండి చంద్రశేఖరం తమ యింటివైపే చూస్తున్నాడు. తనవంక చూసి చిరు నవ్వు నవ్వాడు. బదులుగా శాస్త్రిగారు కూడా నవ్వారు! 'కుర్రాడు బాగానే వుంటాడు. బుద్ధిమంతుడు. గాయత్రి నడిగితే ఎలా వుంటుంది. అతనిది తమ శాఖ అవునో కాదో. శాఖ కలిసినా అతనికి కట్నం ఎంత ఆశ వున్నదో. ఈ రోజుల్లో కబుర్లు చెప్పే వాళ్ళే కాని, కట్నం లేకుండా ఎవరు చేసుకుంటారు? ఎంత మంచివాడైనా పెళ్ళి దగ్గరకి వచ్చేసరికి అమ్మానాన్న చెప్పినట్లు వినాలి. కట్నం తీసుకోవాలి. ఒకవేళ అతడు కట్నం లేకుండా చేసు కున్నా, తను ఇప్పుడు పెళ్ళిచేసే స్థితిలో వున్నాడా? ఏదో పెద్దపిల్ల సావిత్రిని మేనల్లుడు కావాలని కట్నం లేకుండా చేసుకున్నాడు గనుక అందరూ అలాంటివారే ఎక్కడ దొరుకుతారు తన ఆశ కాకపోతే! ముందు పెద్దాడికి వుద్యోగం రావాలి. అప్పటి మాట. పెద్దల్లుడు కట్నం అడగలేదు సరిగదా, మళ్ళీ మళ్ళీ తనకి ఏదో కావాలని వేధించడం లేదు. ఇది కూడా అదృష్టమే మరి!' అల్లుడిని తలుచుకుని తృప్తిగా నిట్టూర్చారు.

ఏదో శ్రావణ మాసం అన్నా వస్తే కాస్తో కూస్తో రాబడి వుంటుంది. పూజలనీ, వ్రతాలనీ, పెళ్ళి ముహూ ర్తాలు కూడా వుంటాయి కాబట్టి ఫర్వా లేదు. ఎప్పుడెప్పుడు ఆషాఢం అయి పోతుందా అని ఎదురుచూస్తున్నారు.

** **

శ్రావణం రానే వచ్చింది. ఈ రోజుల్లో ఆడ, మగ అందరూ ఉద్యో గస్తులే. ఇక ఇంట్లో వుండి వ్రతాలు, నోములు ఎవరు చేస్తున్నారు? పూజలు చేసుకుని ఆఫీసులకి వెళ్ళాలంటే కష్టమే. ఎన్నిటికని సెలవులు పెడ తారు! అందుకే చాలామంది అన్నీ మానేస్తున్నారు.

''నాన్నా! మీకోసం ఎవరో వచ్చారు.'' వీధిలోంచే కేకపెట్టాడు చిన్నాడు శేషు.

''ఎవరదీ'' బయటికి వచ్చారు శాస్త్రిగారు.

''ఏంలేదండీ! రేపు శ్రావణ మంగళవారం కదా. మా అమ్మాయిని నోములకని తీసుకువచ్చాము. మీరు కాస్త పెందరాడే వచ్చి అమ్మాయిచేత పూజ చేయించాలి'' వచ్చినతను చెపు తున్నాడు. శాస్త్రిగారి చెవుల్లో అమృతం పోసినట్లయింది.

''అలాగేనండీ.. తప్పకుండా'' ఆయనని పంపి లోపలికి వచ్చారు. ఇంకా ఇద్దరు ముగ్గురు పెళ్ళిళ్ళనీ, ఉప నయనాలనీ వచ్చిపోయారు.

శాస్త్రిగారిలో మళ్ళీ ఆశ.

** **

మంగళవారం పూజ చేయించి తిరిగి వస్తుంటే త్రోవలో భాస్కరరావుగారు కనబడ్డారు.

''భాస్కరరావుగారూ'' పిల్చారు శాస్త్రిగారు.

''నమస్కారం శాస్త్రిగారూ! మీ కోసమే వద్దామనుకుంటున్నాను. నిన్ననే వూరినుండి వచ్చాను. అమ్మాయిని నోములకి తీసుకువెడదామంటే అల్లుడు పంపలేదు. తను ఇక్కడే చేసుకుం టోంది. మా అబ్బాయి వాళ్ళు ఢిల్లీలో వుంటున్నారు కదా! కోడలు కూడా ఇక్కడికే వచ్చింది. ఇద్దరూ కలిసి శుక్రవారం పూజ చేసుకుంటారు. మీరు ఆ రోజు తప్పకుండా వచ్చి పూజ

చేయించాలి.''

''భలేవారే! తప్పకుండా. అంత కంటేనా.. మీ రుణం ఎలా తీర్చు కోవాలో అర్థం కావడం లేదు. ఎన్ని పూజలు చేయిస్తే మాత్రం తీరు తుంది. తప్పకుండా వస్తాను. ముందు మీ ఇంట్లో పూజ అయిన తర్వాతే ఎక్కడైనా'' గబా గబా సమాధానం చెప్పారు.

ఆ రోజు శుక్రవారం. వరలక్ష్మీ వ్రతం. శ్యామలాంబగారిచేత పూజ చేయించి, భాస్కర్రావుగారింటికి పొద్దునే వెళ్ళాలని బయలుదేరారు శాస్త్రి గారు.

తొమ్మిది గంటలవుతోంది. వాళ్ళు అయినా అంత తొందరగా పూజ చేస్తారా? ఏమో చెప్పలేము. తను వెళ్ళి తొందరపెట్టినట్లవుతుందేమో. సరే. ఆలస్యం వుంటే అప్పుడే చూడొచ్చు. ముందుగా వెడితే నష్టమేముంది!

గుమ్మంలో అడుగుపెడుతుండ గానే మంత్రాలు వినిపిస్తున్నాయి. ఇదేమిటి. తనని రమ్మని మరీ మరీ చెప్పారే. అప్పుడే పూజ ఎవరితో చేయి స్తున్నారో. తను రావటం ఆలస్యం అయిందా? లేదే. లోపలికి వెళ్ళాలా వద్దా అని ఆలోచిస్తూ అక్కడే నిలబడి పోయారు శాస్త్రిగారు.

అక్కడే నిలబడిపోయారేం శాస్త్రి గారూ! లోపలికి రండి!''

''మరి పూజ, మంత్రాలు విని పిస్తున్నాయేమిటి?''

''అదా! మా కోడలు ఢిల్లీలో వుంటుం ది కదా! అక్కడ పురోహితు లని పిలిచి పూజ చేయించాలంటే కష్టం కదా. అలవాటు మానుకోలేక, దూరాలు తిరిగి పురోహితులను వెదుక్కోలేక, వరలక్ష్మి వ్రతం, సత్య నారాయణ వ్రతం కేసెట్లు తెచ్చు కుంది. వాటి సహాయంతో ఢిల్లీలో తనే పూజ చేసుకుంటున్నదిట! మా పిల్లలు వింటామంటే వినిపిస్తోంది. మీకు చెప్పి, మళ్ళీ ఇంకొకళ్ళని ఎలా పిలుస్తా నను కున్నారు'' భాస్కర్రావుగారు నవ్వుతూ అడుగుతున్నారు.

'ఢిల్లీలోనే ఏం ఖర్మ. ఇక్కడా అదే పద్ధతి వచ్చేస్తోంది. అందరూ ఇలా టేపు రికార్డర్లు పెట్టి పూజ చేసేసు కుంటే తనలాటి వాళ్ళేం కావాలి. అయ్యో! భగవంతుడా! ఈ పూళ్ళో మాత్రం అందరూ ముందు ముందు కేసెట్లు వుపయోగించరని నమ్మకం ఏమిటి. ఇలానే రేపోమాపో పెళ్ళి మంత్రాలు, వడుగు మంత్రాలు వచ్చే స్తాయేమో!

ఎంత గతి పట్టింది. ఇలాగైతే తన లాటి వారికి జీవితమంతా ఆషాఢ మాసమే. కేసెట్ పురోహితుల ముందు తనలాంటి వాళ్ళు ఎందుకు పనికొస్తారు!

యాభై రూపాయిలు పెట్టి కేసెట్లు కొంటే జీవితమంతా వుప యోగించుకోవచ్చు. శ్రమకి శ్రమా, ఖర్చుకి ఖర్చు తప్పుతాయి. అయ్యో. ఇంకేదీ దారి.''

ఒక్కసారిగా గుండెల్లో నొప్పిగా అనిపించింది శాస్త్రిగారికి.

పడిపోతున్న శాస్త్రిగారిని గట్టిగా పట్టు కున్నారు భాస్కర్రావుగారు. ●

# శివరాత్రి ప్రభ

కాలకంఠుని నాగసర్పము
కుబుసమూడ్చి పడగ బుస్సంది,
రెండు నాల్కలు
గండు మీసాలట్లు దూసింది
చెవులు మోసింది;
నాగసారమూదేది ఎవరోయి,
రాగమొలికించేది ఎవరోయి?
కాళునల్లని కాళరాత్రి!
నొసట గొసరిన మూడో కన్ను
నివురులూదిన కొలిమిదెగడి
నెగడి ద్రిప్పింది
పొగలు గప్పింది,
కమ్మరయితే యినుము కరగ,
సోమరయితే చలిని కాగ
ఎవరు వచ్చేరోయ్?
ఎవరు మెచ్చేరోయ్?
కాళునల్లని కాళరాత్రి?
అర్థభాగపు మహంకాళీ
కర్థమది కాలేదో, ఏమో!
పునుకులా గలగలలు వింటూ
కునుకు గన్నాదో!
నాథునీ వద్దనదు నాట్యము
నాథునీకద్దనదు...
అరరే ఆడిపోతున్నాయ్!
వాడి ముమ్మొనవాలు
హుతభుక్,
అజకపాలం
డక్కడుబడుక్
నాల్గు సేతుల నాడు లౌతున్నాయ్
అశ్శరభ! శరభ!!
పందెమూ వేసేది ఎవరోయీ?
కుందనముగా సేది ఎవరోయీ?

కాళునల్లని కాళరాత్రి!
చంద్రమకుటము
జటాజూటము
సాంద్ర నీలపు జదలపాపట
సురిగిపోతున్నాయ్,
చక్కనీ మువ్వన్నె చర్మము
అక్కళించిన పొట్టపైని
అంటియుండీ అంటకున్నాదోయ్!
ఆకలా, అని యనేదెవరు?
సోకులా, అని యనేదెవరు?
కాళునల్లని కాళరాత్రి!
మొకరింపులు కావు
అది మరి
బూకరింపుల నిలువుగాదు,
ఆ కడకు పదునొక్క యంజ
ఈ కడకు పదునొక్క యంజ
ఏకముగ జేయుచును
నడుమొక
రేఖగా దావంచి గొంచు
సందియం లేకెంచువారెవరు,
చిందు అని తోతెంచువారెవరు,
కాళునల్లని కాళరాత్రి!
అహంకారము లేదు లోలో;
మహర్ణటనము మొగము చాటదు
మహాదేవా, యభయ మిడుమన
అభినయానకు హస్తమే లేదు!
రభసమున తన ముందు వెనకల
ప్రభల గలిపించు
ప్రభలలో ప్రభ నిలుపనెవరోయి,
ప్రభలలో ప్రభ గలుప నెవరోయి,
కాళునల్లని కాళరాత్రి!

— కవికొండల వెంకటరావు



# ఇది జీవితం!

అతని పేరు ముసిలాడు. ముఖం మీద అనుభవాల ముడతలు. అతను ఎక్కడ పుట్టాడో తెలియదు. ఆ గ్రామంలో అందరూ ముసిలాడు అంటారు. ముసిలాడు చెరువు గట్టు మీద కూర్చుని నిశ్చలంగా వున్న నీటిలోకి చూస్తున్నాడు. చిన్న చేపపిల్ల తమాషాగా ఆడు తుంటే చూస్తున్నాడు. చేప పిల్ల! అప్పుడు గుర్తుకొచ్చింది. స్వాతంత్ర్యానికి పూర్వం తను ప్రేమించిన పిల్ల చేప కళ్ళది తన చేతకాని తనంవల్ల ఇంకోడిని పెళ్ళిచేసుకుని 'సతి'కి బలయిపోయింది. తను ఏం చేశాడు-శ్మశానంలో మౌనంగా రోదించడం తప్ప! తెలిసున్నవాళ్ళు ముసలాడికి అప్పుడు పెట్టిన పేరు ''చేతకానివాడు''. స్వాతంత్ర్యం వచ్చాక తెలివైనవాళ్ళు బాగుపడి ఆస్తులు సంపాదించుకున్నా, ముసిలాడు వున్నది పోగొట్టుకుని మారి పోయాడు కూలిగా. ముసిలాడు గతంలోంచి బయటికి వచ్చాడు. చేప పిల్ల చెరువులో ఆడు కుంటోంది. ఎవడో కొంటె కుర్రోడు నీటిలోకి రాయి వేసాడు. నీటిలో చలనం! ముసిలాడికి గతమంతా చేదుగా తోచింది. తన జీవితం ఏమయింది? వైఫల్యం నీడలా వెంటాడింది. సుఖం ఎలాగ వుంటుందో తెలియని బ్రతుకు.

రాత్రి తాతారావు సైకిల్ షాపులో ముసిలాడు సైకిల్ తుడుస్తూ క్రొత్తగా చేరిన కుర్రాడితో అన్నాడు- ''నా బ్రతుకు తగలడింది''

''ఏమిటి నాలుగు రోజుల నుండి ఈమాటేఅంటున్నావు?''

''అవున్రా! నా బ్రతుకు బండలయింది''

''నీ బ్రతుకు వ్యర్థమని ఎందుకనుకోవాలి? నీవు చేసిన పొరపాట్లు మాకు పాఠాలు. నీ త్యాగాలు మాకు ఆచరించదగినవి. నీ బ్రతుకు మా బ్రతుకు దిద్దుకోవడానికి ఉపయోగపడుతున్నప్పుడు నీ బ్రతుకు బండలయింది అని అనుకోడం ఎందుకు?......''

క్రొత్తకుర్రాడు చెబుతున్నాడు. వాడు చదువుకున్నవాడు. అతని మాటలు పనిచేస్తున్నాయి ముసిలాడి మీద! ఏదో జీవన సత్యం తెలిసింది!

ముసిలాడి వెండి వెంట్రుకల గుబురు గడ్డం లోంచి చిరునవ్వు మెరిసింది.

—ఎం.వి

# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

**OPEN SEVEN DAYS A WEEK**
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.



Century 21®

ANN CAIAZZO REALTY, INC.
1525 HIGHWAY 1 SOUTH
NORTH BRUNSWICK, NEW JERSEY 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

* Buying a home
* Selling a home
* Commercial and Investment Property
* Relocation assistance

**MURALI B. MANIKONDA**
Sales Associate

*Each Office is Independently Owned and Operated*



## LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

★ SAREES
★ GROCERIES
★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL, MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS
STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564



**WITH BEST COMPLIMENTS FROM**

*DR.PRASAD R.GUDAVALLI*

*AND*

GOOD CARE NURSING AGENCY

SUITE 1412, 1 Hanson Pl
BROOKLYN, N.Y. 11243

(718) 622-4300

TELUGU JYOTHI 20 QUESTIONS OF THE MONTH: By V.Rajesh, V. Mahesh & P. Ugesh, Madras, India.

Note: It is our normal practice to publish 20 questions of interest and provide answers for the same. This time we are publishing questions about the great comedian: CHARLIE CHAPLIN. The idea is to encourage the readers to know about the great legends in History. We would like the readers to send in the 20 questions covering the various subjects.

## CHARLIE CHAPLIN FROM TRAM TO GREAT "DICTATOR"

1. When was he born, to whom and what was his full name?
2. When did his professional career begin?
3. When did he first become a stage artist?
4. When did Meck Sennett, the head of Keystone Comedies in Hollywood notice Chaplin's talent and bring him into the movies?
5. Which eyar did hsi career start as a cinema actor and by whom was he signed first?
6. When did Chaplin charge hit upon hsi famous costume?
7. How much did Chaplin charge during the first few years of his career?
8. When did Chaplin first isnert a note of pathos that made his little tramp not only amusing but also endearing?
9. With which company did he last sign a conract and why didn't he sign contracts later on?
10. What was Chaplin's autobiographical movie?
11. What was his first talkie movie?
12. What was the role played by Charlie Chaplin in "The Great Dictator'? (1940)
13. For which company did Chaplin make maximum number of movies?
14. What are the popular and well-remembered movies of Charlie Chaplin?
15. What was the last movie he acted in and What was the last movie he produced and directed?
16. When and Where did Chaplin build a studio in U.S.A.?
17. Who are the two actors introduced by Chaplin became famous later on on their own?
18. How many times did he marry and with whom?
19. What are the two most precious moments of his life according to him?
20. When and where did he finally settle in life and when did he die?

... For answers see Page 35.

---

Answer to Last Month's (May, 1989) Question of the Month K.V. Rao

Q: How many time zones are there in the world????

A: 24. Although ½ hour time zone (difference) in between closeby countries exist, somehow the number is only 24. Russia has 7 time zones (Moscow Standard Time is the ultimate standard), US & Canada 4 and India has only one time!

Telugu Jyothi's Question of the month. (June 1989).

Q: Slot mahcines in USA use different fruits, leaves, objects, animals except one fruit? Which one is that?


We bring you 78 years of service.
Dedication and Experience...
...We bring you our image —

We bring you the experience and growth of 78 years of Banking Services.

The image that is solid, sincere and diversified with worldwide network of 60 Overseas branches/offices located over 14 countires spread out all over the continents. We have a wide network of about 1900 branches all over India.

The bank has thus over the years acquired an excellent national standing and an International status. We believe our success and image speaks for itself.

Services:
1. Deposits at Competitive Rates
2. Financing of International Trade
3. Foreign Exchange
4. Remittances to India and Other Countries.

Please call for further information:

Bank of Baroda
(A Govt. of India Undertaking)

One Park Ave., New York, New York 10016
Phone: (212)578-4550

Member FDIC

# WHY GO TO INDIA

## WHEN YOU HAVE THE BEST TEACHERS TO TEACH BHARATANATYAM, KUCHIPUDI AND OTHER CLASSICAL STYLES



*CLASSES CONDUCTED BY*

## SUDARKODI PADMA RAMANATHAN & RAJA RAJESWARI

*THE UNIQUE MOTHER AND DAUGHTER TEAM*

(DIRECTORS - PADMALAYA DANCE CENTER, MADRAS)

**CLASSES AT:**

**STATEN ISLAND**
**BROOKLYN**
**JAMAICA ESTATES**
**&**
**NEW JERSEY**



**FOR FURTHER INFORMATION:**

**PLEASE CONTACT:**
**(718) 494-0119**
**(201) 464-4159 (N.J.)**

# పాపం!!

– భావరాజు పరబ్రహ్మమూర్తి, PARSIPPANY, NJ

"పాపం, ఆయనకి లాటరీలో బోలెడు డబ్బు వచ్చినప్పటి నుండి నిద్రపట్టడం లేదుట." "పాపం, వాళ్ళ BMW కి చాలా ఖరీదైన రిపేర్ చేయవలసి వచ్చిందట." "పాపం, వాళ్ళిద్దరూ డాక్టర్లు కనుక tax చాలా కట్టాలట." "పాపం, ఆయనకు త్రాగుడు ఎక్కువై ఆరోగ్యం పాడయిందట."... ఇల్లా మా ఆవిడ రోజుకు నలభై సార్లు పాపం ఉపయోగిస్తూ, ప్రపంచంలోని జనాభా మీద జాలిపడి పోతూంటుంది. ఏదో ఒకటో రెండో తప్ప ఈ పాపాలు అంటే నాకు చికాకు. అంతకంటే కష్టపడుతున్న వాళ్ళు ప్రపంచంలో ఎంతోమంది ఉన్నప్పుడు ప్రతి విషయంలో పాపం అని, విచారించి, సానుభూతి చూపి మనకాలం వృథా చేసుకోవడంలో అర్థం కనిపించదు.

ఈ మధ్యనే ఇండియా వెళ్ళి వచ్చిన ఒక పెద్దమనిషిని అడిగాను, ఈ పాపం అనే పదం మన ఆంధ్రులకు ఎక్కడినుంచి వచ్చింది అని. పురాణాలలో దేవుళ్ళు, రాక్షసులు, రాజులు, రాణీలు ఈ పదం వాడినట్లు కనిపించదు. (సినిమా పురాణాల్లో విని వుండొచ్చు) ఆయన చెప్పిన సమాధానం ఇది. ఎవరికైనా 'ఏ కష్టమైనా వస్తే అది పూర్వజన్మలో చేసుకున్న పాపం వల్లనే జరుగుతుంది. అందుకని, వాళ్ళ కష్టాల గురించి చెప్పే ముందు "పాపం" అనడం అలవాటయింది. ఈ సమాధానం విన్నాక పాపం అని ఏ పరిస్థితులలో అనాలో, ఎప్పుడు అనడం అనవసరమో నిశ్చయించుకోవడానికి కొన్ని సూచనలు (CRITERIA) వ్రాయాలనిపించింది. పాపం, నేను ఇంత శ్రద్ధతో, ఓపికతో వ్రాసినందుకు వాటిని అనుసరిస్తారని తలుస్తాను.

"పాపం! అనవద్దు"

1. ఈ రచన ప్రారంభంలో వ్రాసిన ఉదాహరణలు, అంటే డబ్బు ఎక్కువై, దురలవాట్లవలన, దురాశ వలన తెచ్చుకున్న పరిస్థితులలో...
2. మీరు మాట్లాడుతున్న వాళ్ళకి అంత ఇష్టం లేని వాళ్ళ గురించి చెప్పేటప్పుడు....
3. మీది చాలా జాలిగుండె అని అందరూ అనుకోవాలని...
4. పాపం, మీరు పెద్ద వాళ్ళయిపోతున్నారు, మీకు కళ్ళు అంత బాగా కనిపించడం లేదు, మీరు చిక్కిపోయారు... లాంటివి.
5. పెద్ద బాధను మర్చిపోవడానికి ప్రయత్నిస్తూంటే, పాపం అని పాత బాధలను గుర్తించవద్దు.

మరి అయితే, పాపం అని ఎప్పుడు అనాలి? దురదృష్టం వలన, కారణం అర్థం కాకుండా జరిగిన విషాదమైన సంఘటనలకి పాపం అనండి..... అది కూడా మనస్ఫూర్తిగా అనండి, ఊతపదంగా కాకుండా...

అంటే ఈ జన్మలో చేసుకున్నవాటి వలన జరిగిన సంఘటనలను పాపం అనవద్దు. పూర్వజన్మలో చేసినవాటివలన జరిగిన వాటికి పాపం అనండి. అయితే సంఘటనలకు కారణం ఏ జన్మలో జరిగిందో ఎలా తెలుస్తుంది? మనకు చిత్రగుప్తుడి computer కి access కావాలి!

అసలు ఏ జన్మలో చేసిన పనులకి... అదే జన్మలో మంచి గానీ, చెడుగానీ జరిగిపోతే ఈ పాపం అనే పదం వాడే అవసరం లేదు. ఆఫీసులో బాగా పని చేస్తే ఈ సంవత్సరంలో ప్రమోషన్ వస్తుంది అంటే, ఉత్సాహం ఉంటుందా? లేక వచ్చే జన్మలో ప్రమోషన్ వస్తే బాగుంటుందా? చెడ్డ పనులు చేస్తే వచ్చే జన్మలో కష్టాలు వస్తాయంటే, అప్పుడు చూసుకుందాంలే, అని కొందరు చెడ్డ పనులు మానరు. కనీసం, 60-70% ఫలితం ఈ జన్మలో వచ్చేలాగా పద్ధతి మారుస్తే బాగుంటుంది. ఈ మార్పు గురించి దేవుడికి చెప్పాలని నా చిరకాల వాంఛితము. వీలవుతే మీరు కూడా చెప్పడానికి ప్రయత్నించండి. కనీసం ఈ మార్పులు ఎంత సులభసాధ్యమో వెంకట్ గారిని కలుసుకున్నప్పుడు అడుగుతాను!

పాపం, ఇదంతా చదివినందుకు మీకు THANKS.
(నిజానికి ఇక్కడ నేను పాపం అనడంలో అర్థం లేదు.!)

## ఘనరాగ పంచరత్నములు

- రాణీ అంబరావ్
FLUSHING, NY.

2. గౌళ ... దుడుకుగల నన్నేలు...."

శ్రీ త్యాగరాజస్వామి తననే ఆరోపించుకొని, ఇంత తొందరపాటు దుష్కృత్యములు గల తనను ఏ రాజు బ్రోచునో యని ఆక్షేపించుకొనిరి. శ్రీరాముడినే తల్లి, తండ్రి, గురువుగా భావించి తప్పులన్నీ మన్నించుమని వేడుకొనిరి.

1. దుర్విషయములందు చిత్తముంచి ఘడియ ఘడియకు అపచారములు చేయుటు? సచ్చిదానంద స్వరూపుడయిన సగుణ, నిర్గుణ స్వరూపుడు, సర్వత్రా వ్యాపించి వున్న భగవంతుని యందు మనస్సును లగ్నము చేయలేకపోవుటయు,
3. అందుకు కారణము, చిన్నతనములోనే దైవచింతన లేక కుతర్కములు చేయుచు, క్రమశిక్షణ తప్పుట, (చిన్నతనము నుండి దైవ, ధర్మ, కర్మములను ఆచరణలో పెట్టవలెనను భావన)
4. తనకున్న దానితో తృప్తి చెందక, పరుల ధనమునకై తియ్యని మాటలను బలికి స్వార్థమునకై దురాశ పొందుట.
5. వనితాది భోగములలో, సర్వ సౌఖ్యములు ననుభవించుటయే పరమ లక్ష్యమని భావనలతో గడుపుటయు,
6. ఆ పాత మధురమైన సంగీత, సాహిత్య కళలను పోషించి, నట విట కుద్రుల వలె, లోకమున తత్రాపి ప్రపంచ మోహ కారణమైన వారిని, తమ కళా వైదుష్యము చే వశము చేసుకుని, ఎంత నేర్చినా అంతలోనే శక్తి నిచ్చునట్టి, సంగీతమును వారికి ఉపదేశించి, స్వరలయాదులు లోపించినను ఒక విధమైన మోజులో భక్తితో గాక, విలాసముతో శక్తి గల గేయములను పాడుచూ రాతివంటి మనస్సు గలవారై అపూర్వమైన సంగీత, నాట్యాది కళావిభూతిని వ్యర్థము చేయుటయు,
7. ముచ్చట గొల్పు ఇల్లు, ఇల్లాలు, పిల్లలు, ధనం మొదలైనవి నమ్మి, భగవత పాద భజన సేయలేని అపరాధిని, ఈ విధంగా నీ దివ్య ముఖారవిందమును స్మరించలేక దుర్మదాంధులైన వారితో స్నేహము చేసి, అనేక పరితాపముల నొంది, ఈ లంపటము విడువలేక నిరంతర అపరాధినై యుండుటయు.
8. తత్రాపి మొదలు కులజుడగుట మరీ దుర్లభమని తెలిసి యున్ను మదమత్సర కామ బాధలతో నిస్సారమైన నిత్య సంసార జీవితమును గడుపలేని దీనుడై, భార్య, పిల్లలు, ఆస్తి సంపాదన అను దురంతమైన ఆశ గలిగి దిక్కు లేక తిరుగాడుచున్న అపరాధినై యుండుటయూ

ఇటుల దుడుకు చేష్టలు కలిగిన వారికి భగవంతుని మనసా వాచా ప్రార్థించిన అపరాధములకు శ్రీరామరక్ష లభించును.
ఈ కీర్తనను భక్తి, శ్రద్ధలతో కీర్తించిన వారికి చిత్తశుద్ధి ఏర్పడుటకు సత్యము.

I A T A

With Best Compliments From

"For a fare deal ........." dial

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"..................

## SKYLINE INTERNATIONAL TRAVEL CORP.,

307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

*For more information please call:-*
**Mr. VIVIAN**
**Chairman**

Tel : 212-573-9016
212-370-9392
Telex : (ITT) 4941370
(answer back) SKYLINE

---

718-899-5959

OPEN SEVEN DAYS A WEEK

# ALI ENTERPRISES

# AUDIO VIDEO OUTLET, INC.

**73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372**

**TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)**

**RETAIL . WHOLESALE . EXPORT**

**MAIL ORDERS EXECUTED PROMPTLY**

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

# తుది మాట ...... డా॥ వందివాడ పుతలి కృష్ణమూర్తి, STATEN ISLAND, NY 

అమెరికా చాలా చక్కని దేశం. మనం నేర్చుకోవలసినవి ఎన్నో వున్నాయి. వారి పరిశుభ్రత, పనులు చేసుకోవడం వగైరాలు. కానీ కొన్ని చెడ్డ విషయాలు కూడా కనిపిస్తాయి. సమిష్టి వ్యవహారం ఎక్కడా కనిపించదు. చిన్న పిల్లల దుడుకు వ్యవహారాలు, స్త్రీల, పిల్లల సమస్యలనేకం. విశాలదృక్పథం తక్కువేమోననిపిస్తుంది. ఈ రెండేళ్ళ కాలంలో నేను సద్వినియోగం చేశాననుకుంటా. చాలా పుస్తకాలు చదివాను. ముఖ్యంగా అమెరికన్ల గురించి, వారికి మనపట్లవున్న వైఖరి గురించి. రాజకీయంగానే గాక సాంఘికంగా కూడా మనపట్ల వాళ్ళకి మంచి అభిప్రాయమున్నట్లు లేదు. కొన్ని విషయాలు నాకు చాలా బాధ కలిగించాయి. మన గురించి తెలియని, చదువు రాని వారు వ్రాసినవాటికి విలువ నేయక్కర్లేదు. కానీ, పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న పెద్ద మనుష్యుల అభిప్రాయాలకి విస్తుబోయాను. వీరి మాటలే నలుగురూ నమ్ముతారు కదా! ఉదాహరణకి ఈ క్రింది విషయం పరిశీలించండి.

లేడి లాఫర్డ్, ఆగాఖాన్, చర్చిల్, ఫరూఖ్ రాజు లాంటి వారితో పరిచయమున్న వ్యక్తి. కొన్నాళ్ళు ఇండియాలో వున్నదీమె. ఈమె జీవిత చరిత్ర 'బుడీగాలన్' వ్రాశాడు. అతను ఆక్స్‌ఫర్డ్‌లో డాక్టరేట్ పొందినవాడు. ఈమెలాగే ప్రముఖవ్యక్తులతో పరిచయమున్నవాడు. 'Who is Who in American Music"లో చిన్న వయసులోనే పేర్కొనబడినవాడు.

లేడీ లాఫర్డ్, భర్త సర్ సిడ్నీ లాఫర్డ్ మిలిటరీ జనరల్. ఆయనతో పాటు ఆమె అనేక ప్రాంతాలు పర్యటించింది. తెలివైనదే. ఉన్నత వంశస్థురాలు. అయితే ఆమె మన జాతిపిత గాంధీ గురించి చెప్పిన మాటలు మీకు తెలియజేస్తున్నాను. — వెబ్స్టర్ డిక్షనరీ ప్రకారం MALICIOUS, SPITEFUL and Domineering గా ఉన్న స్త్రీని 'బిచ్" అంటారనీ, ఆవిధంగా ప్రముఖుల చేత పిలువబడ్డానని సగర్వంగా చెబుతుంది Lady Lawford. 1986లో ప్రచురితమైన ఈ పుస్తకం పేరు BITCH – AN AUTOBIOGRAPHY OF LADY LAWFORD. ఈమె నెహ్రూ, గాంధీల గురించి ఇలా అన్నది. "నెహ్రూ గురించి ప్రస్తావిస్తూ," ఈయన చాలా పైకి వస్తాడనుకుంటున్నారు. ఈయనకి గాంధీ అంటే ఇష్టం లేదనుకుంటాను.. అతన్ని ఆదిమమనిషి అంటాన్నేను. – ఒక్క ధోతీ – ఇండియన్ల గోచీగుడ్డ – అంటారు. అది మాత్రం కట్టుకుంటాడు. పేదరికాన్ని నెత్తిన పెట్టుకుంటాడనుకుంటారందరూ. కానీ గాంధీకి చాలా సంపద వున్నదనీ, "ఉప్పు" గనులు ఉన్నాయనే కొద్దిమందికే తెలుసు.

ఇంకా ఇలా అన్నది గాంధీ గురించి: —

"'మహాత్మాగాంధీ నాకెంతో చిరాకు! చివరకు ఒక్కమాటేనా మాటాడేమో నాతో. గాంధీ నిరాహార దీక్ష మొదలు చేసినప్పుడు నాకు బాగా గుర్తుంది. అతని సిద్ధాంతాలన్నా, అనుచరులన్నా నాకు చాలా ఆసక్తి. ప్రపంచంలోకెల్లా అతిపెద్దదైన ఆ నిరాహార దీక్ష బూటకం. అతనికి మొదట, పళ్ళు తోముకోవడానికి చెరుకుముక్క రోజుకు రెండు సార్లు ఇచ్చేవారు. అది తినేసేవాడు. ఇండియాలో నీళ్ళు ప్రమాదం గదా! కలరా వస్తుంది గనుక పళ్ళరసాలు ఇచ్చేవారు. అందువల్ల అతనికి బలం చేకూరేది. అన్నిటికన్నా ఆశ్చర్యమైన సంగతి – నల్లమందు! అతను అక్షరం ముక్కరాని చిన్న పల్లెటూరి పిల్లను పెళ్ళాడాడు. ఆమె అతన్ని చూడడానికి రోజుకు రెండు సార్లు వచ్చేది. ఆమె పొడుగాటి గోళ్ళల్లో నల్లమందు దాచి అతనికి ఇచ్చేది. పెద్ద పెద్ద యుద్ధాలలో కూడా నల్లమందు వాడుతారు. గాంధీ ఇండియాలో పుట్టి బట్టి తాను హిందువునంటాడు. కానీ, అతను నిజంగా దక్షిణాఫ్రికా నుంచి వచ్చాడని అందరికీ తెలుసు."

"గాంధీ పెద్ద హిప్నటిస్ట్. అక్కడికి వచ్చిన ఒక స్నేహితురాలిని బయటికి తీసుకెళ్ళి హిప్నటైజ్ చేశాడు. ఆమెతో "నీవిక్కడనుండి కదలవు!" అన్నాడు. అతను ఆమెను తన పరిచారికగా చేశాడు. అతడు వదలిన చెత్తనంతా తీసేసేది. అతనికి ఇంగ్లీషువారంటే ఇష్టం లేదు గదా! అందుకని అలాగా చేశాడామెను. సైన్యాధిపతి, వైస్‌రాయ్, రాణీ – ఎందరు ఎంత ప్రయత్నించినా ఆమె రాలేదు. ఆమెకు 21 సంవత్సరాలు గనుక 'లా' ప్రకారం ఏమీ చేయలేము గనుక కానీ – లేకపోతే హార్డింగ్ సిపాయిల్ని పంపేవాడు. గాంధీ పాదాల దగ్గర ఉండిపోయిందామె! వాలింగ్ వైస్‌రాయిగా వచ్చాడు. కానీ, ఏమీ చేయలేకపోయాడు. అతని మాయలో పడి అతను పోయేదాకా అక్కడే వుంది." ఈమె చెప్పిన స్త్రీ మీరాబెన్ అని నేను చెప్పక్కర్లేదనుకుంటాను.

నా స్నేహితురాలు శ్రీమతి విజయలక్ష్మి రామకృష్ణన్ "మన దేశం గురించి చాలా ఘోరంగా పుస్తకాల్లోనూ, పేపర్లలోనూ వస్తున్నాయి. ఏదైనా చేయరాదూ!" అంది. "మన దేశ దారిద్ర్యం, స్త్రీల పరిస్థితి, కులాల గురించి ఎక్కువ ప్రశ్నలు వేస్తారు. వాళ్ళకు క్లాస్ సిస్టమ్ గురించి స్త్రీలపైన, పిల్లలపైన జరిగే అత్యాచారాల గురించి చెబుతూంటాను" అంది. అయితే విదేశాలకు వచ్చిన మనవారు బాధ్యతలను గుర్తించాలి. తమ గౌరవం, తమ దేశ గౌరవం తమపై ఆధారపడి వున్నాయని గుర్తుంచుకోవాలి. ఇటీవలి సంఘటనల వల్ల పంజాబీయులంటే హంతకులనే ఒక దురభిప్రాయం ఏర్పడింది. అలాగే పంజాబ్‌కు ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదనే అభిప్రాయం కూడా వుంది. రెంటినీ ఖండించడానికి ప్రయత్నించాలి. ఎంతోమంది ప్రతిభావంతులున్నా ఏ ఒక్కరు చెడు చేసినా అదే పైకి వస్తుంది. ఈ దేశం నుండి తిరిగి వెళ్ళేటప్పుడు మారని చెక్కులనిస్తున్నారట కొందరు. కొందరు తెలివితేటల వల్ల శీఘ్రంగా పైకి వచ్చి "వైకుంఠపాళీ పాము" లాగా క్రిందుకు వచ్చి అందరికీ తలవంపులు తెస్తున్నారు. రిసెర్చి విషయంలో కూడా ఇలాంటివే నాలుగైదు విన్నాను. ఉదాహరణకి: విశ్వజిత్ గుప్తా అనే జియాలజిస్టు ప్రపంచప్రఖ్యాతి పొందాడు. 20 ఏళ్ళలో 300 పేపర్లను ప్రచురించాడు. కొందరు విదేశీయులకి అనుమానం వచ్చి ఆరా తీస్తే జపాన్, మొరాకోల నుండి తెచ్చిన రాళ్ళు హిమాలయాల్లోని శిథిల శిలాజాలాలని నమ్మించాడు... అతని దగ్గర పని చేసిన వాళ్ళందరకూ శూన్యప్రపంచమే గదా! సి.వి.రామన్, నర్లీకర్, ఎల్లాప్రగడ సుబ్బారావు వంటి మేధావులెంత ప్రతిభాశాలులైనా ఇలాంటి వారి వల్ల, కడివెడు పాలల్లో చిటికెడు ఉప్పులాగ, తలవంపులు తప్పవు. కొంతమంది విరసం కవులు చెడ్డ రాసి పేరు పొందుతారు. కానీ దాని ఫలితం కొంత సంఘం మీద కూడా పడుతుంది కదా! స్వాతంత్ర్యం అంటే విశృంఖలత్వం కాదు. ఎవరే పని చేసినా దానికి ప్రయోజనం వుండాలి. మంచి కన్నా చెడు త్వరగా ప్రాకుతుంది. శక్తిమంతులు, మాట విలువగలవారు తమ తెలివిని దుష్ప్రయోజనాలకి వాడక సంఘ ప్రయోజనాలకే ఉపయోగించాలని కోరుతున్నాను. మనదేశం గురించిన దుష్టవార్తలు పేపర్లో ప్రచురించినప్పుడు దానిని తప్పక ఖండించండి. రెండు గొప్ప దేశాల వారసులు మీరు. రెండు దేశాల సదవకాశాలను మీరు పొందాలని ఆశిస్తున్నాను.

తెలుగు జ్యోతిని ఆదరించినందుకు డా॥ కిడాంబి రఘునాథ్‌గారికీ, సంపాదకవర్గానికీ కృతజ్ఞతలు తెలుపడం నావిధి. తెలుగు కళాసమితి సహృదయతకు నా కృతజ్ఞతలు. ఈ నా అనుభవాలు తియ్యనివి. మీ అందరి తలంపులతో నేనూ, మావారూ ఇండియాకు తిరిగి వెడుతున్నాం..

ఉంటా మరి. పుతలి కృష్ణమూర్తి




**• 22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
**• CHAINS, COINS etc.**
**• PEARLS • CORAL**
**• JADE • GARNET**
**• CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154



## Message to Non-Resident INDIANS WORLDWIDE

**YOU CAN EARN INTEREST ON NRI DEPOSITS IN INDIA**

**UPTO 17.92% PER ANNUM ON YOUR NON-RESIDENT RUPEE (NRE) DEPOSITS**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**UPTO 11.34% PER ANNUM ON FOREIGN CURRENCY NON-RESIDENT (FCNR) DEPOSITS**
(Yield for a 3-year deposit with reinvestment plan)

The deposits are:

- Repatriable.
- Free of income tax and wealth tax in India.
- Free of gift tax for gifts to close relatives.

There are various attractive schemes to suit individual needs.

For details and personalized service contact any of our nearest overseas branches or any of our 1701 branches in India.

Effective FCNR Rates From August 1, 1988 US$

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 1 Year | 9.50% | 9.73% |
| 2 Years | 9.75% | 10.49% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया (भारत सरकार का उपक्रम) **Bank of India** (Government of India Undertaking)

Call for Further Information
Our Toll-Free Number: **1-800-232-2828**
(Outside New York)

HEAD OFFICE: Express Towers, Nariman Point, Bombay 400021, India.

IN U.S.A. and WEST INDIES contact:

**NEW YORK BRANCH**
277 Park Avenue
New York, NY 10172
(212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
555 California Street
Suite #4444
San Francisco, CA 94104
(415) 956-6326

**WEST INDIES BRANCH**
P.O. Box 694
Grand Cayman
Cayman Islands
West Indies

## గళ్ళ నుడికట్టు . . . బంగారు సరోజిని, EAST HILLS, N.Y.

### ఆధారాలు

**అడ్డము:**

1. చివర లేని చివరి రాశి.
3. చిన్న అవతారము.
8. ఏనుగు
10. నిదురలో వచ్చేది తిరగబడింది.
11. స్త్రీ
13. నుదుట వ్రాసిన వ్రాలు
14. మూషిక వాహనుడు
15. బుద్ధి
16. తిరగబడిన గ్రామము
17. శరీర శ్రమ
20. జనని
22. మంచి మాటలాడు
23. సత్యభామ నటించినది.
24. కాయ, పండు పోల్చు
25. క్షణము
28. శుద్ధోధన మహారాజు కొడుకు
35. చేపలు పట్టేందుకు కావాలి
36. మురియుట
37. వంటలవాడిగా భీముడు.
38. క్షీరము
39. క్రూర మృగము
40. చివర లోపించిన ఆదిత్యుడు.
41. తారుమారయిన మహానాయకుడు
42. తీపి వంట - కలగాపులగమయింది.

**నిలువు**

1. కూరలో వేసేది
2. లక్ష్మి
3. చెట్లకు వేలాడు మునులు
4. భూమి కొలత
5. ధాన్యము
6. మొదటి అక్షరము లేని కొంపెండు
7. ఋషులుండే గ్రామము
9. ఇద్దరు, జత
12. తారుమారయిన సాధ్వి
14. దారి, మార్గము
18. ఆలోచించక, తిరగబడింది
19. తిరగబడిన లాభము కానిది.
20. ఒప్పు కాదు
21. ఇది ఎవరి కోసం ఆగదు.
23. శ్రీకృష్ణుని మనుమడు
25. బంగారపు వ్యాపారి
26. గురువుగారు
27. పాపి, తిరుగబడింది.
29. కొలిచేది
30. కలగాపులగమైన జీవరాసులు
31. ఈశ్వర పత్ని
32. ప్రక్కకు తిరుగుట
33. ఆగు
34. ఒకానొక కవి
38. కాలువ (చిన్నది).



గళ్ళనుడికట్టు జవాబులు - 27వ పేజీలో

### చెడిపోయారు

చిన్ననాటి మిత్రులు చాలా కాలం తర్వాత కలుసుకున్నారు.

"చాలా కాలం తర్వాత కలిశావు, నీ కుమారులేం చేస్తున్నారు?" ని రెండవ వ్యక్తిని అడిగాడు మొదటి వ్యక్తి.

"మొదటివాడు చిత్రకారుడు, రెండోవాడు కవి, మూడోవాడు కూడా అదే దారిలో చెడిపోయే దశలో వున్నాడు" అన్నాడు విచారంగా.

—రమ (హైదరాబాద్)

---

## మరి రేపో?

అది రాత్రి పది గంటల సమయం. నిర్మానుష్యంగా వున్న రోడ్డు వెంట జీపు పరుగులు తీస్తోంది. జీపులో డ్రైవర్‌తో పాటు బ్యాంకు మేనేజరు ఒక్కడే వున్నాడు. అల్లంత దూరంలో రోడ్డుకు అడ్డంగా పెద్ద పెద్ద బండరాళ్ళు పెట్టి వుండడం గమనించిన డ్రైవర్ గుండె ఒక్కసారి ఝల్లుమంది. దానికి కారణం ఆ రోడ్డు వెంట రాత్రి పూట ఎనిమిది గంటలు దాటితే చాలు దోపిడీలు మొదలవుతాయి. అయితే, జీపు ఆ రాళ్ళకు దగ్గర్లో వుంది. వెనక్కి తిప్పే అవకాశం కూడా లేదు. చేసేది లేక డ్రైవర్ జీపు ఆపి క్రిందికి దిగాడు.

అంతే, చెట్ల చాటు నుంచి అయిదారుగురు వ్యక్తులు ఒక్కసారిగా దాడి చేశారు. వారిలో ఇద్దరు డ్రైవర్‌ను పట్టుకుని మాట్లాడడానికి వీలు లేకుండా నోటికి అడ్డంగా గుడ్డ కట్టివేశారు. చెట్ల చాటుకు లాక్కెళ్ళి ఒక చెట్టుకు కట్టేశారు. మిగతా వారు జీపు లోని మేనేజర్‌ను చుట్టుముట్టారు.

"డబ్బెంత వుంది? బయటకు తీయ్?" అన్నారు ఆ వ్యక్తులు. "వెయ్యి రూపాయిలు" అందించాడు మేనేజర్.

"అంతేనా?" గద్దించారు.

మారుమాట్లాడడానికి కూడా ధైర్యం చాలని మేనేజర్ మిన్నకుండిపోయాడు.

"వాచీ, ఉంగరాలు" అడిగారు.

"లేవు" నీరసంగా సమాధానం.

"నువ్వేం బ్యాంకు మేనేజరువయ్యా? డబ్బు ల్లేకుండా, కనీసం చేతికి వాచీ కూడా లేకుండా ఎట్లా వస్తున్నావు?" అన్నాడు ఒకడు.



"వీడు డబ్బులు ఇట్టా తీయడు. చాటుకు ఈడ్వండి." అంతే. నలుగురూ కలసి చెట్ల చాటుకు ఈడ్చుకుపోయారు. అక్కడ వాళ్ళు తలా ఒక తన్ను తంతుంటే ఓర్చుకోలేని మేనేజర్ పెద్దగా అరుస్తున్నాడు, "చంపేస్తున్నారు, చంపేస్తున్నారు" అంటూ.

ఆదారి వెంట అనుకోకుండా మోటారు సైకిల్‌పై వెడుతున్న ఇద్దరు వ్యక్తులు ఆ కేకలు విని ఆగడంతో రోడ్డు మీద కాపలా కాస్తున్న దోపిడీదార్లలో ఒకడు చెప్పాడు. "అనవసరంగా జోక్యం చేసుకుంటే మీకూ అదే గతి. మీ దారిన మీరు పొండి."

ఆ మాటలు విన్న వ్యక్తులిద్దరూ మనకెందుకనుకుంటూ వాళ్ళ దారిన వాళ్ళు పోయారు.

ఒక వైపు దెబ్బలు తింటూ, మరో వైపు వీళ్ళ బారినుంచి తప్పుకోవడం ఎట్లాగని ఆలోచిస్తున్న మేనేజర్ మదిలో తళుక్కున మెరిసింది ఒక ఆలోచన.

"మీకు డబ్బులు కావాలి! అంతేగా?" అడిగాడు.

"అవును, ఇంతసేపు ఎక్కడ దాచావ్? తీయ్ బయటకు" ఒక్కసారిగా అన్నారు అందరూ.

"రేపు ఉదయం బ్యాంకుకు రండి" నని గాడు మేనేజర్.

"పోలీసులకు పట్టిద్దామనా?"

"కాదు బాబూ, బ్యాంకులో హామీల్లేకుండా అప్పు లిచ్చే స్కీంలు బోలెడున్నాయి. ఆ తరవాత అప్పు ఎగ్గొట్టినా మిమ్మల్ని మేమేం చేయలేం. అప్పుడు పోలీసులు, కేసులు బెడద కూడా వుండదు" మెల్లిగా అన్నాడు మేనేజరు.

ఆ మాటలు విన్న ఆ అయిదారుగురు తమలో తాము ఏదో గుసగుసలాడుకున్నారు. వాళ్ళల్లో ఒకడు చెప్పాడు. "సరే, రేపు బ్యాంకుకు వస్తాం. అక్కడ పోలీసుల చేత మమ్మల్ని పట్టించే ఏర్పాట్లు గాని చేశావో, ఆ తరవాత ఈ భూమ్మీద వుండవు! గుర్తుంచుకో."

ఇక, వాళ్ళు ఆ ప్రాంతం వదలి వెళ్ళిపోయారు. మేనేజరు వాళ్ళ దెబ్బలకు ఒళ్ళు నొప్పులు పెడుతుంటే 'బతుకు జీవుడా' అనుకుంటూ మెల్లగా లేచి డ్రైవర్ కట్లు విప్పాడు. జీపులో కూర్చున్న మేనేజర్‌ను కొత్త ఆలోచనలు బాధించడం ప్రారంభించాయి. ఈ గండం నుంచి ఎలాగో బయటపడ్డాం. రేపటి సంగతేమిటని?

—యలవర్తి భానుభవాని

## శేషమ్మకి ఈ లోకంలో
## ఏమాత్రం ఆనందమూ
## సౌందర్యమూ కనపడడం
## మానేసి ముప్పై ఏళ్ళయిందిః

ఇతరులు నవ్వుతున్నా, తింటున్నా, పాడుతున్నా, ఆమెకి విచారమో లేక అసహ్యమో కలుగుతుంది. పిట్టల కూతలూ, పిల్లల నవ్వులు కూడా ఆమెని 'ఇరిటేట్' చేస్తున్నాయి.



"పాడు పిట్టలు-పనిలేదు వీటికి. వెధవ అరుపులూ, గోలలూ. అంతకన్న చస్తేనేం?"

ఆమెకి ప్రపంచం దుఃఖమయం, పాప భూయిష్టం, అపవిత్రం, దీన్నంతా విడిచిపోవాలని, మృత్యువుని తలుచుకుని అందరూ వినేట్టుగా ఆహ్వానిస్తూ వుంటుంది. "ఆ ఈశ్వరుడు యెప్పుడు దయతలుస్తాడో, ఎప్పుడు పిలిపించుకుంటాడో, ఈ నరకంలోంచి నన్ను!"

ఆ ఈశ్వరుడు తన తండ్రి లాగూ తనని భూలోకమనే అత్తవారింటికి పంపినట్టూ మాట్లాడుతుంది. నాలుగేళ్ళ క్రిందట కలరా తగిలినప్పుడు మాత్రం-

"ఒరే చస్తానురా. చస్తానురా. డాక్టరేమన్నాడూ? ఆస్పత్రి పెద్ద డాక్టర్ని పిలుచుకురా. ఆ పెరుగు తోడుకుందో లేదో చూచావుటే. మా అమ్మ యెనభై యేళ్ళు బతికిందిరా. ఇంత చిన్నదాన్ని నా కప్పుడే యేం చావు? అవుమలే ఈ ముసలిముండ చస్తే ఎవరికేం? అందరికీ పీడ విరగడైపోతుంది" అంది మళ్ళీ.

ఆమె మొహాన నవ్వు చూసిన వాళ్ళెవరూ లేరు. చిన్న పిల్లలు గంతులేస్తోవుంటే, "ఈ గంతులెన్నాళ్ళు? మీ కాళ్ళు విరగా. ఇదేం పోయేకాలంరా, సరిగా కూచుని యాడవలేరూ?" అన్నట్టు చూస్తుంది. ఎంత విచారంగా కనపడితే ఈ లోకంమీద, ఈ మాయమీద ఎంత అసహ్యం కనపరిస్తే, ఎంత సౌందర్యాన్ని ద్వేషిస్తే ఈశ్వరుడికి అంత సన్నిహితురాలూ, ప్రియతమురాలూ అయి వుంటుంది. ఈ లోకంలో తనవంటి సన్మార్గులకు కష్టాలు తప్ప యింకేమీ లేవు కనక సుఖపడే వాళ్ళంతా దుర్మార్గులే అయివుండాలి. తను కష్టాలకోసం ఎంత ప్రయత్నించి ఏరుకుంటుందో ఆమెకి తెలీదు.

"అదేమిటె ఆ కామాక్షి అట్లా పాదుతో వుంటుంది యెప్పుడూ! దేన్ని చూసుకునీ! మొగుడి వుద్యోగం వూడినప్పుడు తెలుస్తుంది, అమ్మగారి అదిరిపాటు!"

ఆమెని "యెట్లా వున్నారమ్మా!" అని అడిగితే యెప్పుడూ "బాగానే వున్నా"నని అనలేదు. అసలు ఈ దేశంలో ఆ మాట అనేవాళ్ళే తక్కువ. నిజంగా బాగా వుండేవాళ్ళే తక్కువ. బాగా వున్నా కూడా, బాగా వున్నామని తెలుసుకున్నవాళ్ళు చాలా తక్కువ. తెలుసుకున్నా "బాగా వున్నా"మని అంటే దిష్టి తగిలి, అదృష్టం మారుతుందని ఆ మాట అనరు. అంతేకాక బాగా వుండడం దోషమనీ, పాపాత్ములే బాగా వుంటారనీ, మూర్ఖులు మాత్రమే బాగా వున్నామనుకుంటారనీ నమ్మకం.

"ఏం బాగుండడమమ్మా! కుర్రాడికి నిన్నటినుంచి జలుబు కదా! ఇంతవరకు కన్ను తెరచి యెరుగడు. ఆవు పాలివ్వడం మానేసింది. మొన్ననేగా మా తాతగారి సవితి తల్లి మేనమామ పోయినాడు. వాడి మనుమడు మూడో క్లాసు తప్పిపోయినాడా! రాచ్చిప్ప చిల్లిపడ్డది. నిక్షేపంలాంటి రాచ్చిప్ప! ఇల్లా వుంది మా గతి. ఏమోనమ్మా ఈ కాలంలో అంతా మాయ.మాయ రాచ్చిప్పలూ! మాయ మనుషులూ! అవుమలే అమ్మా! ఏం శాశ్వతం? ఈ దేహమూ అంతేకద, వూరికే పట్టుకు పాకులాడుతారు గానీ."

ఈ వాక్యాలే ఏ దేశాభిమాని ఐనా విన్నాడా అక్కడే మూడు పల్టీలు కొట్టి "హా భారతమాతా! ధన్యురాలివి, ఇట్లాంటి ఆధ్యాత్మికులైన ముసలమ్మల్ని కన్నావు" అని ఆనందంలో మూర్ఛపోతాడు.

ఎవరన్నా- "అదీ, ఆ రత్తమ్మ! మొన్న రాత్రి పారిపోయిందటమ్మా!" అంటే- శేషమ్మ "ఛీ, ఛీ, అట్లాంటి మాటలు నా చెవిని పడనీకు. నాకెందుకూ? నా రామనామమేమో, నేనేమో! ఇంతకీ యెవడితో?"

"అక్కయింటికి"

"ఇంతేనా? పారిపోయిందంటావేం?"

"ఏమో వాళ్ళంటే నేనన్నాను"

కొంచెం ఆగుతుంది శేషమ్మ ఇంకా యేమన్నా చెపుతారేమోనని. చెప్పకపోతే-

"నా కెందుకమ్మా! కానీ అక్కయింటికి ఎవరు తీసుకెళ్ళారూ? ఎవడో మొగాడు వుంటాడు. బాగా చూడమను. వాతలు పెడితే యిద్దర్నీ పట్టుకుని- నా కెందుకులే. వద్దన్నా నా కెందుకు చెపుతావు! అక్కయింటికి వెళ్ళిందో, ఇంకెక్కడికి వెళ్ళిందో! ఆ అక్క సంగతి తెలుసుగా! దాని షోకులూ, రవ్వల దుద్దులూ-నా కెందుకమ్మా! బండెడు చాకిరీ! చస్తున్నాను."

"మీ కోడలు పనిచెయ్యదా?"

"అయ్యో దాని చేతులు పువ్వులట, దాని కాళ్ళు తామరాకులట!"

"మీ కూతురో?"

"మా కూతురికి గంపెడు రోగమమ్మా! అదేం చేస్తుంది, దాని ముఖం!"

"అట్లానమ్మా! బాగానే తిరుగుతో వుంటుందే!"

"మీ కంటికి అట్లానే కనపడుతుంది. పై పుష్టే గాని లోపలంతా గుల్ల. ఒకటే ఆయాసం."

"మరి ఎప్పుడూ అలా చిరుతిళ్ళు తింటే-"

"అయ్యో యేం తింటుంది? అన్నం అసలే తినదు. ఆ చిరుతిళ్ళు కూడా లేకపోతే ఎట్లా?"

"మా కూతురమ్మా, మా సుబ్బలక్ష్మి! దానికొక్క రోజు జబ్బు చెయ్యదుకదా!"

"చెయ్యకేమమ్మా! అట్లా తిరిగేవాళ్ళు గభాలున పడతారు. మా మామ మనుమడు అంతే, పిడిరాయి లాగు."

శేషమ్మ ప్రపంచం పనీ, ఆచారమూ తెల్లవారకట్ట నాలిగింటికి లేచి, రాత్రి పదకొండింటివరకు (మధ్యాహ్నం రెండు గంటలు విశ్రాంతితో) పని చేయడం, ముప్పై యేళ్ళనించి, ప్రతి దినమూ ఆ విధంగా పనిచేస్తోంది. ఆమె పని చేసినంతసేపూ, ఆమె నోరు పనిచేస్తో వుంటుంది. మాటలతో తిట్లతో తెల్లవారకట్టే రాత్రి అల్లరి చేసిన పిల్లుల్నీ, యెలికల్నీ తిట్టు,

తరువాత పదింటిదాకా దాసీదా
పిల్లుల్నీ కాకుల్నీ తిట్టు, కానీకి
కూరలదాన్నీ, మజ్జిగదాన్నీ తిట్ట
లోనూ ఒక్క రోజుకూడా చిక్క
కదా ఒక్క గొల్లది కూడా,
లేదుకదా ఒక్క కూరలవాడు
నించి యిరుగు పొరుగు వాళ్ళ
అనాచారాన్నీ, కృతఘ్నతనీ, దే
పొయ్యే వాళ్ళనీ తిట్టుకోడం ప్రా
లేకుండా వుండలేదు. అదే ఆమె
పనిచేసే మర అయిపోయింది.
ఎప్పుడో మానింది పనిచెయ్యడ
ఇంకేమీ ఆమె చేతకాదు.
మారిందా యిల్లు పడుకుంటు
యిల్లు కడగడం, పేడ చల్లడం
మైల మైల అరవడం యిదే బతు
యోచనా రెండూ ఆమె చాల
యెద్దునయం. అందువల్లనే మ
పగిలి చస్తారు. బెత్తం లేకుం
ముసలి స్కూలు మాష్టరికి
యింగువ లేకుండా వంట చె
వుంటుంది. ఓపు లేకుండ
తాలూకా గుమస్తాకి యెట్లా
కుండా వండమంటే ఆమెకట్లా
ముక్కలైనా ఆమెకి ఆశ్చర్య
యిన్నేళ్ళు చేసిందా యెవరికా
కనపడదు. అందరూ ఆమెని
గాని కృతజ్ఞత కనపరిచే వాళ్ళే
పెడుతోంది. తను తింటోంది




# —చలం




తిట్లు, అల్లరి చేసే
దు బీరకాయ లివ్వని
ఈ ముప్పై యేళ్ళ
ని మజ్జిగ పొయ్యలేదు
పుచ్చుపోని కూరలివ్వ
రాడా ? మధ్యాహ్నం
, కోడల్నీ, కొడుకు
ల్లీ, పిచికల్నీ, తోవ
భిస్తుంది. పని చెయ్య
మతం, ఆమె శరీరమే
ఆమె "ఇంటెలిజిన్స్"
. "రొటీన్" తప్ప
క్క రవ్వ ప్రోగ్రావ్
ంది. అంట్ల శుభ్రం,
మెతుకులూ, ఎంగిలీ
? ఒక కొత్తపనీ, కొత్త
కావు. గానుక్కి కట్టిన
ర్పు అంటే గుండెలు
పాఠం చెప్పమంటే,
ఎట్లా వుంటుందో,
య్యమంటే ఆమెకట్లా
పని చెయ్యమంటే
ంటుందో మడికట్టుకో
వుంటుంది. ప్రపంచం
కలగదు. ఇంతపని
పయోగమంటే యేమీ
మాసి విసుక్కునేవాళ్ళే
రు. నలుగురికి భోజనం
ఇంటిని మురికిచేస్తుంది,

ఎందుకు? కడగడానికి-కడగడమెందుకు? మళ్ళీ మురికి చెయ్యడానికి. అంతకాలం వంట చేస్తే మూడు వందల మందికి భోజనం పెట్టవచ్చు వొక మనిషి. స్వర్గంలో అంట్లు తోమడమూ, బట్టలారవెయ్యడమూ లేకపోతే యేం చేస్తుందో ఈ మనిషి!

పాపం, ఏ కొత్త కాంతినీ, ఆశనీ, ఆనందాన్నీ, కోర్కెనీ, అన్నిటినీ త్యజించి, ఆ వంటిల్లే తన ప్రపంచంగా తన బాధే తన ఆనందంగా, తన చేతికి చిక్కిన అయిదారుగురు దాసీలతో సహా, తననోటి తీటను తృప్తి పరచగల సాధనాలుగా, తన ఆచారాన్నీ, తులసి కోటని చూసుకుని గర్వపడి బతుకుతోంది. భూకంపాలు రానీ, దేశాలు దేశాలు తగలపడనీ, సామ్రాజ్యాలు పడిపోనీ, ఆమెకేమీ సంబంధం లేదు— తన యింటికి వంద గజాలు దాటి ఆమె మనసు పనిచెయ్యదు.

కాపురము, పిల్లలు, ప్రేమ, ఏమీ లేక తనది, స్వంతంగా తనది అనే ఆస్తిగాని మనిషిగాని లేక, క్రమంగా క్రమంగా మనసు మోడైపోయి నిలిచింది ఆమె. ఇంకే ఆసక్తి లేక ఆ పాత పురాణాలలో విన్న అక్కడక్కడి వచనాలని పట్టుకుని, వాటి వాస్తవత్వంపైన తన ఆత్మ పురోభివృద్ధిని ఆధారంగా చేసుకుని కన్నంలో యెలికవలె బతుకుతోంది. ఎవరికైనా ప్రేమించడం కన్న ద్వేషించడం సులభం. ప్రేమ మనిషిని తన స్వంతంగా చేసుకోవాలని ప్రయత్నిస్తుంది. ఈ పేద వితంతువు స్వంతం కావడానికి ఎవరంగీకరిస్తారు? తన కోడలికి ఒక్కొక్క బిడ్డే పుడుతో వుంటే తన స్వంతం చేసుకోవాలని చూసింది. ఆ తల్లి ప్రతి నిమేషమూ జ్ఞాపకం చేసేది ఆ పిల్ల తనదని-చూపుచేతా, నడవడిచేతా. ఆ పిల్లలే మూడేళ్ళు రాగానే అందరి కన్న లోకువ గనక కర్రలు తీసుకుని బాదేవారు ఆమెని. ప్రేమలేక, సంతోషంలేక, జీవితంలో యింటరెస్టు లేక, తను ఏ బాధపడ్డా కరుణించేవారు లేక, ఇంక విధిలేక ఈ బండ చాకిరిలో తన శక్తినీ, ద్వేషంలో తన ప్రేమనీ, తిట్లలో తన ఆనందాన్ని సార్థకం చేసుకోవాలని ప్రయత్నిస్తుంది. ఇట్లా ఎందరు ఎందరు ఈ దేశంలో యిట్లా కొయ్యబారిన ఆత్మలతో తమ జీవితాన్నీ యితరుల జీవితాన్నీ క్షోభపెట్టి చివరికి మృత్యువులో తప్పించుకునే స్త్రీలు! కానీ మృత్యువులోనైనా తప్పించుకుంటారా? వాళ్ళ జన్మలో వుందా ఈ లోపం, వాళ్ళ నిట్లా చేసిన సంఘం పరిస్థితులలో వుందా? వాళ్ళు సంఘాన్నిట్లా ఎండ పెడుతున్నారా, సంఘం వాళ్ళని కొయ్యల్ని చేస్తోందా?

"నా జీవితానికి మూల సూత్రం బాధ. దాన్నే వేదన అంటాను. అందరికీ వొచ్చే బాధలు నాకూ వచ్చాయి. కాని నన్ను యాతన పెట్టలేదు. ఎప్పుడూ నన్ను విడవని జీవితమంతా నల్చుకుతిన్న వ్యధకి, అందని దాని కోసం, నా దగ్గిరే నా లోపలే అందక ఎప్పుడూ నన్ను పీడిస్తూ ప్రతి అడుగునా నన్ను నిలవనీకుండా చేసే ఒక అసంతృప్తి అదే నా అసలు వ్యధ" అని చెప్పుకున్న మహారచయిత చలం జయంతి (మే18) సందర్భంగా ఈ అక్షరాలా చలంమార్కు కథ. - ఎడిటర్



## ఎక్కడుంది న్యాయం?

హైకోర్టు కాంపౌండులో ఆటో రిక్షాలు నిలిచి వున్నాయి. కాలేజీలు విడిచిపెట్టారు. జనం ఇటూ, అటూ హడావిడిగా తిరుగుతున్నారు. హైకోర్టు కేంటీన్ లోకి వెళ్ళి కాఫీ తాగి వచ్చారు లెక్చరర్ మోహనరావు గారు. ఆటో అతను వచ్చాడు పిలవగానే. ఇంతలో ఓ పెద్ద లాయరు వచ్చి ముందుగా ఆటో ఎక్కి కూచున్నాడు. ఆటో వెళ్ళిపోయింది. ఇంతలో ఇంకో ఆటోని మోహనరావుగారు పిలిచారు. వచ్చాడు. ఈ లోపుగా మరో చిన్న లాయరు వచ్చి దర్జాగా ఎక్కి కూచున్నాడు. అప్పుడు ఆటోవాలా "ఆయన ముందుగా పిలిచారండి. వారినే తీసుకువెళ్ళడం ధర్మం. మీరు దిగిపొండి" అన్నాడు. "అదేమిటి?" అన్నాడు ఆయన.

"న్యాయం అదే కదండీ" అన్నాడు.

ఆ లాయరుగారు మోహనరావుగారితో "డు యూనో హు అయామ్ - నేను లాయర్ని తెలుసా" అన్నారు.

"తెలుసండి."

"మీ రెవరండీ!" అని అడిగారు లాయరుగారు.

"నేను లాయర్లను తయారుచేస్తానండీ! ఐ ప్రొడ్యూస్ లాయర్స్"

ఇదొక ఘర్షణలా తయారయింది. దగ్గరలో వున్న మిగతా లాయరు స్నేహితులు వచ్చారు. కొంత దూరంలోనే లెక్చరర్ మోహనరావుగారి విద్యార్థులు కూడా చాలా మంది ఈ దృశ్యాన్ని తిలకిస్తున్నారు.

మొత్తానికి జరిగినదంతా వారితో చెప్పారు. అప్పుడు ఆటోవాలా కూడా ధర్మాన్ని మళ్ళీ చెప్పాడు. లాయరుగారు దిగవలసి వచ్చింది. ఆటోవాలా బయలుదేరాడు. బండి కదలబోతుండగా మోహనరావుగారు ఒక్కమాట చెప్పారు —

"ఈ కోర్టు గోడల మధ్యనైనా న్యాయం కాపాడండి, బాబూ!"

*

—డాక్టర్ బాలాంత్రపు
శ్యామలరావు

# సంఖ్యల ద్వారా దైవతత్త్వ నిరూపణ

— శ్రీరామశరణ్ కుంధుర్తి వెంకట నరసయ్యగారు

(గుంటూరు జిల్లా బుద్ధాం వాస్తవ్యులు, బహుగ్రంథ రచయిత, "మోక్షసాధని" గౌరవసంపాదకులు, శ్రీరామశరణ్ కుంధుర్తి వెంకట నరసయ్యగారితో భారతీయ మార్గం సంపాదకుని ఇష్టాగోష్ఠి)

శ్రీ గిరిధర రావు : స్వామీ ! నమస్కారం.

శ్రీ రామశరణ్ : శుభమస్తు ! రండి కూర్చోండి

గిరి : మీరు ఇటీవల గుంటూరులో రెండు ఉపన్యాసాలిచ్చారు- విశ్వం మేష్టారు నిర్వహించిన హనుమజ్జయంతి సందర్భంగా శ్రోత్రపేట విశ్వమందిరంలో ఒక ప్రసంగం చేశారు. అశోక నగర్‌లో శ్రీ బొల్లేపల్లి సత్యనారాయణగారు ఏర్పాటుచేసిన అధ్యాత్మ రామాయణోపన్యాసకార్యక్రమంలో మాట్లాడారు. ఈ రెండు ఉపన్యాసాలలోను మీరు సంఖ్యాశాస్త్ర ప్రకారం దైవతత్త్వాన్ని చక్కగా నిరూపించారు.

రామ: అవును. సంఖ్యలను ఆధారం చేసుకొని దైవతత్త్వాన్ని మరింత చక్కగా అర్థం చేసుకోవచ్చు.

గిరి : ఆ విషయాన్ని మీరు మరల చెపితే తెలుసుకొని మా పాఠకులకు అందించాలని తమ దర్శనం కొరకు వచ్చాను.

రామ: మంచిది. ఏదైనా అడగండి. ఉపక్రమిద్దాం.

గిరి : అయ్యా! "పూర్ణమునుండి పూర్ణమును తీసివేసినచో పూర్ణమే మిగులును" అని మనవాళ్ళు చెప్పారు గదా! ఇది ఎలా సాధ్యం?

రామ: నిజమే. "పూర్ణస్య పూర్ణమాదాయ - పూర్ణమేవావశిష్యతే" అని అన్నారు భగవంతుని సృష్టి పూర్ణమైనది. దీనిలో నుండి పూర్ణమును తీసివేసినా పూర్ణమే మిగులుతుంది.

ఎలాగంటే 1 నుండి 9 వరకు అంకెలున్నాయి. వీటిని వరుసగా వేస్తే 123456789 అనేది పూర్ణసంఖ్య అవుతుంది. అలాగే ఇవే అంకెలు వచ్చేటట్లు 987654321 కూడా పూర్ణ సంఖ్యయే. వీటిలో ఒకదానిలో నుండి మరొకటి తీసివేస్తే ఇవే అంకెలు గల సంఖ్య వస్తుంది. అంతేగాక ఈ మూడు సంఖ్యలలోని అంకెలను కూడితే మూడింటికీ 45 మొత్తమే వస్తుంది చూడండి.

9 8 7 6 5 4 3 2 1 ఈ అంకెలు కూడితే 45
1 2 3 4 5 6 7 8 9 ఈ అంకెలు కూడితే 45

8 6 4 1 9 7 5 3 2 ఈ అంకెలు కూడితే 45

పై దానిలో తీసివేయగా వచ్చిన సంఖ్య కూడ 1 మొదలు 9 అంకెలనే కలిగియున్నది. వాటి మొత్తం కూడ 45. అందుచేత పూర్ణము నుండి పూర్ణమును తీసివేసినచో పూర్ణమే మిగులును అనే ఉపనిషద్వాక్యం నిరూపితమగుచున్నది.

గిరి : బాగున్నది. ఫిజిక్సులో కూడ ఈ సృష్టిలో పదార్థం తగ్గదు హెచ్చదు, నశించదని, దానిలో స్థితి మార్పు వస్తుందేగాని నశింపులేదనీ చెపుతారు .... మరి, మీరు పరమాత్మకూ జీవులకూ గల పోలికను, సంబంధాన్ని అంకెల ద్వారా వివరించి చెపుతారా !

రామ: భగవంతుని ఆరు గుణములు గలవానిగా స్మృతులలో వర్ణించారు.

ఐశ్వర్యస్య సమగ్రస్య
ధర్మస్య యశసః శ్రియః
జ్ఞాన వైరాగ్యయోశ్చైవ
షణ్ణాం భగ ఇతీంగనా

ఐశ్వర్యము, ధర్మము, యశస్సు, సంపద, జ్ఞానము, వైరాగ్యము - ఈ ఆరింటిని సమగ్రంగా కలవాడు భగవంతుడు అని నిర్వచించారు. అందుచేత 6 అంకె భగవంతుని సంకేతం.

అలాగే సత్వరజస్తమో గుణములు మూడింటిని గలవాడు గనక జీవునికి 3 అంకె సంకేతం.

గిరి : అట్టి భగవంతునికీ జీవునికీ గల, 6కూ 3కూ గల సంబంధమెట్టిదో చెపుతారా ?

రామ: భగవంతుని యొక్క ప్రతిబింబమే జీవుడు. ఎలాగో వివరిస్తాను. నిదానంగా వినండి.

సంస్కృతంలో 6 అంకెను '६' అని వేస్తారు. తెలుగు అంకెలలో కూడ ఇలాగే రాస్తారు. ఈ '६' అనే దాన్ని అద్దంలో చూడండి. '3'గా కనిపిస్తుంది. అద్దం తెప్పించి చూపిస్తున్నాను చూచారా !

గిరి : చూచాను. అద్దంలో '६' రాస్తా '3'గా కనిపిస్తున్నది.

రామ: ఈ '3' అంకెను అన్ని భాషల్లోనూ ఒకే విధంగా వ్రాస్తారు. కనుక భగవంతుని యొక్క ప్రతిబింబమే జీవుడు అని తెలుస్తూ వున్నది.

అంతేగాదు, చుట్టూ అనేక అద్దాలు గనక ఏర్పరిస్తే ఒకే పదార్థం అసంఖ్యాకమైన ప్రతిబింబాలను ఇస్తుంది. అలాగే '६' అంకె కూడ అసంఖ్యాకమైన '3' అంకెలను ప్రసాదిస్తుంది. అందుచేత ఈ కనిపించే అసంఖ్యాకమైన ప్రాణులు ఆ భగవంతుని ప్రతిబింబములేనని తెలుసుకొనగలం.

గిరి : బాగున్నది. భగవంతునికీ జీవులకు నడుమ సంబంధాన్ని చక్కగా వర్ణించారు. మరి, బ్రహ్మ పదార్థాన్ని ఏ విధంగా వర్ణిస్తారో చెపుతారా !

రామ: ఈ కనబడేది అంతా బ్రహ్మమే అని చెప్పారు. బ్రహ్మ పదార్థానికి సంకేతం 108 సంఖ్య. అక్షరాలకు కూడా సంఖ్యలివ్వబడ్డాయి. సంస్కృత వర్ణమాలలో ఒక్కొక్క అక్షరానికి ఒక్కొక్క సంఖ్య ఇలా యిచ్చారు. అచ్చులకు, హల్లులకు విడి విడి అంకెలిచ్చారు చూడండి. అక్షరాల ప్రక్కన అంకెలను బ్రాకెట్లో వ్రాసుకోండి :

అ (1) ఆ (2) ఇ (3) ఈ (4) ఉ (5) ఊ (6) ఋ (7) ౠ (8) ఌ (9) ౡ (10) ఏ (11) ఐ (12) ఓ (13) ఔ (14) అం (15) అః (16).

క (1) ఖ (2) గ (3) ఘ (4) ఙ (5) చ (6) ఛ (7) జ (8) ఝ (9) ఞ (10) ట (11) ఠ (12) డ (13) ఢ (14) ణ (15) త (16) థ (17) ద (18) ధ (19) న (20) ప (21) ఫ (22) బ (23) భ (24) మ (25) య (26) ర (27) ల (28) వ (29) శ (30) ష (31) స (32) హ (33) ళ (34) క్ష (35)

వీటి ప్రకారం 'బ్రహ్మ' అనే పదానికి ఎంత సంఖ్య వస్తుందో చూడండి.

బ = 23
ర = 27
హ = 33
మ = 25

మొత్తం 108

బ్రహ్మ పదార్థానికి '108' సంఖ్య సంకేతం. అందుకే మనం జపమాలలో కూడ 108 పూసలు పెట్టుకుంటాము.

గిరి : ఈ 108 సంఖ్య మనం అర్చించే ఏ దేవుళ్ళకైనా సరిపోతుందా ?

రామ: కొన్ని పేర్లకు సరిపోతుంది. సీతారామ, రాధికాకృష్ణ, వేంకటేశ, సాయిరాం - ఈ పేర్లకు '108' సంఖ్య సరిపోతుంది. ఎలాగో చూడండి.

సీతారామ = 36+18+29+25 = 108
రాధికాకృష్ణ= 29+22+8+8+46 = 108
వేంకటేశ = 40+15+1+22+30 = 108
సాయిరాం = 34+30+29+15 = 108

ఇలా ఆయా దేవతల పేర్లు '108'ని సూచిస్తున్నాయి

గిరి : మరి, మానవునికి సంకేతం ఏది ?

రామ: మరొక రీతిలో చెప్పాలంటే, భగవంతునికి సంకేతం 9. మానవుని సంకేతం 8.

9 సంఖ్య శాశ్వతమైనది. దేనితో హెచ్చించినా దాని విలువ పెరగదు, తరగదు చూడండి.

9 × 1 = 9 అంకెలు కూడితే 9
9 × 2 = 18 అంకెలు కూడితే 9
9 × 3 = 27 అంకెలు కూడితే 9
9 × 4 = 36 అంకెలు కూడితే 9
9 × 5 = 45 అంకెలు కూడితే 9
9 × 6 = 54 అంకెలు కూడితే 9
9 × 7 = 63 అంకెలు కూడితే 9
9 × 8 = 72 అంకెలు కూడితే 9
9 × 9 = 81 అంకెలు కూడితే 9

ఇలా దేనితో 9ని హెచ్చవేసినా అంకెల మొత్తం తొమ్మిదే వస్తుంది. అందుచేత శాశ్వతుడైన భగవంతునికిసంకేతం9 అంకె.

గిరి : మరి దేహము ధరించిన ఆత్మలను దేనితో పోలుస్తారు ?

రామ: ఎనిమిది ప్రకృతులు అనగా భూమి, జలము, అగ్ని, వాయువు, మనస్సు బుద్ధి, అహంకారములు గలవాడు గనక మనుష్యునికి సంకేతం '8'. దీనిని హెచ్చవేసినప్పటికీ విలువ క్షీణిస్తూ వుంటుంది. చూడండి.

8 × 1 = 8 అంకెలను కూడితే 8
8 × 2 = 16 అంకెలను కూడితే 7
8 × 3 = 24 అంకెలను కూడితే 6
8 × 4 = 32 అంకెలను కూడితే 5
8 × 5 = 40 అంకెలను కూడితే 4
8 × 6 = 48 అంకెలను కూడితే 3
8 × 7 = 56 అంకెలను కూడితే 2
8 × 8 = 64 అంకెలను కూడితే 1

మానవుడు భౌతికంగా పెరిగినకొద్దీ అతని లోపలి విలువ తగ్గుతూ ఉంటుంది.

ఇలా క్షీణిస్తున్న విలువ భగవంతుని సంకేతమగు 9తో హెచ్చించబడినపుడు మాత్రం వృద్ధిచెందుతుంది. చూడండి.

8 × 9 = 72 అంకెలను కూడితే 9

ఇలా భగవంతునికి 9 అంకె, మానవునికి 8 అంకె సంకేతములుగా నిలుస్తాయి.

గిరి : చాల ధన్యవాదాలు స్వామీ! మీరు రామభక్తులలో అగ్రగణ్యులు. మిమ్ము సందర్శించి ఇట్టి ఆసక్తికరమైన సత్యాలను తెలుసుకొని ధన్యుడనైనాను. తమ చిరునామా పాఠకులకు అందచేస్తున్నాను. "(శ్రీ రామశరణ్ కుందుర్తి వెంకట పరసయ్యగారు, బుద్దాం (పోస్టు) బాపట్ల తాలూకా, గుంటూరు జిల్లా)

# స్పృహ

నిన్న నువ్వే-
జువ్వి చెట్టు వెన్నెల నీడల్లో
జవరాలి నవ్వుల పువ్వుల కోసం
రంగు రంగుల
వలల్ని విసురుతూ
వంగి వంగి తిరిగావ్!
మరి నేడు,
వాస్తవం విసిరిన
అగ్గిరాయి
నీ ఆలోచనల
పదునురాయికి తగిలి
కళ్ళు బైర్లు కమ్మిన
చిమ్మ చీకట్లలో
నిజాల నిప్పురవ్వల్ని
చిమ్ముకుంటూ
చమట చుక్కను
అగ్నిపుష్పంగా
ఆరాధిస్తూ...
నిటారుగా
లైట్‌హౌస్‌లా
నేడు నువ్వే!!

—రామినాయుడు

## ఇంకేం మాట్లాడాలి

"నన్ను పెళ్ళి చేసుకుంటావా? చెప్పు రాణీ" ఓ యువకుడు తన ప్రేయసి నడిగాడు.
ఆ యువతి సిగ్గుపడుతూ తల ఊపింది.
దాంతో ఆ యువకుడు విచారంగా ముఖం పెట్టి దీర్ఘాలోచనలో మునిగిపోయాడు.
"అలా కూర్చున్నావేం? ఏదైనా మాట్లాడు!"
"ఇంకా మాట్లాడడాని కేముంది?" విచారంగా అన్నాడా యువకుడు.

—రమ (హైదరాబాద్)



**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

SPECIALIZING IN DIABETES

*** New Patients always Welcomed

*** Accept Co-Med, Medicare,
Pro-Care, Healthways

(201) 821-0873

Located at:
1950 Highway 27
North Brunswick, NJ

CALL FOR HOURS AND APPOINTMENT

WEEKEND AND EVENING HOURS AVAILABLE

**Livingston Pediatrics**
(Limited to infants: children & adolescents)

**RAMALAKSHMI YERRAMILLI M.D.**

****************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
****************************************

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSIWCK
NJ 08901

(201) 246-7171

85 BRUNSWICK WOOD DR.
EAST BRUNSWICK
NJ 08816

(201) 238-6644

WEEKEND AND EVENING HOURS AVAILABLE

PAUL R. RAJAN

ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

2 LINCOLN HIGHWAY
EDISON, NEW JERSEY 08820
Phone: (201) 321-1991

Member of NJ & NY Bar

(201) 937-4777

KASTHURI POTHIRAJ, M.D.

**OBSTETRICS AND GYNECOLOGY**

BY APPOINTMENT

330 Livingston Avenue
(Professional Building)
New Brunswick, NJ 08901

# మంచు కరిగింది ...... కె. సరోజ .. TORONTO, CANADA

అదొక కాస్మెటిక్ ఫ్యాక్టరీ.
అక్కడ సుమారు నలభై మంది పరప్రాంతీయులు పని చేస్తున్నారు.

అప్పుడే హడావిడిగా లోపలికి అడుగుపెట్టిన కాంచన టైమ్ పంచ్‌లో తన కార్డు పంచ్ చేసి... తలకు కేప్ పెట్టుకుని.. తన సీట్లోకి వెళ్ళి.. చకచకా లిప్‌గ్లాస్‌లు ప్యాక్ చేయడం మొదలెట్టింది. గత నెలరోజులుగా అక్కడ పని చేస్తూండడం వల్ల అసలు ఏ పనైనా త్వరగా చేయగలిగిన కాంచన, మిగిలిన వారికంటే వేగంగా చేయసాగింది.

మేనేజర్ పీట్, ఓనర్ సిరిల్ యిద్దరూ కూడబలుక్కుని, కాంచన యెదురుగా కంప్యూటర్ ఆన్ చేసిపెట్టి.. నిముషానికి వందసార్లు పరీక్షిస్తున్నారు.

"కాంచనా, నువ్వు నెమ్మదిగా ప్యాక్ చేస్తున్నావు. నిముషానికి కనీసం పదహేడు చేయాలి. నువ్వు ఎనిమిది మాత్రమే చేస్తున్నావ్. మిగతా వాళ్ళంతా ఎంత త్వరగా చేస్తున్నారో చూడు" కటువుగా అన్నాడు పీట్.

ఇంతలో అటు వచ్చిన సిరిల్ "ఇలా కాదు ప్యాక్ చేసేది. నేనో కొత్త పద్ధతి చూపిస్తా" అంటూ యింకేదో చెప్పేసరికి - ప్యాకింగ్ వేగం తగ్గిపోయింది. దాంతో రెచ్చిపోయిన సిరిల్ కాంచన వైపు చూస్తూ పెద్దపులిలా గాండ్రించాడు.

కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరిగాయి కాంచనకు. అటూ యిటూ హడావిడిగా తిరుగుతున్న పీట్ కాంచన ముఖం వైపు చూడకుండా త్రాచుపాములా బుసలు కొడుతున్నాడు.

సిరిల్ కాంచన దగ్గర్నుంచి ఒక్క అడుగు ముందుకూ వెనక్కీ వేస్తే ఒట్టు. అతనలా నిలబడి కాంచన ఎంత కరెక్టుగా చేసినా అది తప్పు, ఇది తప్పు అంటూ రంధ్రాన్వేషణ చేస్తూ సాధిస్తూనే వున్నాడు. సవతిపోరు, భర్త పోరు కూడా యింత అన్యాయంగా వుండవు. నిట్టూర్చింది కాంచన.

వాళ్ళిద్దరూ మరెవ్వరి జోలికీ పోకుండా తననెందుకిట్లా హింసిస్తున్నారో అర్థం కావటం లేదామెకు.

అలాగే మరో రెండు నెలలు గడిచాయి.

పులీ, పాముల చెలగాటంలో ప్రాణసంకటంగా వుంది కాంచనకు. ఎంత పరిశీలనగా చూసినా తన తప్పేం కనిపించటం లేదు. ఆ సిరిల్ గాడు తన సీటు దగ్గర్నుంచి చచ్చినా వీసమెత్తు కూడా కదలడం లేదు. దమన కర్కోటకులు తనను కాల్చుక తింటున్నారు. అటువంటి పరిస్థితులలో "ఎల్లీ" అనే చైనీస్ అమ్మాయి పరిచయం కావటంతో కాంచనకు కొంచెం హాయిగా వుంది. పీట్, సిరిల్‌లు గుర్రుగా, క్రూరంగా చూసినప్పుడల్లా కాంచన వైపు ఓదార్పుగా చూస్తూ, బాధా, అవమానాలతో ఎరుపెక్కిన ఆమె బుగ్గల్ని ప్రేమగా నిమిరేది ఎల్లీ. మరొకరోజు కూడా నైల్ పాలిష్ మూతలు ఒకటో రెండో సరిగ్గా లేవని పిచ్చికుక్కల్లా విరుచుకపడి, కరచినంత పని చేశారు ఆ రాక్షసులు. ఎవరు తప్పు చేసినా పట్టించుకోని ఆ గాడిదలు కాంచనను మాత్రం నిలువనియ్యటంలేదు.

అలా మరికొన్ని రోజులు గడిచాయి. వాళ్ళిచ్చే నాలుగు డాలర్లకం, పది డాలర్ల పని చేయించుకోవడం, సాధించడం భరించలేని సున్నిత హృదయ కాంచన అస్థిపంజరమే అయిపోయింది. ఫ్యాక్టరీ ఉద్యోగం తనకు సరిపడదని, భర్తతో పంతానికిపోయి చలిలో వెళ్ళి ఈ నరకం అనుభవించేకంటే.. భారతదేశంలోనే ఉన్నదాంతో తృప్తిపడి, ఆదర్శ గృహిణిగా జీవితం గడుపుదామనే నిర్ణయానికొచ్చింది.

అది వీకెండ్.

"కాంచనా, మై డార్లింగ్" ప్రేమగా పిలుస్తూ ఆమెను దగ్గరకు తీసుకుంటూ అన్నాడు శ్రీకాంత్.

"ఆ ఫ్యాక్టరీలో పని చేసి.. ఎంత గట్టిదెబ్బ తగుల్చుకున్నావ్ చూడు నీ చేతులకు... ఇంకెప్పుడూ కలలో కూడా ఉద్యోగం మాట తలపెట్టనని ఒట్టు వేయి." చేయి చాపాడు శ్రీకాంత్.

అతని చేతిలో చేయి వేస్తూ.. కౌగిట్లో ఒదిగిపోతూ అన్నది కాంచన ఆర్తిగా.

"లేదండీ లేదు. పులిని చూసి నక్క వాతపెట్టుకున్న చందంగా యిక్కడి వాళ్ళందర్నీ చూసి, నేనూ డబ్బు సంపాదిద్దామనుకున్నాను. జ్ఞానోదయమయిందండీ, జ్ఞానోదయమైంది.

"కాంచనా, నేను నిజంగా మారిపోయాను సుమా! నీవాణ్ణి నేను. డబ్బు విషయంలో ఇదివరకటిలా నిన్ను నొప్పించను. నాకింత మంచి ఉద్యోగం ఉండి కూడా ఇంతకాలం నిన్ను సంఘర్షణపెట్టిన నా మూర్ఖత్వానికి చింతిస్తున్నాను." ఓ వాపోయాడు శ్రీకాంత్.

"నాకే భాగ్యం చాలండీ, మీరు మాత్రం నన్నర్థం చేసుకుంటే చాలు.

నీళ్ళతో నిండిన కాంచన కళ్ళు మిలా మిలా మెరిశాయి చేపల్లాగ.

చాలా రోజుల తరువాత దినకరుడు కాస్త దయ తలిచాడు.

మంచంతా కొద్ది కొద్దిగా కరుగుతోంది కాంచన హృదయంలో లాగే.

ఇంతకూ పీట్, సిరిల్‌లు ఆ విధంగా ప్రవర్తించడానికి కారణం ఇంకా అగమ్యగోచరమే కాంచనకు.... పరదేశం నుండి యిక్కడకు వచ్చి హాయిననుభవిస్తున్నామనా? ఎక్కువ పని చేసే వాళ్ళ దగ్గరే యింకా పని రాబట్టి లాభాలు సంపాదిద్దామనా? ఇంతకుముందు ఇండియన్స్ వల్ల దెబ్బతిని ద్వేషంతో పగ తీర్చుకోవడమా? ... ఏమో...............

"నాన్నా! పోయినసారి పండక్కి కొనిచ్చిన స్కూటరుతో వదిన పన్ను విరిగిందట. యీసారి పండక్కి మా ఆయనకి బంగారపు పన్ను చేయించాలిట!"

టీచర్ : రెండూ రెండూ కలిపితే ఎంత?
ఒక వాతావరణ పరిశోధకుడి కొడుకు యిలా చెప్పాడు.
"బహుశా నాలుగయి వుండవచ్చు. హెచ్చువేసినా పెద్దమార్పేమీ వుండబోదు."

## I DO NOT UNDERSTAND !!!

I do not udnerstand !!!
Why people cheat, kill and do worse things
for money
Why people take drugs and hate other people
Why people commit murders
But most of all I do not understand
Why the leaders of all the countries do not
Get together and destroy all nuclear plants
and bombs
And all that stuff
I do understand that people still have fun
There will always be birth days
That their will always be peace in some part
of the world
Most of all I udnerstand that
People will still be going to the Moon,
Mars and all the planets.

Lakshmi Vadlamudi (12 Yrs.)
W. Bloomfield, MI.

# HAPPY HOUR

AT



## DELHI PALACE

INDIAN CUISINE

**4-7 PM MON-FRI**

**WE GIVE YOU FREE**

**CHICKEN PAKORA, VEG SAMOSA, VEG PAKORA, BHAJIA, WHEN YOU TRY ANY ALCOHOLIC BEVERAGES...**

SERVING SOUTH INDIAN & NORTH INDIAN CUISINE

**"ONLY INDIAN RESTAURANT WITH A FULL BAR IN QUEENS"**

37-33 74th Street, Jackson Heights, N.Y. 11372

(718) 507-0666

**WE CATER PRIVATE PARTIES**

All Major Credit Cards Accepted

OPEN SEVEN DAYS

# INDIA BAZAAR

FOR FINEST INDIAN GROCERIES & LATEST TELUGU VIDEO MOVIES

VISIT US AT

## INDIA BAZAAR

42-65 Main St., Flushing, N.Y. 11355
**(718) 358-5252**
OPEN 7 days 10:00 AM to 7:30 PM

**NEW JERSEY**

170 South Main St., Metuchen, N.J. 08840
**(201) 549-8444**
Tue-Fri 2:30 PM-7:30 PM
Sat-Sun 11:00 AM-7:30 PM (Monday closed)

204 Hudson St., Hoboken, N.J. 07030
**(201) 653-8116**
Mon-Fri 4:00 PM-8:30 PM
Sat-Sun 10:00 AM-7:30 PM

## GANESH GROCERIES

72-26 37th Ave., Jackson Heights, N.Y. 11372
**(718) 458-7100**
OPEN 10:00 AM to 7:30 PM, closed Tuesday

42-75 Main Street, Flushing, N.Y. 11355
**(718) 961-9311**
OPEN 10:00 AM to 7:30 PM, closed Monday

***COME TO OUR STORES WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS***

**Mail orders shipped everyday by UPS/cod**

# GANESH GROCERIES

# బెజవాడ కథలు - లల్లాదేవి

"నా శరీరం ఒక వీణాదండం!

ఈ తంత్రులను నువ్వే సవరించాలి! నీ అంగుళులు సోకినంతనే ఈ వీణ మధుర నాదాలను ఒలికిస్తుంది. రావోయి! మనోహరా! వియోగం వల్లనే స్తబ్దమై నిలిచిపోయిన మనోగతాలను రగిలించు" అంటూ చేతులు చాచింది యక్షిణి!

యక్షుడు ఆమె దరిచేరినాడు.

బహుకాలం విరహాగ్నిలో వేగిపోయిన శరీరాలు రెండూ ఏకమయినాయి. కాలం నిలిచిపోయింది. కృష్ణా తరంగిణుల మీదుగా తేలి వచ్చిన శీతల పవనాలు గిలిగింతలు పెడుతున్నాయి.

పొదరింటిలో నిట్టూర్పులు నిడుపు అయినాయి.

"ఇంత కాలం నువ్వు ఎక్కడున్నావోయ్!!"

"తల్లి దండ్రుల సేవలు చేసుకుంటున్నాను. నా ప్రజలను పాలించుకుంటున్నాను. ఒకనాడు దేవ గణాల ప్రజలకూ, రాక్షస గణాల ప్రజలకు వైరం రగులుకొంది కదా!

## ఇంద్రకీలుడు

శ్రీరామచంద్రుడానాడు తన పరాక్రమంతో రాక్షసులను చంపి శాంతిని నెలకొల్పాడు. ఆ తరువాత అగస్త్యుడు, గౌతముడు సామరస్యం, సహజీవనం ద్వారా గోదావరీ, కావేరి నదుల మధ్య శాంతిని సాధించారు.

ఇపుడు వారు మనమూ కలసి బ్రతుకుతున్నాం. సంస్కృతులు కలబోసుకున్నాయి. మనం పూజించే నాగదేవతలు వారు పూజించే శివునికి నాగాభరణాలయ్యాయి.

మనం ఆరాధించే శక్తి వారు ఆరాధించే శివుని అర్థాంగి అయింది. మన సంస్కృతులు, మన ఆదర్శాలు మిళితమవుతున్నాయి. హిందూ జీవన వాహినిలో ఎన్నో ఉపనదులు కలుస్తున్నాయి.

మరి ఈ సమయంలో ప్రభువుల, పాలకుల కర్తవ్యాలు బాధ్యతాయుతంగా వుంటాయి కదా! ఎలా కదలిరాను" అంటూ ఆమెకు తన పరిస్థితిని వివరించుకున్నాడు యక్ష ప్రభువు.

"ఇంద్రకీలా! నీవు నాలో ప్రేమాగ్ని కీలలు రగిల్చావు. నన్ను మరచిపోయి కర్తవ్యాలు అంటూ కన్ను మరుగవుతున్నావు.

నేను ఈ విరహం భరించలేనయ్యా!

అగ్ని కీలలకు ఆహుతి అవుతాను.

లేదంటే కృష్ణానదీమ తల్లి ఒడిలో అసువులు అర్పించుకుంటాను. నువ్వు లేని జీవితం వృధా!" అంటూ తన గుండెల్లో తలదాచుకుని ఏడ్చింది యక్షిణి!

అతని మనసు కరిగిపోయింది. విచ్చిన మందారంలా వున్న ముఖంలో విషాదచ్ఛాయలు మూసి చలించిపోయాడు యక్షుడు.

రాజీవ పత్ర నేత్రాల నుంచి అశ్రుధారలు జలజలా జాలువారుతున్నాయి. ఒత్తయిన చెంపలు చిత్తడి అయినాయి.

సుకుమారమయిన శిరీష పుష్పపతుల వంటి చెంపలను అతని రాతి చట్టుల వంటి వక్షస్సీమకి ఆనించి విలపిస్తోంది.

"ప్రేయసీ! ఇంకెన్నటికీ నిన్ను విడిచిపోను. నీ చెంపలపై చెక్కిన మకరికా పత్రాల మీద ఆన! నీ గోటిలత్తుకల మీద ఆన!

నీ అరచేత అమరిన గోరింటాకు మీద ఆన!

నీ కాలి పారాణి మీద ప్రతిజ్ఞ చేస్తున్నాను.

నన్ను క్షమించు. నీకేం కావాలో కోరుకో. తెచ్చి ఇస్తాను" అన్నాడు యక్షుడు!

"నాకు నాగమణి అలంకరించుకోవాలని ఆశ" అంటూ తన కోరిక బయటపెట్టింది యక్షిణి!

ఇంద్రకీలాద్రి మీద పుట్టలన్నీ తవ్వి నాగుల్ని వధించడం ప్రారంభించాడు యక్షుడు.

ఒక మహా వల్మీకం మిగిలి పోయింది.

దాని రంధ్రాల్లోంచి వెలుగులు చిమ్ముతున్నాయి. నాగమణి దొరుకుతుందనే ఆశతో త్రవ్వడం ప్రారంభించాడు.

కొన్ని రోజులు త్రవ్వాక అతనికి పెద్ద మాట విన్పించింది.

మహాతేజోరాశి అయిన ఓ తపస్వి ఆ వల్మీకంలోంచి లేచి నిలబడ్డాడు. అతని శరీరం నుంచి మణి కాంతులు చిమ్ముతున్నాయి.

"నా తపస్సును ఎందుకు భగ్నం చేశావు?" అని ప్రశ్నించాడు మౌని......

"నా ప్రియురాలికి నాగమణిని బహూకరించాలి. అందుకోసం పుట్టలన్నీ త్రవ్వుతున్నాను. ఓ మహర్షీ! తెలియక వల్మీకాన్ని త్రవ్విపోశాను. మీకు తపోభంగం చేశాను. నన్ను క్షమించండి" అంటూ ఆ తేజోరాశి కాళ్ళ మీద పడిపోయాడు యక్షుడు దీనంగా!

"ఎందుకలా ఇవ్వాలనుకున్నావు?"

"నా ప్రియురాలి ప్రేమానురాగాలు పొంద గలిగేందుకు"

"ఓయ్! అల్ప మానవుడా! ఒక చిన్న స్వార్థం కోసం ఎంత కాలాన్ని వెచ్చించావు? ఎంత శక్తిని వృధా చేసుకున్నావు?

ఒక ఆడదాని పొందు కోసం నాగలోకాలను తవ్వుతున్నావా? అంతటి ఏకాగ్రత కరుణా సింధువు అయిన భగవానునిపట్ల చూపరాదా! నువ్వు పొందదలచిన ప్రేమానురాగాలకు కొన్ని కోట్ల రెట్లు విలువయిన ఆత్మానందం నీకు దొరుకుతుంది.

ఒక ఆడదానిని అలరించేందుకు ఇంత చేసిన వాడవు ఆ మహాదేవుని అలరించి అమేయమయిన ఆనందాన్ని అందుకోగలగాలంటే ఏమి చేయాలో ఆలోచించుకో!"

"నేను అంతటి ప్రయత్నం చేయగలనా స్వామీ!"

"అల్ప మానవుడా! ఇప్పుడు నువ్వు పడిన ఆరాటం ఆ భగవంతుని కోసం పడితే భక్త సులభుడయిన పరమేశ్వరుడు దర్శన విభూతిని ప్రసాదించడా!

ప్రయత్నించు" అంటూ ప్రసన్న పంచాక్షరిని ఉపదేశించి ఆ చోటునించి అంతర్థానుడయ్యాడు మహర్షి!

ఇంద్రకీలుడు అక్కడే కూర్చుండిపోయాడు. ఏకాగ్ర చిత్తంతో ప్రసన్న పంచాక్షరిని జపించసాగాడు.

" ఓం నమశ్శివాయ! ఓం నమశ్శివాయ"

ఏండ్లూ పూండ్లూగడిచినాయి. ముందుగా మహాదేవి ప్రసన్నమయింది.

"కుమారా! ఇంద్రకీలా!"

"అంబా! ధన్యుడను. పరమ శివునితోపాటు నువ్వు కూడా ఈ కొండ మీద కొలువు చెయ్యాలి తల్లీ!"

"తథాస్తు కుమారా! ఇంకా ఏమి కావాలి?"

చాలు తల్లీ! నంది వాహనునితో పాటుగా నా తల్లి నా ఎదుట కొలువు చెయ్యాలి! అంతే చాలు. ఇంకేమి కోరికలూ లేవు!"

"అడగకపోయినా ఇవ్వాలనుకుంటున్నాను కుమారా! నువ్వు శాశ్వత కాలాలను తపస్సు చేసుకుంటూ ఈ వల్మీకంలోనే వుంటావు. ఆ తరువాత ప్రళయాంతంలో ముక్తిని అందుకుంటావు. నువ్వు త్రవ్విన వల్మీకం శిలలతో కప్పబడి మామూలు కొండలా అయిపోతుంది.

ఈ కొండ నీ పేరు మీదుగా ఇంద్రకీలాద్రి అవుతుంది.

ఇంద్రకీలాద్రి మీద పశుపతి, నేనూ వున్నంత కాలం కొండ అంతర్భాగంలో తపోనిష్ఠుడవయి నువ్వూ వుంటావు.

చిర యశోవిశాలుడవై వర్ధిల్లు చిరంజీవీ"! అంటూ లలితాంబ ఆశీర్వదించి మాయం అయింది.,

ఇంద్రకీలుడు మళ్ళీ తపస్సమాధిలో మునిగిపోయాడు. ఆ గోయి శిలలతో నిండి కప్పబడిపోయింది.

పర్వతం అతని పేరు మీదుగా ఇంద్ర కీలాద్రి అయింది.

నాగమణితో నాథుడు తిరిగి వస్తాడని ఎదురు చూస్తున్న యక్షిణికి మిగిలింది నిరాశ మాత్రమే!

నాగమణి కోసం వెళ్ళి నాగభూషణుని సాధించాడు.

వృద్ధురాలు అయ్యాక ఈ విషయం విని విరక్తిగా నవ్వుకుంది పాపం ఆ యక్ష కామిని!!

ఒక ముసలామె తన కుడి కాలు నొప్పిగా వుందని డాక్టరు వద్దకు వెళ్ళింది. డాక్టరు ఏదో మందు యిచ్చి "చూడమ్మా! నీకు బాగా వయసు మించిపోయింది కదా! అందుకనే యీ నొప్పివచ్చింది" అన్నాడు. "అదేమిటి డాక్టరు గారు! మీరు మరీ విడ్డూరంగా చెబుతున్నారు. నా కుడికాలుకు ఎంత వయసుందో ఎడమ కాలుకు అంతే వయసు. మరి దానికి రాలేదేం నొప్పి" అని ప్రశ్నించింది.

భార్య: ఈమధ్య మనమ్మాయి అన్నీ పుల్లటి వస్తువులే తింటోంది. నాకు ఏదో అనుమానంగా వుందండీ!

భర్త: మరేం భయంలేదు. 'సి' విటమిను తక్కువగా వుంటే నేనే తినమని చెప్పామలే!

—చింతా వేదవతి, గుంటూరు



# Viswam & Associates

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-499-9825
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services "A-Team"* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with a large number of **Fine Insurance Carriers and Investment Brokers** such as *Robert W. Baird Co. Inc.*, (*Member of New York Stock Exchange*).

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Short Pay Life Plan
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan

**INVESTMENT PRODUCTS**

*Stocks, Bonds, Mutual Funds
*Tax Sheltered Limited Partnerships

**RETIREMENT PLANS**

*Keogh Plans
*IRA
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
*Funding Options - Securities and CDs*

**ANNUITIES**

*Fixed & Variable

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

# CHAND PALACE

Enjoy Our Special Buffet Lunch
Wednesday & Friday

BRING YOUR OWN WINE

## FINE EXOTIC INDIAN CUISINE

Enjoy Authentic Indian Tandoori Entrees Brought Sizzling
To Your Table From Our Charcoal Clay Ovens

• SEAFOOD • VEGETARIAN • MEAT DISHES
Prepared With Mild, Medium Or Hot Spices
Rated "VERY GOOD" By The N.Y. TIMES 1987

MasterCard VISA American Express

**539-7433**
79 Washington Street, Morristown
(Route 24 West)

**$6.00 OFF**
**ANY DINNER CHECK For 2 Or More People**
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

**$3.00 OFF**
**ANY LUNCHEON CHECK ($10.00 And Up)**
Excluding Buffet
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

**$3.00 OFF**
**ANY TAKE-OUT ORDER ($10.00 And Up)**
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

# ఫిబ్రవరి 30

—శరచ్చంద్ర




'రాధమ్మ కూర తరుగుతుంటే-

ఆమె కెదురుగా ముక్కాలి పీట మీద కూర్చుని ''ఆహా! ఏమి నా భాగ్యం! ఎంత చక్కనిదీ పిల్ల! ఏ జన్మ పుణ్య ఫలమో కదా నా భార్య అయింది! చివర్లో కాస్తంత వంగి ఆకాశాన్ని చూస్తున్నట్టున్న ఆ ముక్కు సంపెంగే కదా!'' అని పది వేల తొంభై. తొమ్మిదోసారి అనుకుంటూ, అరమోడ్పు కన్నులతో పేపర్ చదవడం కూడా మానేసి ఆమె వంకే చూస్తున్న గోపాలం ''హలో ... హలో ... మొత్తం ఇరవై'' అంటూ విన వచ్చిన మాటలకు అదిరిపడ్డాడు—

పెదిమలు బిగించి కోపాన్నభినయిస్తూ, చూసీ చూడనట్టు దొంగ చూపులు చూస్తున్న రాధమ్మ ఉలిక్కిపడింది.

'బాణం వేసి కూరల బుట్టలో బీరకాయుని కొట్టేద్దామా లేక నాన్న కొత్తగా కొనెద్చిన బెల్జియం అద్దాన్ని కొట్టేద్దామా?' అని విల్లు నెక్కుపెట్టి మీమాంసలో పడ్డ శంకరం జడుసుకోవడంతో వాడు, వాడి విల్లమ్ములు అదిరిపోవడం జరిగింది.

అంత దూకుడుగా వచ్చినవాడు అప్పారావు.

దూకుడుగా రావడం, బోల్డంత నవ్వేసి రాధమ్మిచ్చిన కాఫీ త్రాగేసి, శంకరంగాడి బుగ్గ మీద రెండు చిటికలేసి, గోపాలం జేబులో నుంచి అంది నంత స్వతంత్రంగా పుచ్చేసుకుని, సాయంకాలానికి ఫిరాయించేస్తానంటూ నిమిషాల్లో పిచ్చికలా ఎగిరి పోవడం అతని ప్రత్యేకత.

'అబ్బే - ఏమి లాభం లేదబ్బాయ్' అన్నాడు గోపాలం అదుర్నుండి తేరుకుంటూ—

'అమ్మమ్మ - నీవే అట్లా అంటే ఎట్లా చెప్పు - ప్రొద్దున్నే ఓ గుక్క కాఫీ అన్నా తాక్కుండా, ఓ సిగరెట్ దమ్మన్నా కొట్టకుండా వచ్చేశాను - నీవు బోణీ చేయకపోతే బావుండదు' అన్నాడు ఫాస్ట్‌గా అప్పారావు గోపాలాన్ని హాల్లోకి లాక్కుపోతూ—

''అది కాదురా తుకారాం-ఎంతకాలం ఇలా లోకం మీద పడి బతుకుతావు చెప్పు. హాయిగా పెళ్ళి చేసుకోక. మా మేనత్త కూతురుగారి మనవరాలు ఒకమ్మాయి వుందట. వస్తావా మాసొద్దాం'' అంటూ కాస్త బుజ్జగిస్తున్నట్టు మాట్లాడుతూ, ఎప్పుడూ పాడే పాట మొదలెట్టాడు గోపాలం.

''ఇది చాలా దా'ఋణ'మోయ్ — ఎన్నిసార్లిట్లా అరిగిపోయిన రికార్డ్ పెడ్తావు చెప్పు. అయినా అదట్లా వుంచు - అర్జెంటుగా ఇరవై హలోలిలా పడేయ్. నీ కెందుకు ఫిబ్రవరి 30 న నీకు ఫిరాయించెయ్యకపోతే నా పేరు 'వురాప్పాల' అని పెట్టెయ్'' అంటూ చాలా జాలిగా, దీనంగా మాట్లాడి అక్కడే కొక్కేనికి వేలాడుతున్న గోపాలం చొక్కా జేబులో నుంచి ఓ వంద రూపాయిలను తన జేబులోకి బదిలీ చేసి ఆనందంగా ముఖ మింత చేస్కొని, ఓ విశాలమైన నవ్వు విసిరి, రాధమ్మిచ్చిన కాఫీ ఒక గుక్కలో త్రాగేసి, శంకరంగాణ్ణి గాల్లోకెగరేసి రెండు ముద్దులు పెట్టుకుని వచ్చినంత వేగంగా వెళ్ళిపోబోయాడు.

'అబ్బాయ్' నువ్వా డబ్బులు అన్నట్టుగా ఈ నెల ముప్పయిన ఇయ్యకపోయావో నీతో జన్మలో మాట్లాడనంతే అంటూ బెదిరించాడు గోపాలం.

''భలేవాడివిలే - మనుషుల మీద మరీ అంత నమ్మకం లేకపోతే ఎట్లా చెప్పు. అరే - గోల్డ్‌ఫ్లేక్ కింగ్ సైజ్ సిగరెట్లే — బ్రాండ్ ఎప్పుడు మార్చావురా'' అంటూ ఆ సిగరెట్ పెట్టెను కూడా తన జేబులోకి తోసేసి ''పాపం అగ్గిపెట్టె నీ దొడ్డులే - కిళ్ళీ కొట్లో అప్పెట్టి తీస్కుంటా'' అంటూ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లా వెళ్ళిపోయాడు.

''వెధవ - ఎప్పుడూ ఇంతే. ఊపిరి ఆడనిస్తేనా?'' అంటూ మొదలెట్టబోయాడు గోపాలం, తను వంటింట్లోకి రావడంతో విసురుగా తలనటు త్రిప్పు కున్న రాధమ్మతో తన తప్పేమి లేదన్నట్టు.

''ఎంత వల్చుకు పోయాడేమిటి?'' ముఖం గంటుపెట్టుకుని అడిగింది రాధమ్మ—

''అబ్బే ఎంత - ఇరవై హలోలే. అదే - వంద రూపాయలే - మళ్ళీ ఈ నెల ముప్పయి కిచ్చేస్తా నన్నాడు'' అన్నాడు గోపాలం నమ్మకంగా—

ఆ మాటలకు రాధమ్మ త్రుళ్ళి త్రుళ్ళి నవ్వ సాగింది —

నారి సంధించి రెడీగా నిలబడ్డ శంకరం వాళ్ళిద్దరి వంక విచిత్రంగా చూసి మళ్ళీ తన పనిలో లీన మయ్యాడు.

''ఏం - నేనిప్పుడేం జోకేశానని అంతగా నవ్వడం? వాడు నిజంగానే ఇచ్చేస్తాడు తెల్సా - ఇంతకు ముందు నాకు రెండుసార్లో, మూడుసార్లో ఇచ్చేశాడు కూడా'' అన్నాడు గోపాలం ముఖాన్ని కొత్తగా వచ్చిన పది పైసలంత చేస్కొని, తను ఏ ఇరవై సార్లో, ముప్ఫయి సార్లో డబ్బులు ఇచ్చాడన్న విషయాన్ని చెప్పకుండా—

''హ ... హబ్బే ... హది కాదని ... మీహిరిచ్చి న్డబ్బులు ర్థామార్పణం - ఏ సంవత్సరంలోనైనా ఫి...ఫిబ్రవరి నెలకు ఇరవై తొమ్మిది రోజులేగా'' అంది రాధమ్మ నవ్వుని బిగపెట్టలేక అవస్తపడ్తూ.

'ఓరీడి దుంపతెగా! ఈసారానీ - వీడంతు మాస్తా' అనుకున్నాడు గోపాలం మనసులో — హాల్లో కెళ్ళిపోయి —

('ముళ్ళపూడి'గారి రచనల్ని అనుకరించాలని సరదాగా చేసిన పేరడీ యిది — ఆయన అనుమతి లేకుండా, వారి కుటుంబంలోకి చొచ్చుకెళ్ళినందుకు క్షమించమని వేడుకుంటూ

— శరచ్చంద్ర)

## ఎదురీత

ఒక రాజుగారి ఆస్థానంలో గొప్ప జ్యోతిష్కుడు వుండేవాడు. ఆయన ఏది చెప్పినా అక్షరాలా జరిగితీరుతుందనే నమ్మకం అందరికీ ఉండేది. ఒకరోజు ఆస్థానంలో యువరాజు ప్రసక్తి వచ్చి ఆరునెలలలో యువరాజుకి తన ప్రాణస్నేహితుడైన మంత్రి కొడుకు చేత మరణం తప్పదన్నారు. ఆ మాట వినగానే రాజు ఉగ్రుడై, ఆలోచనాశక్తిని కోల్పోయి జ్యోతిష్కుణ్ణి చెరసాలలో బంధించి అతని మాట నిజమైనప్పుడే వదిలి వేస్తానన్నాడు. ఎందుకైనా మంచిదని రాజు, యువరాజుని రహస్య మందిరంలో వుంచి ఎవరికీ తెలుసుకోకుండా కట్టుదిట్టాలు చేశాడు. మంత్రి కొడుకు ఈ కట్టుబడి భరించలేక మంత్రి చేత రహస్యంగా యువరాజుని కలుసుకోగలిగాడు.
స్నేహితుడు వచ్చిన ఆనందంలో యువరాజు పళ్ళు కోసుకోవటానికి మంత్రికొడుకును చాకు తెమ్మన్నాడు. మంత్రికొడుకు ఆనందంలో హడావిడిగా చాకు తీయడంలో పొరపాటున చేయి జారి యువరాజు గుండెల్లో గ్రుచ్చుకుని, వెంటనే ప్రాణం పోవడం జరిగింది. ఈ వార్త విన్న రాజు శోకంలో మునిగి పోవడంతో బాటు, జ్యోతిష్కుణ్ణి విడుదల చేయించి క్షమాపణలు కోరాడు. అందుకే
"విధికి ఎదురీదడం కష్టసాధ్యం" అంటారు

— లీల, పోర్ట్ వాషింగ్టన్, న్యూయార్క్

### గళ్ళనుడికట్టు — సమాధానం

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 మ | 2 క | ■ | ■ | 3 హా | 4 ము | నా | 5 వ | తా | 6 ర | 7 ము | ■ |
| 8 సా | మ | 9 జం | ■ | 10 లి | క | ■ | రి | ■ | 11 వ | ని | 12 త |
| 13 ల | లా | ట | లి | ఖి | త | ము | ■ | 14 గ | ణ | ప | తి |
| ■ | ల | ■ | ■ | ల్య | ■ | ■ | 15 మే | తి | ■ | 16 కై | వ |
| 17 కా | య | 18 క | 19 ష్ట | ము | ■ | 20 ది | క్కి | ■ | 21 కాం | ■ | ప్ర |
| ■ | 22 క్షే | య | ము | సు | చె | ప్పు | ■ | 23 త | ల | క | ■ |
| 24 కాం | య | శా | న | లు | ■ | ■ | 25 శ | ని | మ | ■ | 26 కై |
| ల | ■ | ■ | ■ | ■ | 27 క్కై | ■ | రా | రు | ■ | ■ | చా |
| 28 మ | 29 శో | ధ | 30 రి | 31 గా | త | 32 మ | బు | ద్ధు | 33 ని | 34 భా | ర్య |
| 35 వ | ల | ■ | 36 ము | రి | పా | లు | ■ | 37 డు | బు | ల | వ |
| ను | ■ | 38 పా | లు | ■ | ■ | 39 ఘ | లి | ■ | ■ | 40 సూ | ర్య |
| 41 డు | కు | యు | నా | షా | మ | ■ | ■ | 42 ర | సె | రి | లు |

# స్నేహితురాలికి లేఖ .... ఉమాదేవి గొర్తి, PASSAIC, NJ.

ప్రియమైన దీపా!

నీ ఉత్తరం చేరింది. జవాబు త్వరగా వ్రాయమన్నావు కదూ! అందుకే యీ రోజు తీరిక చేసుకుని నీకు జవాబు రాయాలని కూర్చున్నాను.

అమెరికా "లైఫ్" గురించి వ్రాయమన్నావుగా! విను. ఇక్కడికి వచ్చిన ప్రతి వారికీ తెలిసొచ్చేదేమిటంటే, ఇక్కడి జీవితం, "పరుగెత్తి పాలు త్రాగడం" లాంటిదని. ఈ పరమ సత్యం ఇక్కడికి రాక ముందే చాలా మందికి తెలుస్తుంది. అంతమాత్రానికి ఎవరూ రావడం మానుకోరు. మన దేశంలో సాధించరానిదీ, సాధించలేనిదీ యిక్కడ ఏదో సాధించవచ్చునని అవకాశం వున్న వారందరూ అమెరికా వస్తూనే వున్నారు. ఏదైనా ఉన్నతిని సాధించదలచినప్పుడు కొన్ని సాధక బాధకాల్ని ఎదురుకోక తప్పదు. ఇక్కడ కూడా అంతేమరి. జీవితంలో ప్రశాంతత లోపిస్తుంది. ఉదయం నిద్ర లేచినది మొదలు అన్నీ వేగంగా జరగాలి. ఒక రకమైన యాంత్రిక జీవితానికి అలవాటు పడాలి. ఏదో సాధించామన్న తృప్తి మాట దేవుడెరుగు. ఏదో కోల్పోతున్నామన్న అసంతృప్తి ఒకమూల నుంచి పీడిస్తూనే వుంటుంది చాలా మందిలో. స్వదేశాన్ని, స్వస్థలాన్ని, విడిచి ఇంత దూరం వచ్చామనీ, తల్లిదండ్రులకీ, ఇంటికీ దూరమవుతున్నామనీ, కష్టసుఖాల్లో పాలు పంచుకోకుండా దూరంలో వుండిపోయామనీ మథన పడుతూంటారు. తమ యింట్లో ఏ తమ్ముడికో, చెల్లెలికో పెళ్ళవుతే వెళ్ళలేక పోయామని వాపోయే వారెందరో వున్నారు. తల్లికో, తండ్రికో సీరియస్‌గా వున్నా వెళ్ళి చూడలేక పోయామని బాధపడే వారున్నారు. దూరాభారం ఏవో అడ్డంకులు, బాధ్యతలు సమస్యలు మనుష్యులని కదలనివ్వవు.

ఈ దేశానికి వచ్చిన క్రొత్తల్లో అన్నీ తమాషాగా వుంటాయి. క్రమంగా మెల్లగా యిక్కడి వాతావరణానికీ, శీతలానికీ, మంచుకురవడానికీ అలవాటు పడుతారు. అలవాటు అనేదానికన్నా సర్దుకుపోతారు అంటే మంచిదేమో! ఇక్కడి ఆధునిక జీవనానికీ, యంత్రాలకీ ఆధునిక సౌకర్యాలకీ అలవాటు పడ్డాక, ఇక్కడే బాగుందన్న తీర్మానం చేసుకోక తప్పదు మరి!

దీపా! నా అభిరుచులు నీకు తెలుసుగా. జీవితంలో ప్రశాంతత ముఖ్యమైనదని ఆరోజుల్లో అనుకునేవాళ్ళము. జ్ఞాపకముంది కదూ. ఊరు చివరిగా మామిడి తోట, తోటమధ్యన చిన్న యిల్లు, చుట్టూ పచ్చని అందాల ప్రకృతి. ప్రకృతిని చూస్తూ పాఠాలు నేర్చుకోవాలని అనుకునేవాళ్ళం. గుర్తుందా? "LET NATURE BE OUR TEACHER" అని అనుకోలేదూ! దూరపు నీలి కొండల్ని, వాటి మీద వాలిన మేఘాలతో చూస్తూ గంటలకొద్దీ గడపాలనీ, ఉదయిస్తున్న సూర్యబింబాన్ని, ఎర్రని వెలుగులనీ చూడాలనీ, అస్తమిస్తున్న సూర్యుని అరుణిమను చూడాలని అనుకోలేదూ! పక్షుల కిలకిలా రావాలను వింటూ సెలయేటి ప్రక్కన కూర్చుని సాయంత్రాలు గడపాలని కలలు కనలేదూ? డాబా మీద వెన్నెల్లో పడుకొని పున్నమి నాటి చంద్రుని గమనాన్ని, దూది పింజల్లాగా తేలే మబ్బుల్ని చూడాలనీ, అమావాస్య నాటి రాత్రి చీకటిలో నల్లచీర ధరించిన ఆకాశాన్ని, చీరంతా చిక్కగా కుట్టిన చెమ్కీల్లా, తళుకు, తళుకుమని మెరిసే నక్షత్రాల్ని చూడాలని అనుకోలేదూ! వేసవి రోజుల్లో తెలతెలవారుతున్న సమయంలో, ఇంకా జగతి మేలుకొనక ముందే, చల్లని గాలిలో, మామిడితోటలో నడుస్తూ, కోయిలమ్మ కూతలు వింటూ, ఇన్ని మాధుర్యాలని ప్రకృతిలో యిమిడ్చిన ఆ భగవంతుడిని గురించి అంచనా వెయ్యాలని అనుకోలేదూ! వసంతంలో రకరకాల పక్షుల్నీ, రంగురంగుల పువ్వుల్నీ, పువ్వుల్ని పలకరిస్తున్న సీతాకోక చిలుకల్నీ, తుమ్మెదల్నీ విసుగూ విరామం అన్నది లేకుండా చూస్తూ గడపాలని మనం అనుకోలేదూ! పచ్చని శాలువ కట్టుకున్న భూదేవినీ, రంగురంగుల పువ్వుల్నీ, చెట్లనీ, సెలయేటినీ చూసినప్పుడు ఏమనిపించేదో నీకు జ్ఞాపకం వుందా? "సృష్టికర్త ఏ రంగుల్ని కలిపి ఏ కుంచెలతో ఈ అందాల్ని చిత్రీకరించాడో!" అనుకునేవాళ్ళం! దీపా! బ్రతుకులో ఊహించిన ప్రశాంతత ఊహల్లో తప్ప, నిజ జీవితంలో గగన కుసుమం అనిపిస్తుంది. ఏది ఏమైతేనేం, అత్యాధునికమైనదీ, ఐశ్వర్యవంతమైనదీ అయిన ఈ గొప్ప దేశంలో బ్రతుకుతున్నందుకు గర్వపడనా, లేక నా అభిరుచులూ, అభిమతాలు, ఊహాలోకంలోనే ఎక్కడో సుదూర తీరాలలో నిలిచిపోయినందుకు నిరాశ పడనా? నీ జవాబులో వ్రాయి. ఉంటాను మరి.... నీ "రాగ"

## MAHILA VIKAS SAMSTHA

Murty P. Bhavaraju

Mahila Vikas Samstha was registered in Visakhapatnam in 1985 with the main objective as socio-economic development of women from weaker sections of society (rural, tribal, urban slums). This society is directed by Prof. M. G. K. Menon, member of the Planning Commission, New Delhi, as President. Dr. Prabha Ramalingaswamy, Associate Professor, Jawaharlal Nehru University is the Secretary. She is in New York at present with her husband Dr. Ramalingaswamy who is a Special Advisor to UNICEF. The Board directing the society is all-India in character, but they first started the service in Visakhapatnam district.

Mahila Vikas Samstha is accomplishing the following primary activities:

- Teach and train women appropriate economic activities and technologies (eg. making pickles, weaving baskets, knitting, tailoring, making adda leaf plates and cups, making surgical gauze and bandage-- by hand or machine as necessary)
- Develop and implement health and literacy programs
- Service to the needy when natural calamities occur
- Conduct studies and publish articles to spread the experience and knowledge gained from the projects

The society received government grants in India. As in many voluntary organizations, grants help but they are not adequate to continue projects. For example, there is an immediate need for a vehicle and driver to deliver gauze produced by women to hospitals, and also to carry out their health activities. Funds are also needed for teachers and equipment for health and vocational training.

You may wish to know more about MVS's progress in helping women. Please contact Prabha Ramalingaswamy (212/949-8067) or me (201/334-4586) for further information. You may wish to participate in the society by visiting them in India or by contributions. Telugu Foundation of TANA has an account so that tax deductible contributions may be sent.

పనిపిల్ల :- అమ్మగోరూ! నేను పని మానుకుంటానండి!

ఇంటి యిల్లాలు :- ఏం జరిగిందనే అలా అంటావు?

పనిపిల్ల :- మీరు జపమాల అయ్యగోరికి యియ్యమన్నారు! అలాగే నేను యిచ్చాను. ఆయనకు నాపయి నమ్మకం లేవట్టుంది. అందులోని పూసలు లెక్కపెడుతున్నారమ్మా!



'ఈ జలమలో ఇట్టాటి కోక్కట్టుగో గల్నా..' అనుకుంది యాదమ్మ అతని చేతిలో మిగిలి వున్న ఆఖరి చీర చూస్తూ.

పది నిమిషాల క్రితం అక్కడికొచ్చాడా మనిషి పెద్ద జిప్ బాగ్ నిండా చీరలతో.

యాదమ్మ చూస్తుండగా కళ్ళ ముందే చిటికెలో ఎవరెవరో వచ్చి ఎగబడి కొనుక్కెళ్ళిపోయారన్నీ.

"ఏటి బుల్లా అట్టా సూత్తన్నావు.. కోక్కొనుక్కుంటావా?" అన్నాడతను యాదమ్మ యవ్వారం చూసి.

"కో...కా...నేనా..." యాదమ్మ నీళ్ళు నమిలింది. ఆ చీర నిజంగా కొనుక్కోవాలన్న కొండంత ఆశ ఆ కళ్ళలో మిలమిలలాడుతోంది. అంతా ఎగబడి ఎత్తుకెళ్ళారు. ఇదొక్కటి మిగిలిపోనాది. ఏటి సెప్పు ... కావాల్నా..." అతను రెట్టించాడు.

మెత్తమెత్తగా మడతలో ఇమడకుండా జారి జారిపోతోంది. నెమలి కంఠం రంగు, బారెడు వెడల్పు,బంగారు పూలంచు. సానా కరీదుంటది అనుకుంటూ అప్రయత్నంగా ముందుకు వచ్చి అపురూపంగా మునివేళ్ళతో తాకింది. ఆ మెత్తదనానికి యాదమ్మ మనసు పులకరించింది.

"ఎంతేటి?" అంది జంకుతూ. 'ఎంతైతే తనకేటి.. కొనగల్దా ఏవన్నా' అనుకుంటూ.

"ఎంతోనా.. వంద!"

"ఓలమ్మో! వంద రూపాయిలా?" యాదమ్మ గుండెల మీద చెయ్యేసుకుని గుడ్లు మిటకరించింది.

"లాటులో సవగ్గా వచ్చింది. అసలు అయిదొందలిచ్చినా రాదు" అన్నాడతను అదోలా నవ్వి.

'నిజవే.. కోక సూత్తంటేనే తెలుత్తాంది సానా కరీదుంటదని' యాదమ్మ కళ్ళలో ధగధగ మెరిసే ఆశ జారిపోయి నిరాశ సెగ కొట్టింది.

"వద్దులెయ్" అంటూ కదలబోయింది.

అతను పోనివ్వలేదు.

"పోనీ ఎంతగ్గావాలో సెప్పు. ఈ కోక నీ కెంత బాగుంటదో తెల్సా.. యాభై ఇయ్యి..ఇంద.."

"యాబయ్యే.. నాకాడ ఏడవి?" ప్రలోభాన్ని ప్రయత్నం మీద అరికట్టుకుంటూ అంది.

"సరేలే .. ఎంతో కొంతియ్యి.. ఆడకూతురివి ముచ్చటపడ్తన్నవు గంద!"

"ఎంతంటె అంత కిచ్చేత్తావేటి?" అతని మాటల్లోని నిజాయితీని శంకిస్తూ సంకోచంగా అంది. చూపులన్నీ కోక మీదే.

"అడిగి సూ(ద్రా)దూ.. కోకేటి.. నీలాటి ఆడపిల్ల అడగ్గాలేగాని ఏటన్నా ఇచ్చేచ్చు.." సరసంగా అన్నాడు.

యాదమ్మ ఉక్రోషపడుతూ పులుకు పులుకు చూసింది. మాట్లాడలేదు.

"బేరాలెందుగ్గానీ, పాతికిచ్చెయ్యి" యాదమ్మ ఉలిక్కిపడింది 'అంత గొప్ప కోక పాతికా' మనసు ఎగిరిపడింది. తన దగ్గర లేదు కాని వుంటే ఎంతైనా ఇచ్చేసి కొనేసుకున్ను! అంత సక్కగుంది! తనకాడ పాతిగ్గూడా లేదు గందా.. సీ.. పాడు బతుకు' యాదమ్మ నిరాశగా వెనుతిరిగింది.

"ఎంతుందేటి నీ కాడ!"

యాదమ్మ సిగ్గుపడుతూ చెప్పింది "పన్నెండ్రూపాలున్నాయి."

"సరే..ఇగో..కోక. పదిచ్చెయి" కోక చకచక కాగితం సంచిలో వుంచి యాదమ్మ చేతిలో పెట్టాడు.యాదమ్మ బిత్తరపోయింది. ఇంతింత కళ్ళతో చిత్రంగా చూసింది. 'నిజవే ...!'

"బేగియ్యి. నే పోవాల" హెచ్చరించాడు. యాదమ్మ పయిట కొంగు ముడి మునిపంట విప్పి పది రూపాయిల నోటు పది మడతలు పెట్టింది తీసి ఇచ్చింది. మరుక్షణం ఆ మనిషి మటుమాయమయ్యాడు. యాదమ్మ విస్తుపోయింది. అట్టే చూస్తూండిపోయింది. జరిగింది కల కాదు. వాస్తవమని చేతిలో మిగిలిన కాగితం పొట్లం చెప్తోంది. లోపల మెత్తగా, మృదువుగా కదులుతూ చీర.

యాదమ్మ గుడిసెకు షరుగెత్తుకొచ్చింది. రాగానే తడిక మూసి చీరంతా మడతలు విప్పి తాకి తాకి చూసింది. పమిట కొంగు అలవోకగా భుజాల మీదేసుకుని గోడకు వ్రేలాడుతున్న అద్దం ముక్కలో చూసుకుంది. ఆనందంతో తడబడిపోయింది.

*  *  *

"...ఏటే యాదమ్మా! ఇసేసం పెళ్ళికూతుర్లా వచ్చావే పన్లోకి" మేస్త్రీ నవ్వుతూ పలకరించాడు. మేస్త్రీయే కాదు, యాదమ్మని చూసినవాళ్ళంతా అదే ప్రశ్న వేశారు. పొడుగాటి వాల్జెడ, నిండుగా కారబ్బంతి పూల చెండు, పది రూపాయిలక్కొన్న పట్టుకోక వయ్యారంగా కట్టి స్పెషల్ గెటప్‌లో చీపురు, తట్టా పుచ్చుకుని పన్లోకి దిగింది యాదమ్మ. మిలమిల మెరిసిపోతున్న జరీ అంచులు కనపడేలా నడుంచుట్టూ కొంగు బిగించి, పొడవాటి చీపురు కర్ర అలవోకగా పుచ్చుకుని ఉదయమే నగర పారిశుధ్య కార్యక్రమాన్ని ప్రారంభించింది. రోడ్ మీద వెళ్ళేవాళ్ళు, వచ్చేవాళ్ళూ అందరూ తనని చూడడమే! అందరి కళ్ళూ తన మీదే..

"ఈ కోక నీ కెంచక్కగుందో ... లచ్చిందేవిలాగున్నావు..ఎంతకొన్నావేటి? పట్టుసీర నాగుంది" యాదమ్మ కొలీగ్ పాపమ్మ చీర నాణ్యతను పరిశీలిస్తూ అడిగింది. యాదమ్మ వట్టి అమాయకురాలు. అబద్ధాలు చెప్పడం, గొప్పలకు పోవడం చేతకాదు. జరిగింది చెప్పింది.

"ఆ ... ఎంతదురుట్టవే నీది.. అచ్చంగా జరీ పట్టుకోక..ఇక కట్టవాక.. దాసుకో పెళ్ళినాడు కట్టుకుందువు" అని సలహా ఇచ్చింది పాపమ్మ. దర్పంగా నవ్వి దర్బారు రోడ్ ఊడుస్తోంది యాదమ్మ. అప్పటికి సూరీడు బాగా పైకొచ్చాడు. పగటి ఎండలో నెమలి కంఠం పట్టుచీర 'నన్ను చూడు... నా అందం చూడ'ని మరీ మిడిసిపడిపోతోంది. చెత్తా చెదారం కసువూడ్చి రోడ్డువారగా మధ్య మధ్య కుప్పలు పోస్తోంది యాదమ్మ. వెనకే పాపమ్మ తట్టల్లో ఎత్తుకెళ్ళి మునిసిపాలిటీ ట్రాక్టర్‌లో పోస్తోంది.

అకస్మాత్తుగా పెద్ద చప్పుడుతో వెన్ను చురుక్కుమనేసరికి "ఓ లమ్మో!" అని కెవ్వుమంది యాదమ్మ. వెనగ్గా లాఠీ ఊపుతూ నుంచున్నాడు పోలీసాయన. యాదమ్మ పై ప్రాణాలు పైనే పోయాయి. యాదమ్మకి పోలీసులంటే చచ్చే భయం. అక్కడ ఎర్ర టోపీ కనిపిస్తే ఇక్కడ్నించి పరుగెడుతుంది. అట్టాటిది!

"యాడిదే.. నీకీ సీర!" గుడ్లురిమి గద్దించాడు కానిస్టేబిల్. బిక్కచచ్చిపోయింది యాదమ్మ. ఒళ్ళంతా చెమటలు కమ్మాయి. "కొనుక్కున్నానయ్యా!" అంది భయం భయంగా.

వికటంగా నవ్వాడు .. "కొనుక్కున్నావా? నాయార్ది పట్టుసీర కొన్నావంటే నువ్వు. పద పద" ముందు లాఠీతో రెండు తగల్నిచ్చి మరీ మాట్లాడుతున్నాడు. యాదమ్మ నసలు నోరు విప్పనివ్వడం లేదు.

లాఠీ వంటిని తాకినప్పుడల్లా కెవ్వున బాధతో అరుస్తూ, "నిజవయ్యా.. ఓ మడిసి పది రూపాయిల కమ్మిండు.. నమ్మండయ్యా" అని ఏడుస్తోంది యాదమ్మ. తన్నుకుంటూ పోలీసు స్టేషన్‌కి లాక్కెళ్ళాడు.

"ఎక్కడ కొన్నావు.. ఎవరి దగ్గర కొన్నావు?"

ఎంతకు కొందో చెప్పగలదు కాని.. అమ్మినవాడెవరో చెప్పలేకపోతోంది యాదమ్మ. తెలిసి చెప్పడం లేదని పోలీసుల అనుమానం. ఈ మధ్య చెలరేగిన అల్లర్లలో దుకాణాలు ధ్వంసం చేశారు, లూటీ చేశారు, దోచుకున్నారు, దగ్ధం చేశారు. అల్లర్లు కాస్త సర్దుమణిగాయి. దోషుల్ని, దుండగుల్ని పట్టి ఇక ప్రజలు అన్యాయంగా పోగొట్టుకున్న ఆస్తులను, వస్తువులను వసూలు చేసి మళ్ళీ వారికందజేసే కార్యక్రమం చేపట్టింది ప్రభుత్వం. బావుల్లోనూ, చెరువుల్లోనూ పూడ్చిపెట్టిన వస్తువుల్ని బయటకు తీస్తున్నారు. యాదమ్మ కట్టిన చీర కొల్లగొట్టబడిన ఒక పెద్ద షోరూం దని తెలిసింది. యాదమ్మ నుంచి నిజం రాబట్టాలని ఎంతో ప్రయత్నించారు. తిట్టారు, కొట్టారు, కూడూ-నీరూ ఇవ్వ కుండా రెండ్రోజులు లాకప్‌లో పడేసి చితకబాదారు. చివరికి వంటి మీద చీర ఊడలాక్కుని బయటకు తోశారు.

చిరిగిన లంగా, జాకెట్‌తో గుడిసెకొచ్చిపడింది యాదమ్మ వెక్కెక్కిపడుతూ. లాఠీ పోటులతో ఒళ్ళంతా కుళ్ళబొడిచినందుకు కాదు, కొనుక్కున్న చీర లాక్కున్నందుకూ కాదు. 'ఆడెవడో తనకు తెల్దంటే నమ్మరు. దొంగను సేసిర్ను' అని కుమిలిపోతోంది, ఉన్నంతలో నిజాయితీగా, పరువుగా బతు కీడుస్తున్న ఆడకూతురు.

*

యర్రమిల్లి విజయలక్ష్మి,
బందావారి మేట,
బందావారి వీథి,
చీరాల - 523 156.

కథ్య కథ

## సంతాపం :

మన తెలుగు కళా సమితి అభిమాని, సమితి సభ్యుడు అయిన **శ్రీ చెరుకూరి విజయ మోహన్**, మే 20, 1989 వ తేదీన హఠాత్తుగా నిద్రలోనే మరణించాడని తెలుపుటకు విచారిస్తున్నాం. మార్చి 20, 1940 లో మద్రాసులో జననమందిన విజయ మోహన్ ఫార్మసీ విద్యను పూర్తి చేసి మార్చి 1973 లో అమెరికాకు వచ్చారు. సాంఘిక, సాంస్కృతిక కార్యక్రమములలో విరివిగా పాల్గొంటూ మన సమితిలో 15 మంది సభ్యులను కూడా చేర్పించారు. 1979 లో లివర్‌కు సంబంధమయిన రుగ్మత అతి తీవ్రమై వైద్య నిపుణులు కేవలం మూడు నెలలు మాత్రమే జీవించగలడన్నారు. అయితే కేవలం మొండిధైర్యాల్ జీవించాలనే పట్టుదలతో ఎన్నో సంవత్సరాలు ఈ రుగ్మతను ఎదుర్కొని, కడకు తన శరీరావశేషాలను మెడికల్ రీసెర్చ్‌కై వాడాలని విల్లు కూడా రాశారు. అయితే దారుణమైన ఈ జబ్బునుండి రక్షణ పొందలేకపోయాడు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ తె.క.స వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలుపుచున్నది.

---

సుప్రసిద్ధ సినీ నేపథ్య గాయకుడు **ఏ.యం. రాజా** ఏప్రెల్ నెలలో రైలు పెట్టె ఎక్కుతూ, జారి, రైలు క్రిందపడి, ప్రమాదవశాత్తు మరణించారని తెలుపుటకు విచారిస్తున్నాం. ఆయన (ఆరుద్ర రచన) పాడిన "పాడు జీవితమూ, యవ్వనమూ -- మూడు నాళ్ళ ముచ్చటనోయీ" (ప్రేమలేఖలు) ఎప్పుడూ జ్ఞప్తికి వస్తుంది - - - - - - - - శ్రీ.ర.

---


CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

**NEETHA CORALS**
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372

* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

---

**BOJEDLA & COMPANY**
PUBLIC ACCOUNTANT

Corporate Taxes — Partnership Taxes
Individual Taxes — Investment Analysis

AND

Tax Planning

CALL FOR AN APPOINTMENT

(914) 963-5280 (Between 9 AM - 3 PM)
(914) 968-9482 (Between 7 PM - 12 AM)

"SERVICE OFFERED AT OUR BEST"

---

R.K VIDEO DUB
PAL • NTSC • SECAM

**PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:**
**DIGITAL SYSTEM**
**PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")**

ASK FOR BELANI
**R.K. VIDEO DUB, INC.**
60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377
(718) 639-2881 • (1-800) 851-8514

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.


DIGITAL COMPUTERIZED MACHINE

ASK FOR LILU **SAM AND RAJ (718) 803-1013**
**WE DO VIDEO COVERAGE OF WEDDINGS**
**$35 — 1/2 Hour (min. 3 Hrs.)**

***SPECIAL OFFER***
**GET $5 OFF**
**Regular Price of $39.95 per tape up to 3 hours WITH THIS COUPON**
(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)
**EXTRA COPY $15 ONLY**

**MATRIMONIALS :: Correspondence invited :**

M301.For well educated **Naidu** gentleman, 28 yrs, 5'7"tall, working in US; from educated naidu girls, PR/CT of US. Call Mr.Swamy at 718-358-2033.

M302. For a well qualified Brahmin gentleman,27 yrs 5'6"tall,MS(CS) employed in USA; From well educated Brahmin girls. Call Mr. Sastry at (214)517-6400.

M303.For a Viswa-brahmin gentleman,34 yrs,5'9"tall PhD, working in India; From US resident/citizen Telugu girls. Call Mr.Eshwar at (516)358-7842.

M304. For a well educated Brahmin gentleman,25 yrs 5'9"tall, Working in US; From US resident/citizen **Brahmin girls.** Call **Mr.Murthy** at (718)358-2033.

M305.For a highly educated **Brahmin gentleman**,32 yrs 5'8"tall, residing in US; From US **resident/citizen** Brahmin girls.Call Mr.K.S.Murthy at (801)328-1511.

M306.For a Viswa-Brahmin gentleman,31 yrs,6'1"tall, US ctzn, doing fellowship in Cardiology; From good looking medical graduate (telugu) girls; write to P.O.Box 1082, N.Massapequa, N.Y. 11758.

M307.For Well educated Brahmin gentleman, 33 yrs, 5'4"tall, residing in US; from educated Brahmin girls, GC/CT of US. Call Dr.Vuppala (201)536-2161.

M308.Brother looking for alliances from immgr/ctzn girls for 25 yr handsome physician doing residency in warangal. Please call (201)769-8579

M309.For 25 yr madhwa Brahmin boy,5'4", BS(EE),MBA, well employed US ctzn; from well qualified girls in US. Write to IIDI, PO Box 598 Bardonia, N.Y.10954

M310.For a Brahmin gentleman,29 yrs, 5'5"tall,MBBS, working in India; From educated Brahmin US im/ctzn girls. Please call Mr. Raju at (713)493-9054.

M411.For a **Vysya** gentleman, 26 yrs, 5'4"tall, MBBS, In India; From US immigrant/citizen girls. Please call Mr. Murthy at (216)779-4963.

M412.For a Brahmin gentleman,27 yrs, 5'10"tall, MD, In India; From Brahmin US immigrant/citizen girls. Please call Mrs. Lalitha at 508-681-0757.

M413. For a Brahmin gentleman, 32 yrs; From Brahmin girls. Wr. to 34 Woodmere Rd, Framingham, MA 01701.

M414.For a Brahmin gentleman,30 yrs, 5'4"tall, M.S, Doing PhD(Phcy),Well settled; From educated Brahmin girls. Please call Mr. Rao at (914)368-0897.

M415. For a **Non-Brahmin** Mechanical Engg. gentleman, 38 yrs; From Widows/divorcees. Please write to address given below. (MPNSJ).

**Matrimonial enquiries & information may be sent to: TFAS - MS, P.O.Box 775, Basking Ridge, NJ 07920.**

PLEASE NOTE THAT **NEITHER** TFAS, TELUGU JYOTHI NOR ANY OF IT'S MEMBERS ARE RESPONSIBLE FOR ANY CONSEQUENCES RESULTING OUT OF THIS COLUMN.

M416. For a handsome Telugu Brahmin medical professional,27yrs,5'7" doing MS in Orthopaedics in India from US Citizen/PR girls. Write to address below.

M417. For a Medico Hindu Yadav, 26 yrs. 5'10" working in India. From US Citizen/PR girls. Caste no bar. Write to address below.

F301.Parents seek alliance for graduate working immigrant kamma girl,fair & attractive,24 yrs,5'3", From educated men in USA. Wr to addr below.(FDNVY)

F302.For a Telugu(vyd) Brahmin girl, Double MA in Journalism & Linguistics.30 years,5'3" tall, only child. From Telugu Brahmin professional men under 35 yrs old. Contact girl's uncle at (201)767-6225.

F308.For a MBBS Brahmin girl, 24 yrs, 5'1", doing residency in New Delhi from respectable family;From Medico Brahmin boys. Please call (313)981-0107.

F309.Brother looking for professional,handsome boys for good looking well educated 24 and 21 year US/PR Reddy girls, sys.analyst jobs. Call (203)658-2373.

F310.For a well educated Brahmin girl, 26 years, 5' tall; MS,In India; From well qualified Brahmin gentlemen in US.Call Mr.Chandrasekhar (516)624-8393

F311.For a well educated Brahmin girl, 25 years, 5'3" tall; MS(CS); From well qualified Brahmin gentlemen US PR/CT. Call Mrs.Usha (919)848-9641

F312.For a Telugu niyogi girl of 25 yrs, 5'6"tall finished MBBS in 1986, presently working in Hyd'bad From Brahmin professionals. Wr to adr below.(FRGNJ)

F313.For a Brahmin girl, MS(Life Sc), M.Phil(MBio). 24 yrs,5'6" tall, residing in India; **AND**
**F314.**For a Brahmin girl, MS(genetics),24 yrs, 5'2", residing in India; From well settled/qualified Brahmin gentlemen.; Write to Mr.Ramana K. Rao, Plot No 16, Laxminagar, Sec'bad-500003, AP, India.

F315.Slim attractive educated issueless vegetarian widow, 36 yrs, invites corresp. with photogr. from S.Indian professionals. Wr to adr below.(FJNOH)

F316.Parents invite correspondence from kannada or Telugu speaking brahmin mastch for a beautiful 23yr 5'4" tall graduate student,US citizen;From medical graduates. Write to address given below. (FSNDY).

F317.For a well educated Brahmin girl, 22 yrs, 5'6" residing in US; From well qualified Brahmin men in US. Please call Mr. Murthy at (412)341-2087.

F418.For bright attractive young looking lady,34yrs US imgrnt, innocently divorced within days; From brahmin prof'nals below 40; Call (201)539-6504.

F419.For Andhra Vysya girl, 27 yrs, fair looking, M.Tech(EE), working in India; from US imigrnt/ctzn gentlemen. Please call Mrs.Murthy (216)779-4963.



హిరణ్యాక్షుడు, హిరణ్య కశిపుడు ఇద్దరూ అన్నదమ్ములు. వాళ్ళిద్దరికీ ఓ గారాల చెల్లెలుంది. ఆ అమ్మాయి పేరు సింహిక. హిరణ్యాక్షుడు బ్రహ్మను అర్చించి ఆయనను ప్రసన్నం చేసుకుని అనేక వరాలు పొందాడు. ఆ గర్వంతో అందర్నీ తూలనాడుతూ, ధిక్కరిస్తూ, అన్నీ నాశనంచేస్తూ భరించరానివాడుగా తయారయ్యాడు. ఒకసారి భూమిని మొత్తం చుట్ట చుట్టి సముద్రంలోకి విసిరేశాడు. అది చూసి మహా విష్ణువుకు తీవ్రంగా కోపం వచ్చింది. వెంటనే వరాహ రూపం తాల్చి హిరణ్యాక్షుడ్ని హతమార్చి సాగరం లోంచి భూమిని వెలికితీసి దానికి స్వస్వరూపం కల్పించాడు.

అన్నను చంపినందుకు హిరణ్యకశిపుడు శ్రీ మహా విష్ణువుమీద పగ పెంచుకున్నాడు. మధ్వరిపై కక్ష సాధించేందుకు అడవులకు వెళ్ళి బ్రహ్మదేవుని ధ్యానిస్తూ తపస్సు చేయసాగాడు.

హిరణ్యకశిపుడు అడవులకు వెళ్ళడం అదనుగా దేవతలు రాక్షసులతో తలపడ్డారు. అరాచకంతో అలమటిస్తున్నప్పటికీ అసురులే ఆ యుద్ధంలో విజయం పొందారు. తన దేవసేనతో పారిపోతూ ఇంద్రుడు గర్భవతిగా వున్న హిరణ్యకశిపుడి భార్యను బలాత్కారంగా తీసుకువెళ్ళాడు. ఆ అబల ఆర్త నాదాలు విన్న నారద మహర్షి ఇంద్రునికి నచ్చజెప్పి ఆమెను రక్షించాడు.

# ధర్మ నిర్ణయం

తరువాత ఆమె కొన్నాళ్ళు నారద మహర్షి ఆశ్రమంలోనే తలదాచుకున్నది. ఆమె గర్భంలో వున్న పిల్లవాడికి నారద మహర్షి ప్రతినిత్యం వేదాలు, ఉపనిషత్తులు ఆమూలాగ్రంగా బోధించాడు. శీలము, సత్ప్రవర్తన, ఆధ్యాత్మిక విలువల గురించి బోధ చేశాడు. ఆ తరువాత కొంత కాలానికి ఆమె చక్కని పిల్లవాడ్ని ప్రసవించింది. ఆ పిల్లవాడి పేరే ప్రహ్లాదుడు.

తపస్సుతో బ్రహ్మనుంచి వరాలు పొంది వచ్చిన హిరణ్యకశిపుడికి మహర్షి అతని భార్యను, పిల్లవాడ్నీ అప్పగించాడు.

ప్రహ్లాదుడు నారదుడి ఉపదేశ ప్రభావం వల్ల దైవభక్తి సంపన్నుడయ్యాడు. లిప్తపాటు ఏమరక శ్రీ మహావిష్ణు నామజపం చేసేవాడు. అందుకు కోపగించిన హిరణ్యకశిపుడు తానే సమస్త లోకాలకు అధిపతినని, నారాయణ నామం జపించరాదని, తననే ఆరాధించాలనీ ఆజ్ఞాపించాడు. పితృభక్తి వున్నప్పటికీ ప్రహ్లాదుడు జగత్పిత ఆది విష్ణువు అన్న తన విశ్వాసాన్ని మార్చుకోలేదు. తండ్రి ఆజ్ఞమేరకు రాజగురువులు వుపదేశించబోయినా తలవొగ్గలేదు. కనిపించే ఈ సృష్టికి మూలం మహావిష్ణువు అని, అతను సర్వవ్యాపి అని త్రికరణశుద్ధిగా నమ్మాడు. ఫలితంగా తండ్రి చేతిలో అనేక బాధలకు, హింసలకు గురయ్యాడు. చివరికి ప్రహ్లాదుని కాపాడేందుకు హరి ఉగ్రనరసింహ మూర్తియై హిరణ్య కశిపుని సంహరించాడు.

తండ్రి తరువాత రాజయిన ప్రహ్లాదుడు ధర్మనిరతితో పరిపాలించసాగాడు. అతనికి విరోచన, కుంభ, నికుంభ అని ముగ్గురు కొడుకులు కలిగారు. పెద్దవాడు విరోచనుడుకి కూడా దైవమంటే ప్రీతి.

విరోచనుడూ, అంగీరసుడనే విప్రుని కొడుకు సుధన్వుడూ మిత్రులు. వాళ్ళిద్దరూ 'కేసిని' అనే అమ్మాయిని ప్రేమించారు. అసురుడు భూసురుడి కంటే గొప్పవాడనీ, శక్తి సంపన్నుడనీ, అందుకని 'కేసిని' తనకే చెందుతుందనీ విరోచనుడు యోచించాడు. విప్రుడు అందరికంటే ఉత్తముడనీ, అన్నీ తెలిసిన ప్రాజ్ఞుడనీ, అందువల్ల ఆ పిల్ల తనకే భార్యకావాలనీ సుధన్వుడు పట్టుబట్టాడు. అలా ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగింది. ఒకరినొకరు ప్రాణాలు తీసుకునేంతవరకూ వెళ్ళారు. చివరికి న్యాయం చెప్పమని ప్రహ్లాదుడ్ని అర్థించారు.

''అయ్యా! నీవు ధర్మాధర్మాలు బాగా తెలిసిన వాడవు. నీ కొడుకు ఎక్కువ గుణవంతుడో, నేను ఎక్కువ గుణవంతుడనో, కేసిని వరించదగిన యోగ్యుడు ఎవరో పక్షపాతం విడిచి చెప్పు. ధర్మం తప్పావంటే మాత్రం ఇంద్రుని వజ్రాయుధం నీ తలను ఖండిస్తుంది'' అని సుధన్వుడు ప్రహ్లాదుణ్ణి అడిగాడు.

ప్రహ్లాదుడు ఆ వివాద వృత్తాంతమంతా కశ్యప మహామునికి విన్నవించాడు. ''ప్రహ్లాదా! సాక్షియైనవాడు, ధర్మదర్శియైనవాడూ ధర్మ మార్గాన్ని తప్పి చరించ కూడదు. అధర్మం మరుగున ధర్మం ఒణిగి వున్నప్పుడు న్యాయాన్ని అర్థిస్తూ ఎవరైనా సభకు వస్తే దానిని ఉపేక్షించిన సభ్యులు పాపాన్ని అనుభవిస్తారు. తమ కళ్ళెదురుగా జరుగుతున్న అధర్మాన్ని ఆపకపోతే ఆ అధర్మంలో ఒక భాగం సభ్యులకు, ఒక భాగం భూపతికి, తక్కిన భాగం ఆ అధర్మం చేసినవాడికీ చెందుతుంది. సభ్యులు సరిగా తీర్పు చెబితే ఆ అధర్మం యావత్తూ చేసిన వాడికే చెందుతుంది. కనుక సమగ్రంగా, సూక్ష్మంగా విచారించి న్యాయం చెప్పు'' అని కశ్యపుడు ప్రహ్లాదుడికి ఉపదేశం చేశాడు.

ప్రహ్లాదుడు ధర్మమతియై విచారించి తన కొడుకు కంటే సుధన్వుడే సుగుణ వంతుడని తేల్చి చెప్పాడు. పుత్రప్రేమ కూడా విడిచిపెట్టి ధర్మం చెప్పిన ప్రహ్లాదుణ్ణి అభినందించి సుధన్వుడు కేశినిని చేపట్టి వెళ్ళిపోయాడు.

# పౌండ్రకుని గర్వభంగం

కాశీ దేశాన్ని పౌండ్రకుడు అనే రాజుగారు పరిపాలిస్తుండే వారు. ఆయన ఉట్టి గర్విష్టి. దానికి తోడు, రాజుగారి ప్రాపకం సంపాదించుకునేందుకు ఆయన అనుచరులు కొందరు ''నువ్వు వాసుదేవుడవు. నువ్వీ ప్రపంచాన్ని ఉద్ధరించటానికి అవతరించావు. నువ్వు లేక ఈ సృష్టి లేదు'' అని పదే పదే పొగడుతుండే వారు.

పిచ్చి మారాజు పౌండ్రకుడు అదంతా నిజమే అనుకుని పొంగి పోతుండేవాడు. రాను రాను తనే వాసుదేవుడన్న అభిప్రాయం ఆయనలో బలపడి పోయింది. ఒకసారి ఒక దూతను పిలిచి ''నేను పృథ్వీపతిని. సకల చరాచర జీవకోటిని రక్షించే ఉద్దేశం తోనే నేను అవతరించాను. నేను కరుణించే దేవుణ్ణి. అందుకనే నన్ను అందరూ వాసుదేవుడని పిలుస్తున్నారు. కాని, రేపల్లెలో ఒక గొల్ల పిల్లవాడు నా పేరు పెట్టుకుని, నా చిహ్నాలను ధరించి నన్ను అనుకరిస్తూ ప్రజలను మోసం చేస్తున్నట్టు తెలుస్తోంది.

''అది నాకు చాలా అవమానకరంగా వుంది. అతను యిప్పటికైనా తన తప్పు తెలుసుకుని పేరు మార్చుకుని నా చిహ్నమైన శంఖ చక్రాలను విడిచిపెట్టి నన్ను ఆశ్రయించటం మంచిది. అతను మనం చెప్పినట్టు చేస్తే అతడ్ని క్షమించడానికి నేను సిద్ధంగా వున్నాను. లేదా అతను నాతో పంతానికే దిగితే నేను అతనితో యుద్ధం చేయటం అతణ్ణి కాలరాయటం తథ్యం. నువ్వు వెళ్ళి ఆ యాదవ డింభకుడ్ని కలుసుకుని నా



ఆజ్ఞ అతనికి చెప్పు'' అన్నాడు.

ప్రభువు ఆజ్ఞ మేరకు దూత ద్వారావతికి వెళ్ళాడు. నందయశోదలు, ఇతర యాదవ ప్రముఖులతో కొలువు తీరి వున్న శ్రీ కృష్ణుడి దగ్గరకు వెళ్ళి మంచి చెడ్డలు ఆలోచించకుండా అందరి సముఖానా పౌండ్రక మహారాజు ప్రేలమన్నట్టు ప్రేలాడు. పౌండ్రకుని గర్వోక్తులు విన్న శ్రీకృష్ణుడు అవలోకగా ''మీ ప్రభువుల వారినియుద్ధానికి సిద్ధంగావుండమను. ఎవరు ఎవరిని శరణు వేడుతారో అప్పుడు తెలుస్తుంది నీకు'' అన్నాడు.

ఆ వెంటనే దూత తన దేశానికి తిరిగి వెళ్ళి పౌండ్రకునికి జరిగిన కథంతా చెప్పాడు. పౌండ్రకుడు ఉగ్రుడయ్యాడు.

యుద్ధానికి సిద్ధమయ్యాడు.

శ్రీకృష్ణుడు రణోత్సాహంతో కాశీ నగరం చేరుకున్నాడు. పౌండ్రకుడు రెండు అక్షౌహిణుల బలంతో కృష్ణుడి మీదకు వెళ్లాడు. కృత్రిమ శంఖ చక్ర గదా ఖడ్గ శార్ఙ్గాదులతోనూ, శ్రీ వత్సంతోనూ, కౌస్తుభ మణితోనూ, వనమాలికతోనూ, గరుడ ధ్వజమెత్తిన రథం మీద తన మీదికి వస్తున్న పీతాంబర ధారి పౌండ్రకుణ్ణి చూసి మోహన వంశి పకపక నవ్వుకున్నాడు.

పౌండ్రకుడు అచ్యుతుని మీద రకరకాల ఆయుధాలు ప్రయోగించాడు.

కోపంతో కంపించిన గోవిందుడు పాంచజన్యం పూరించాడు. దివ్యాస్త్రాలు సంధించాడు. రణరంగాన్ని క్షణాల మీద నెత్తుటి మయం చేశాడు. ఆ తరువాత నల్లనయ్య ప్రయోగించిన చక్రాయుధం వెలుగులు విరజిమ్ముతూ దూసుకు వెళ్ళి పౌండ్రకుని తలను నరికింది.

పౌండ్రక వాసుదేవుడు నేలకూలాడు.

మాత్సర్యంతోనైనా నిత్యం శ్రీకృష్ణుని చిహ్నాలు ధరించి అనుక్షణం ఆయనను స్మరించుకుంటూ వుండడం వల్ల పౌండ్రకుడికి ముక్తి లభించింది.

తండ్రిని సంహరించిన శ్రీకృష్ణుని మీద పగ తీర్చుకునేందుకు పౌండ్రక వాసుదేవుని కుమారుడు సుదక్షిణుడు మహేశ్వరుడ్ని ఆరాధించాడు. ఆ తరువాత అగ్నిదేవుడ్ని ఉపాసించి, అతిభీకరంగా వుండే ఒక కృత్యను కల్పించి ద్వారావతి పైకి పంపాడు.

అది గ్రహించి శ్రీకృష్ణుడు చక్రాయుధాన్ని వదిలాడు. ఆ చక్రాయుధం కాంతులు విమ్ముకుంటూ, నిప్పులు కక్కుతూ వెళ్లి కృత్యతో తలపడింది. కృత్య నిర్వీర్యమైంది. ఆ వెంటనే అది వారణాసికి పోయి తనను సృజించిన సుదక్షిణుణ్ణి మింగేసింది. ఆ కృత్యను తరుముకుంటూ వెళ్ళిన సుదర్శన చక్రం కూడా కాశీ నగరంలోకి ప్రవేశించి నగరాన్నంతా భస్మం చేసింది.

— ప్రయాగ రామకృష్ణ

# మళ్ళీ అమరావతి కథలు

## సత్యం శంకరమంచి

"ఎవరా పోయేది...?" మొదటి ప్రాకారంలో గాలిగోపురం పక్క నుంచి ఓ ముసలి గొంతు వినిపించేది.

"నేనేనండయ్యా" తోటకూర అమ్ముకోడానికొచ్చిన అబ్బాయి సమాధానం చెప్పేవాడు.

"ఇటురా! నాయనా!" అని సూరయ్యస్వాములవారు పిలిచి "బుట్ట దింపుకో" అనేవారు. బుట్ట దింపుకున్న తర్వాత "మీది కునికినపాడేనా?" అని పరామర్శించగా, "మరేనండి! ఇప్పుడే రేవు దాటివచ్చానండి" అని అతను బదులుచెప్పగా సూరయ్యస్వాములవారు అతన్నిసూటిగా చూస్తూ "స్వామివారికి ఇవ్వాళ తోటకూర తినాలనుంది. నాలుగు కట్టలిచ్చుకో" అనేవారు.

అతను ఇక తప్పదన్నట్టు నాలుగు కట్టలిస్తుంటే "మరో రెండు కట్టలిచ్చుకో... బేరం బావుంటుంది" అనేవారు. మరో రెండు కట్టలిచ్చుకుని అతను నీరసంగా బుట్ట తలకెత్తుకు వెళ్తుంటే "నారాయణ! నారాయణ" అని ఆశీర్వదించేవారు.

గుళ్ళోకి వెళ్ళేవాళ్ళు, వచ్చేవాళ్ళు మొదటి ప్రాకారంలోంచి పోవలసిందే. అలా వచ్చిపోయే వాళ్ళెవరూ సూరయ్యస్వాములవారి పిలుపు తప్పించుకోలేరు. చిల్లర కొట్టు సుబ్బయ్య గుళ్ళోనుంచి తిరిగి వెళ్తున్నాడు.




"ఎవరా పోయేది...?" స్వాములవారి పిలుపు.

సుబ్బయ్య గుండె గతుక్కుమంది. ఇక తప్పదని వెళ్ళి నమస్కారం చేసి కూర్చున్నాడు.

"వ్యాపారం బాగా సాగుతోందా? పిల్లలు బావున్నారా?" అంటూ కుశల ప్రశ్నలు వేసి స్వాములవారు అసలు సంగతి బయటపెట్టారు. "స్వామివారికి ఇవాళ గారెలు తినాలని ఉందోయ్!"

సుబ్బయ్య గుండెల్లో రాయి పడింది. "ద...ద... దానికేముంది" అన్నాడు.

సూరయ్యస్వాములవారు ఆనందపడిపోయి "నాకు తెలుసు... సర్వసంగపరిత్యాగులం, మా కోరిక తీర్చడానికి నువ్వు వెనకాముందూ ఆడ్తావా? ఓ మానెడు మినప్పప్పు, వీశెడు నూనె, మిగిలిన సంబారాలు ఇంటికి పంపించు... ఆ ...అల్లం, పచ్చిమిర్చి, కొత్తిమెర కూడా పంపు... ఆ కాస్త పుణ్యం మళ్ళీ ఇంకొకళ్ళకెందుకు దక్కాలి..." అన్నారు. సుబ్బయ్య గొంతులో తడ ఆరిపోయింది. కూర్చుంటే ఇంకా ఏమి మీదపడ్తాయోనని లేచి నంగి నంగిగా అన్నాడు.

"అయ్యా... తమరు ఒక్కరే గదా! గారెలకు మానెడు పప్పు..."

సూరయ్యస్వాములవారు నవ్వుతూ ఠక్కున సమాధానం చెప్పాడు- "పిచ్చివాడా... అంతా నా ఒక్కడికేనా? స్వామివారి ప్రసాదం నలుగురూ నాలుగు ముక్కలు తింటే నీకు మరింత పుణ్యం కదుటయ్యా!"

సుబ్బయ్య మారుమాట్లాడకుండా లేచి వెళ్ళిపోయాడు.

సూరయ్యగారు సన్యాసాశ్రమం స్వీకరించిన ఉదంతం, దానిక్కారణాలు చాలా కొద్దిమందికి తెలుసు. దావాల్లో వున్న పొలం కాస్తా పోయింది. ఎదిగొచ్చిన కొడుకు జులాయిగా తిరగడం తప్ప సంపాదన లేదు. పైగా వాడికి పెళ్ళి కూడా చేశాడు. దాని ఫలితంగా ముగ్గురు పిల్లలు, ఇంట్లో పక్కవాటా అద్దెకిస్తే వచ్చే అద్దె డబ్బు పిల్లల చద్దన్నాలకి సరిపోవడంలేదు. ఎక్కడా పైసా అప్పు పుట్టటంలేదు. సూరయ్య కనిపిస్తే అప్పు అడుగుతాడేమోనని జనం తప్పుకు తిరుగుతున్నారు. మూడు రోజులయింది పొయ్యిలో పిల్లి లేచి. ఊరు తిరిగాడు, వాడ తిరిగాడు- ఎక్కడా డబ్బు పుట్టలేదు. పిల్లలు ఆకలికి గొల్లుమంటున్నారు. పెళ్ళాం, కోడలు కూడా తోటకూర కాడల్లా వాలి చెంగులు పరుచుకు పడుకున్నారు. సంసారాన్ని చూశాడు. విరక్తి కలిగింది, ఛీ అనుకున్నాడు. ఠక్కున వెళ్ళి సన్యాసాశ్రమం స్వీకరించాడు. కాషాయం కట్టి కమండలం ధరించగానే ఊరు ఊరంతా వచ్చి ప్రణామం చేశారు. పాదోదకం నెత్తిన చల్లుకున్నారు. గాలిగోపురం పక్కగది ఖాళీ చేయించి స్వాములవారి కిచ్చారు. ఆ నాటి నుంచీ సూరయ్యగారికిగాని, సూరయ్య గారి కుటుంబానికి గానీ చీకూ చింతా లేదు. దివ్యంగా కాలం గడచిపోతోంది.

సూరయ్యగారు భిక్షకు పిలిపించుకునే విధం చాలా హుందాగా వుండేది.

సుబ్బరామయ్య కనిపించాడనుకోండి. ఇలా జరిగేది సంభాషణ-

"ఎవరా పోయేది? సుబ్బరామయ్యేనా?"

"నేనే స్వామీ, పిల్చారా?"

"కూర్చో, పంటలు బాగా పండుతున్నాయా? పెద్దమ్మాయి కాపరానికెళ్ళిందా?"

"మీ దయవల్ల అంతా సక్రమంగానే జరిగిపోతోంది..."

"నారాయణ! నారాయణ! సుబ్బరామయ్యా! స్వామివార్ని భిక్షకు పిలిచి మూణ్ణెల్లు దాటినట్టుందే?"

"తమ సెలవయితే..."

"ఆహ్వానించకుండా స్వామివారు భిక్షకొచ్చి అనుగ్రహిస్తారటయ్యా!"

"తమరి దయ అయితే ఈ రోజే భిక్షకు దయ చేయండి."

"అలా అన్నావు బావుంది. పెద్దగా ఏర్పాట్లు ఏమీ చెయ్యకు. రెండు కూరలు, రెండు పచ్చళ్ళు చాలు. నేతి తిరగమోతలు మర్చిపోబోకు. గారెలు ఎలాగూ వండిస్తావు; తీపి పిండివంట విషయంలో పాలపూరీలు చేయించు. దంతసిరి తగ్గిపోయింది."

"అలాగే."

"పన్నెండో గంటకల్లా వచ్చేయి. ఆలస్యమైతే వుండలేను- రాత్రి ఫలహారం సంగతి ఆనక చెప్తా."

ఇలాగే నిత్యమూ తనకి భిక్ష ఏర్పాట్లు చేసుకుంటూ, కనిపించిన వాళ్ళందరిచేతా ఇంటి ఏర్పాట్లు చేయించేవారు సూరయ్యస్వాములవారు. ఒకరోజు సీతారామయ్య గారింట్లో భిక్ష కుదిరింది. పన్నెండై నెత్తి మాడుతున్నా సీతారామయ్య పిలుపుకు రాలేదు. కడుపులో ఆకలి మెలితిరిగిపోతోంది. ఒంటిగంట వేళ సీతారాయమ్య వచ్చి చెప్పాడు- "స్వామీ! మా ఇంట్లో అశుచి వచ్చింది. ఇవ్వాల్టికి భిక్ష కుదరదు" అని. స్వాములవారి నెత్తిన పిడుగు పడ్డట్టయింది. ఆ మించిపోయిన వేళ ఎవరింటికి వెళ్తాడు?

నీరసంగా పావుకోళ్ళు వేసుకుని సరాసరి ఇంటికొచ్చాడు. ఇంట్లో అంతా భోజనాలు చేసి తాంబూలాలు నములుతూ పడుకుని వున్నారు. "భిక్ష ఎక్కడా కుదరలేదు- ఇంట్లోనే" అన్నాడు సూరయ్యస్వాములవారు.

"సరి సరి! గిన్నెలు కడిగేసుకుని మేం పడుకుంటే ఇప్పుడేం భిక్ష" అంది కోడలు.

కొడుకు విని కూడా అటు తిరిగి పడుకున్నాడు.

భార్య వినీ విననట్టు పడుకుని పీటమీంచి తల ఎత్తలేదు. స్వాములవారికి కడుపులో మంటలు, గుండెల్లో మంటలు- సిగ్గు విడిచి భార్యతో చెప్పాడు. "ఇవ్వాళ భిక్ష దొరకలేదే! ఓ ముద్ద పెట్టవే?"

భార్య లేచి కూర్చుని అంది-"నాకసలే నడుం నొప్పి. నేనెక్కడ వంట చేస్తాను. ఏవే, ఓ గ్లాసు మజ్జిగ వుంటే ఇవ్వు. ఈ పూటకి సరిపెట్టుకుంటారు" అని కోడలికి చెప్పింది.

సూరయ్యగారి కింద భూమి కదిలిపోయింది. ఇదా సంసారం? ఛీ. అనుకుంటూ కాషాయ వస్త్రాలు చింపేశాడు, కమండలం 'ఢాం' అని బద్దలుకొట్టాడు. దండం విరిచేశాడు. నిజమైన విరక్తితో సరాసరి కాశీ వెళ్ళి అసలైన సన్యాసం స్వీకరించాడు.

ఆరోజు నుంచి మొదటి ప్రాకారంలో "ఎవరా పోయేది?" అన్న గొంతు వినిపించకపోతే ఏవిటో బోసిగా వుండేది కొన్నాళ్ళు.

# INDO PAK GROCERIES

(An Indian Grocery Store in Parsippany Area)

FULL LINE OF INDIAN GROCERY

FRESH VEGETABLES EVERY WEEK

AND

VIDEO MOVIES: Telugu, Tamil, Hindi & Malayalam

**OPEN SEVEN DAYS A WEEK**

Store Hrs: Mon to Sat: 9.30 AM to 7.00 PM
Sun : 9.30 AM to 2.30 PM

GREEN HILL SHOPPING CENTER
C/O CARD & GIFT BOX
160 PARSIPPANY ROAD
PARSIPPANY, NJ 07054

(201) 887-4777



# Sari Emporium

**A UNIQUE SARI AND FABRIC STORE**

Serving Central New Jersey

WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.


## THE TELUGU FINE ARTS SOCIETY, Inc.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
77 Hillcrest Avenue, Morristown, NJ 07960

తెలుగు కళాసమితి

TELUGU FINE ARTS SOCIETY

### MEMBERSHIP APPLICATION FORM

19___ ( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ______________________
LAST FIRST

SPOUSE: MR/MRS DR/MS ______________________
LAST FIRST

CHILDREN/ DATE OF BIRTH ___________ ___________

ADDRESS: ______________________
NO./STREET/APT.NO.
______________________
CITY/STATE/ZIP CODE

PHONE: ______________________

OCCUPATION: ___________ ___________
MEMBER'S SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE______________ SIGNATURE______________

MEMBERSHIP: ( ) LIFE $125/YR ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR. ( ) STUDENT $10/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS
C/O RAMAKRISHNA CHALIKONDA, 1650 OHIO AVE
NORTH BRUNSWICK, NJ 08902. (201) 937-6991

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society. The Mailing is done through THIRD CLASS MAIL and it normally takes between one and three weeks to reach the members. First Class Mail is expensive costing about $0.85 per issue. The Post Office will not redirect the third class mail unless specific instructions are given to the mail-person. When the issue is returned to us, TFAS will be charged about $0.60 for every such returned issue. **Therefore it imperative on the partof the members to send in their CHANGES IN THE ADDRESS AS SOON AS IT IS AVAILABLE. The printing and publication of the magazine has also become expensive and as such we request you to send in the membership fees right away. TELUGU JYOTHI IS THE ONLY TELUGU MAGAZINE PUBLISHED IN THE UNITED STATES AND DISTRIBUTED NATIONALLY TO ALL MEMBERS.**

Change in Address:
Name: ______________________
Address: ______________________
City, State, Zip: ______________________

ANSWERS TO 20 QUESTIONS OF THE MONTH: CHARLIE CHAPLIN

1. 16th April, 1889, to Hannah and Charles Chaplin, London, Charles Spencer Chaplin
2. At the age of Seven as a member of Clog Dancing act called "The Eight Lancashire Lads".
3. At 17, when his older half brother in Fred Karnad Company and remained with them till 1913.
4. After seeing him act as a drunkard in the drama "A NIGHT IN AN ENGLISH MUSIC HALL".
5. December 1913 and was signed by the KEYSTONE COMEDIES.
6. His DERBY HAT, FROCK-COAT, BAGGY TROUSERS, OUT-SIZED SHOES, MOUSTACHE AND CANE in his second picture KID AUTO RACES AT VENICE (1914).
7. December 1913 at $150/wk to $1250/wk from ESSANEY (1915), $10,000/wk plus to $150,000/wk fro signing MUTUAL, and $1,000,000 for eight pictures from FIRST NATIONAL, (1917).
8. in the movie THE TRAMP, (1915).
9. First National contract ended with the THE PILGRIM (1923). He did not sign any more contracts because no company could afford him then onwards, he produced and directed himself.
10. Lime Light (1953).
11. The City Lights (1931).
12. This movie is a frontal attack on all dictators especially ADOLF HITLER. He plays the role of ADENOID HYNCHEL (ADOLF HITLER) and also that of a Jewish Barber, a look alike of Hynchel.
13. Keystone Comedies, more than 50 movies.
14. The Kids (1921), The Gold Rush (1925), City Lights (1931), Modern Times (1936), Great Dictator (1940), Lime Light (1953) and the Circus, which won a special award at the Academy of Motion Pictures for his versatality and genius.
15. Lime Light (1953). "Acountess from Hong Kong" (1966) starring Sophia Loren & Marlon Brando.
16. 1n 1918 in Hollywood.
17. Jackie Coogan & Paulette Goddard.
18. 4 times. Mildred Harris (1918), Lita Grey (1924), Paulette Goddard (1936), Dona O'Neill (1943) daughter of play-wright Eugen O'Neill.
19. 1972 winninga special award by the Academy of Motion Pictures and in 1975 when he was knighted by Queen Elizabeth.
20. He settled inCORSIERSURVEVEY In Switzerland along with his wife Eugene O'Neill with his seven children. On December 25, 1977.


CONVIENIENT ONE STOP SHOPPING

VISIT Sugar Tree Plaza-Oak Tree Rd. Edison, N. J.
& FIND EVERYTHING YOU NEED FOR YOUR TRAVEL TO INDIA.

VIRANI JEWELER'S
WEDDING SETS • NECKLACES
BRACELETS • BANGLES •
CHAINS • RINGS • TOPS
24kt GOLD BARS, COINS,
BANGLES, KARAS & CHAINS
All our products are fully guaranteed!
548-4111

Jesal Sari
LATEST IN FASHION
SARIS
PUNJABIS
MENS SUITING
30%-50% off
ON SELECTED ITEMS
548-4110

EDISON APPLIANCES
House of 110/220 Volt Appliances
Digital Tape Conversion Lab.
PAL-NTSC-SECAM
& Vice Versa
Special:$18.99 per Tape.
494-8040

DIRECTIONS: FROM N.J. TURNPIKE, RT 1&9 & RT 287 Go to Parkway, then get off on Exit 131 Right turn (Rt 27 South) > Traffic light, right turn > 1st light left>Pass Shop Rite traffic light, drive about ¼ mile on right side, SUGAR TREE PLAZA

1692 Oak Tree Road Edison, NJ

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN WATCHES - UP TO 50% OFF
•
LARGE SELECTION OF COLOR TV'S
•
STEREO
•
LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS
•
MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES
•
ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES
•
LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS
•
CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**

37-08 74th Street, Jackson Heights, N.Y. 11372

(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week ★ 14 Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**